శ్రీ

ఆంధ్రాయుర్వేదీయ ప్రాసాద గ్రంథమాల.

ద్వితీయ సుమము

# చరకసంహిత

## ఇంద్రియ స్థానము

"సుషమ" యనెడి

ఆంధ్రటీకా సహితము

టీకారచయిత

"వైద్యవల్లభ" రాణీ వెంకటాచలపతి ప్రసాదశాస్త్రిగారు

శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ప్రధాన పండితులు

బెజవాడ

(1వ కూర్పు 1000 కాపీలు)

కాటూరు రామమూర్తిగారిచే

భవానీ ముద్రణాలయమున

ముద్రింపబడియె.

1930

రిజిస్టర్డ్ కాపీ రైట్]

[వెల రు. 1-8-0.

615.53
CHA

First Edition

1 to 32 Pages Sowbhagya Press,

Printed at Thc Bhavani Press, Bezwada.

# ఉపోద్ఘాతము.

ఆర్యులారా!

ఈశ్వరసృష్టిలో నొకటగు మానవకోటి ప్రాణిసామాన్యమునకు కామ్యమగుసుఖము నాశాసించుటయొకవింతకాదు. అట్టిసుఖమునకు ముఖ్యకారణము ధర్మమని వాగ్భటాదు లుద్ఘోషించుచున్నారు, ఉక్తంచ:—"సుఖార్థాస్సర్వభూతానాం మతాస్సర్వాః ప్రవృత్తయః। సుఖంచ నవినాధర్మాత్తస్మాద్ధర్మపరోభవేత్" వా-సూ- ౨. అ. ధర్మముయొక్క స్వరూపమును "చోదనాలక్షణోర్థోధర్మః" అనియిట్లు జైమినిపూర్వమీమాంసాశాస్త్రమున సూత్రించియున్నాడు అనగా వేదములు పురుషప్రవర్తక వాక్యములచే నేయర్థమును ప్రతిపాదించునో యట్టి పదార్థముధర్మమని తాత్పర్యము. ఇట్టిధర్మమును సంపాదించుటకు ముఖ్యోపకరణము శరీరమని "సర్వమన్యత్ పరిత్యజ్య శరీరమనుపాలయేత్। తదభావేహిభావానాంసర్వాభావశ్శరీరిణాం" అనెడిచరకవచనముచే ప్రతిపాదింపబడుచున్నది. కాళిదాసుండుగూడనీయర్థమునే "శరీరమాద్యంఖలు ధర్మసాధనం" అనెడివచనముచేవ్యక్తపరచుచున్నాడు. ఇచటశరీరపదముశరీరము ఇంద్రియ సత్వ(మనస్సు) ఆత్మలసంయోగమున కుపలక్షకము ఇట్టిసంయోగమునకేఆయుష్యమను నామముగలదని, "శరీరేంద్రి

య సత్త్వాత్మసంయోగో ధారిజీవితం। నిత్యగశ్చానుబంధశ్చ పర్యాయై రాయురుచ్యతే" అనెడిసూత్రముచే చరకుడు వచించియున్నాడు.

ప్రియసోదరులారా! ఇంతవరకు ప్రశంసించిన పై సందర్భములో చదువరులచే; సర్వప్రాణుల కాశంసనీయమైకాంతికము సుఖమనియు అట్టిసుఖమునకు సమవాయికారణము వేదచోదనారూపలక్షణవిశిష్టధర్మమనియు అట్టిధర్మమునకు ముఖ్యోపకరణమింద్రియసత్త్వాత్మ విశిష్టశరీరమనియు అట్టిశరీరేంద్రియాదిసంయోగమాయుః పదపర్యాయమనియు గమనింపబడుచున్నది. గాన సర్వసుఖముల కాధారమాయుష్యమని రాద్ధాంతితాంశము. ఇట్టియమూల్యాయుర్మహారత్న యోగక్షేమ విధానబోధకమగునది యాయుర్వేదము. ఇచట యోగమనగా రసాయనోపదేశముచే లేసియాయుష్యమును సంపాదించుట క్షేమమనగా చికిత్సోపదేశముచే ఉన్న ఆయుష్యమును రక్షించుట. అట్టి రసాయన చికిత్సల విధానమును బోధించుటలో సాటిలేనిసామర్థ్యముగలదై ప్రత్యక్షాది ప్రమాణములను గూడతృణీకరించునది గాన యీయాయుర్వేదమునకు వేదత్వమన్వర్థమగుచున్నది. ఇట్టియన్వర్థతను "ప్రత్యక్షేణానుమిత్యావా యస్తూపాయో న బుధ్యతే। ఏతం విదంతి వేదేన తస్మాద్వేదస్య వేదతా" అనెడి వేదభాష్యవచనము స్పష్టపరచుచున్నది కించ:— ఈయాయుర్వేదమథర్వణవేదాంతర్భాగమని చరక సుశ్రుతములు మొరబెట్టుచున్నవి. ఇట్టియాయుర్వేదాధ్యయనమునకు ముఖ్యఫలమాయు

ర్జ్ఞానము. అరిష్టజ్ఞానసంపాదనావశ్యకత మనుజునకు ముఖ్యము. గాన మనుజమాత్రుఁడాయుర్వేదమును చదివితీరవలయును.

ఈయాయుర్వేదగ్రంథములకు శిఖామణియనికొనియాడఁబడుచున్న చరకమందింద్రియస్థానము రిష్టజ్ఞానోపదేశపూర్వకముగా చదువరులకాయుర్జ్ఞానమును గల్గించుచున్నది. రిష్టజ్ఞానమాయుర్జ్ఞానమునకు ప్రకృతియని చరకుఁడు "ఇదంలింగమరిష్టాఖ్యమనేకమభిజజ్ఞివాన్। ఆయుర్వేదవిదిత్యాఖ్యాం లభతే కుశలోజనః" చ- ఇం- 7 అ. అన్నిన్ని; వాగ్భటుఁడు "ఆయుర్వేదఫలం కృత్స్నంయదాయుర్జ్ఞప్రతిష్ఠితం। రిష్టజ్ఞానాదృతస్తస్మాత్ సర్వదైవభవేత్ భిషక్" వా- శా- 5 అ. అనిన్ని; సుశ్రుతుఁడు "ఏతాన్యరిష్టరూపాణి సమ్యగ్బుధ్యేతయోభిషక్। సాధ్యాసాధ్యపరీక్షాయాం సజ్ఞస్సమ్మతోభవేత్" సు-సూ 32 అ. అనిన్ని వచించియున్నారు. ఇంతియేగాక "స్వార్థవిద్యాయశోహానిముపక్రోశమసంగ్రహం। ప్రాప్నుయాన్నియతంవైద్యో యోఽసాధ్యంసముపాచరేత్" (అసాధ్యవ్యాధినిచికిత్సించెడివైద్యుఁడు తనధనమును- విద్యను- యశస్సును- బోగొట్టుకొనుటయేకాక నిందపాలగును) అనియిట్లుచెప్పుటచే వైద్యునకువ్యాధివిషయక సాధ్యాసాధ్యజ్ఞానమావశ్యకము. అరిష్టజ్ఞానము రిష్టజ్ఞానము లేనిదే సంభవించదు. గాన రిష్టజ్ఞానము ముఖ్యసంపాదనీయము. అరిష్టజ్ఞానబోధకమిందియస్థానముగుటచేతనున్నూ; నిఖిలభారతాయుర్వేదవిద్యాపీఠపరీక్షార్థులచే నిదానము (రోగవిజ్ఞానము) కొఱకుపఠనీయముముగుటచేతనున్నూ నామిత్రులయభిమతానుసారముగా చరకమున కాంధ్రటీక వ్రాయబూనిన

నేనీయింద్రియస్థానమునకే ప్రథమమున టీకవ్రాసితిని. దీని కనుపదంబుగా; చికిత్సాభాగమునకు మహామండలిపరీక్షార్థులచే పఠనీయములగు కల్ప- సిద్ధిస్థానముల కాంధ్రటీక వ్రాయుచున్నాను. ఈకృతిని నాచేయు ఆంధ్రదేశసేవ యల్పమైననూ విద్వచ్చేతోఽనుద్య నీయోగమున మహత్త్వమునొందకుండదనే.

బెజవాడ,
22-3-30.

ఇట్లాంధ్రవాణీ విధేయుడు,
"వైద్యవల్లభ"
రావు వెంకటాచలపతిప్రసాదశాస్త్రి.

శ్లో॥ సురాసురగణాః పురాయదమృతాయ దుగ్ధార్ణవం మమం
థురతియత్నత స్తదపి తేఽస్తి వామేకతే । అనూరురివచంద్ర
మాయదుదయాచ్చ ధన్వంతరేః పురాభవదనూదియాత్
ప్రకృత ఏష పుష్పాంజలిః॥

మంగళం మహత్.

# విషయసూచిక.


పేజి

2 రోగిఆయుష్యమునుగూర్చివైద్యునిచే పరీక్షింపదగిన భావవిశేషములు

7 పరీక్ష్య భావ ద్వైవిధ్యము

8 పరీక్షా ద్వైవిధ్యము

9 ప్రకృతివిభజన

10 వికృతి విభజన

16 ప్రకృతి వర్ణనిరూపణము

17 వికృతి వర్ణనిరూపణము

18 వర్ణానుసారముగా అరిష్టలక్షణము

19 వర్ణతుల్యములగు గ్లానిహర్షాదులను బట్టి అరిష్ట నిరూపణము

20 అసుక్త వర్ణరిష్టము

21 ప్రకృతి స్వరనిరూపణము

22 వికృతి స్వర-తజ్జన్యరిష్టనిరూపణము

26 అరిష్టమరణములకుపుష్పఫలదృష్టాంతము

30 రిష్టమరణ సంబంధ వ్యభిచారము భ్రమమూలకము

31 పుష్పితమనుజనిరూపణము

34 రసజ్ఞాన నిరూపణము

37 స్వప్నవిషయక రిష్టలక్షణ సమాస వ్యాసోక్తి (యిచటవాజీపరీక్ష సూచింపబడినది)

40 ఉచ్ఛ్వాసమన్యాదంతలక్షణములు

పేజి

41 పక్ష్మ చక్షుర్జనితరిష్టనిరూపణము

42 కేశలోమ నఖాంగుళీజనితరిష్టము

44 ఇంద్రియ పరీక్షాభిధానము

46 దృగరిష్టము

49 శ్రోత్రారిష్టము

50 ఘ్రాణారిష్టము

,, రసనారిష్టము

51 స్పర్శనారిష్టము

55 సర్వవ్యాధి సాధారణ పూర్వరూప రిష్టము

,, ప్రత్యేక వ్యాధి పూర్వరూపరిష్టము

64 స్వప్నోత్పత్తి వివరణ

65 స్వప్నకాలములు వాటి ప్రకారములు

66 స్వప్న ఫలములు

69 అరిష్ట సాధర్మ్యముగలహిక్కాది వ్యాధి నిరూపణము

71 మూత్రపురీషములు-శోఫపిటిరిష్టం

72 శోఫ-జ్వరము మొదలగు వాటి రిష్టము

74 హనుగ్రహాది రూపరిష్టము

75 గ్లాన్యాది రూపరిష్టము

77 ప్రతి బింబ వికృతి

78 వేరొక ప్రతిబింబ వికృతి

పేజి
79 ప్రతిబింబ వికృతిభేదములు
80 సంస్థాన ప్రమాణములు ఛాయా ప్రతిచ్ఛాయల భేదము
81 ఛాయా విభజన
82 ప్రభా భేదములు వాటి రిష్టము
83 ప్రభాచ్ఛాయల లక్షణము
84 మరికొన్ని రిష్టములు
90 కేశరిష్టము
91 నాసాదిరిష్టము
92 దంతజిహ్వాదిరిష్టము
104 నిష్ఠ్యూతరిష్టము; శంఖక వ్యాధి
105 సద్యోమరణ లక్షణములు
111 మందాగ్న్యాది రిష్టము
112 బల్యగ్రహణ అరుంధత్య దర్శన శోభోపచయాది రూపరిష్టము
113 శక్త్యాదినాశరూపరిష్టము
,, ధమనులు వక్రరేఖలు బంధుద్వేషము మొదలగు వాటి రిష్టము
114 హస్తపాదాది శోషరూపరిష్టము
115 మసూరికాదిరిష్టము
116 దృష్ట్యాదిరిష్టము
117 కరపాదశీతాది ఇంద్రియార్థాయోగాదిరిష్టము
118 రోగవృద్ధి మనోబలక్షయాదిరిష్టం
119 భిషగ్భేషజాదిద్వేష రూపరిష్టము
,, భిషగాదిద్వేష్టల యన్నాదులను గ్రహించరాదు.

పేజి
120 ఆయుస్సద్భావప్రామఖ్యాతి
121 అరిష్టలక్షణము
123 గోమయ చూర్ణాభ చూర్ణ విషయక, వికృతిభావన రూప ప్రాణశోషరూపరిష్టము
124 ఔషధవిషయకరిష్టము
125 ఆహార విషయకరిష్టము
,, దూతాధికారము
128 దూతలనాశ్రయించిన దోషములు
130 పథ్యము (మార్గభవము) రోగులు వీటినిగూర్చి ఉత్పాతములు
132 చాపసిద్ధంగానున్న రోగి గృహావస్థ
134 ఈ ద్వాదశాధ్యాయాంశ సంగ్రహము
140 జ్ఞాతరిష్ట కథన క్రమము
141 ఆరోగ్య కథన క్రమము
,, శుభదూతలక్షణము
143 జ్వరము వచ్చిన నక్షత్రములకు ఫలములు
145 మార్గాదుల యందలి శుభ శకునములు
147 రోగి, వానిపరిచారకులు వీరి శుభ లక్షణములు
,, సుస్వప్నములు
149 ఆరోగ్య లక్షణములు ఆరోగ్య ఫలము
,, ఇంద్రియస్థాన పతన ఫలము.

శ్రీమాత్రేనమః

# చరకసంహిత.

## ఇంద్రియస్థానం.

### వర్ణస్వరీయమనెడి ప్రథమాధ్యాయము.

మూ॥ అథాతో వర్ణస్వరీయ మింద్రియం వ్యాఖ్యాస్యామః॥ 1
ఇతిహ స్మాహ భగవానాత్రేయః॥ 2

—♦ ఆంధ్రటీకావతారిక ♦—

శ్లో॥ అజదక్షాశ్వి జంభారి భరద్వాజ పునర్వసూన్
సంప్రదాయ గురూన్నత్వా లలితాం చేష్టదేవతాం॥

శ్లో॥ సుషమా మింద్రియస్థాన టీకామాంధ్రీం కరోత్యలం
వెంకటాచలపత్యాఖ్యో హారీతో వైద్యవల్లభః॥

టీ. శారీరస్థానమునందు చికిత్సోపయుక్తమగు శరీరమును జెప్పినపిమ్మట చికిత్స జెప్పదగినది. అట్టిచికిత్స “స్వార్థవిద్యా యశోహాని ముపక్రోశమసంగ్రహం । ప్రాప్నుయాన్నియతంవైద్యో యోఽసాధ్యం సముపాచరేత్॥” [అసాధ్యవ్యాధిని చికిత్సించెడివైద్యుడు తనధనమును, విద్యను, యశస్సును బోగొ

ట్టుకొనుటయేగాక నిందపాలగునని భావము. ]" అని యిట్లు చెప్పుటనుబట్టి సాధ్యవ్యాధికమాత్రము సంబంధించినది. వ్యాధియొక్క సాధ్యాసాధ్యజ్ఞానము రిష్టజ్ఞానములేనిదే సంభవించనందున అట్టి రిష్టప్రతిపాదకమగు ఇంద్రియస్థానమును చికిత్సాస్థానమునకు పూర్వమందే ఋషి చెప్పుచున్నాడు. అంతర్గతమగు [అవ్యక్తమగు] రిష్టముయొక్క లింగము [సాధ్యసాధక హేతువు లేక లక్షణము] రిష్టమనెడి పర్యాయనామముగల ఇంద్రియమని చెప్పబడుచున్నది. రిష్టేంద్రియపద పర్యాయత్వము ,,ఇంద్రియంరిష్టం" అనెడి వ్యాకరణ వాక్యముచే బోధింపబడుచున్నది. అట్టి ఇంద్రియము చిహ్నముగల స్థానముగాన ఇంద్రియస్థానమని నామనిష్పత్తియయ్యె. ఇందు స్ఫుటముగా రిష్టమునుబోధించునవి వర్ణము, స్వరము గాన వాటిని పురస్కరించి యీ వర్ణ స్వరీయాధ్యాయము చెప్పబడినది. ,,వర్ణస్వరీయమింద్రియం" అనుచోట ఇంద్రియ పదము రిష్టరూపేంద్రియప్రతిపాదకాధ్యాయమునకు వర్తించును. ఇట్లే ,,పుష్పితకమింద్రియం" ఇత్యాది స్థలములయందు కూడ వర్తించును॥ ౧॥ ఇతిహాస్మాహ భగవానాత్రేయః ॥ ౨॥

—♦ రోగియొక్క ఆయుఃప్రమాణమును గుర్తింప నిచ్ఛగల వైద్యునిచే బరీక్షింపదగిన భావవిశేషములు. ♦—

సూ॥ ఇహఖలువర్ణశ్చ స్వరశ్చ గంధశ్చ రసశ్చ స్పర్శశ్చ చక్షుశ్చ శ్రోత్రంచ ఘ్రాణశ్చ రసనంచ స్పర్శనంచ సత్వంచ భక్తిశ్చ శౌచంచ శీలంచాఽఽచారశ్చ స్మృతిశ్చాఽఽకృతిశ్చ బలంచ గ్లానిశ్చ తంద్రాచాఽఽరంభశ్చ గౌర

వంచ లాఘవంచ గుణాశ్చాఽఽహారశ్చాఽఽహారపరి
ణామశ్చో పాయశ్చా పాయశ్చ వ్యాధిశ్చ వ్యాధిపూర్వ
రూపంచ వేదనా శ్చోపద్రవాశ్చ ఛాయాచ ప్రతిచ్ఛా
యాచ స్వప్నదర్శనంచ దూతాధికారశ్చ పథిచౌత్పాతి
కాశ్చాఽఽతురకులే భావావస్థాచ భేషజసంవృతిశ్చ
భేషజవికారయుక్తిశ్చేతి పరీక్ష్యాణి ప్రత్యక్షానుమానో
పదేశై రాయుషః ప్రమాణవిశేషం జిజ్ఞాసమానేన
భిషజా. 3

టీ. ఆయుఃప్రమాణమును తెలుసుకొనగోరిన వైద్యుడు ప్రత్యక్షానుమానోపదేశములచే వర్ణము, స్వరము మొదలగు నలువది విషయములను పరీక్షించవలెను. ఇచట యింద్రియములు విషయభూతములగు వర్ణాదులను గ్రహించునవి గాన వాటినిగూర్చి ప్రథమమున వర్ణింపదగినది. అట్లైననూ ఆ యింద్రియము లతీంద్రియము లగుటచే వాటి నాశ్రయించిన రిష్టములు గూడ నవ్యక్తములుగా నుండును. గాన వర్ణాదులే ప్రవ్యక్తములని వాటిని ప్రవ్యక్తరిష్టాధికరణములుగా ప్రథమమున జెప్పుచున్నాడు. ఆ వర్ణాదులయందుగూడ వ్యక్తభావ తారతమ్యముచే పూర్వాపర వర్ణ్యత్వము సంభవించుచున్నది. మేఘాదుల శబ్దము వర్ణముకంటె వ్యక్తమైనదైనను ఇచట ఆత్మాది సంపాద్యమున్నూ, స్వరశబ్ద ప్రతిపాద్యమున్నూ అగు శబ్దవిశేషము రిష్టాధికరణముగా నంగీకరింపబడినది. అట్టి శబ్దము వర్ణముకంటె నవ్యక్తమైనదై యున్నది. గాన ప్రథమమున వర్ణాధికార ముపక్రమింపబడినది. వర్ణస్వరాది పదములు వ్యస్తములుగా నుండు

టచే వీటికి ప్రత్యేకముగా రిష్టాధికరణత్వము సూచింపబడినది. ఇవి సమసించినచో వర్ణాదిసముదాయమునకు రిష్టాధికరణత్వము సంభవించునుగాన యట్టిసందర్భమున వర్ణాది సముదాయమునే పరీక్షింపవలయునా? యనెడి శంకగలుగును. అందుచే వ్యస్తములుగనే జెప్పబడినవి. వర్ణశబ్దముచే చక్షురింద్రియ గ్రాహ్యములగు రౌక్ష్యాదులుగూడ గ్రహింపబడినవి. గనుకనే వర్ణప్రస్తావమందు "వర్ణగ్రహణేన గ్లానిహర్షరౌక్ష్యస్నేహా వ్యాఖ్యాతాః" అని యిట్లు జెప్పుచున్నాడు. స్వరాది శబ్దములచే వాటి యభావములుగూడ గ్రహింపబడినవి. అందుచే వ్రేలి కణుపులయందు ధ్వనికలుగకుండుట అనగా మెటికలు విరుగకుండుట, శరీరమందు గంధశూన్యత మొదలగునవి రిష్టములుగా గ్రహింపబడినవి. స్పర్శశబ్దముచే స్పర్శేంద్రియ గోచరమగు కాఠిన్యము మొదలగునవిగూడ గ్రహింపబడినవి. సత్త్వమనగా మనస్సు. సత్త్వవికృతికుదాహరణము:— "ఔత్సుక్యం భజతేసత్త్వం చేతోభీరావిశత్యపి. [మనస్సు ఔత్సుక్యమును,భయమును పొందుచున్నది]" ఇత్యాదులు. భక్తియనగా ఇచ్ఛ [కోరిక]. శీలమనగా సహజమగు మానసికవృత్తి. ఆచారమనగా శాస్త్రముచే విధింపబడిన వ్యవహారము. "భక్తిశ్శీలం శౌచం ద్వేషః స్మృతిర్మోహస్త్యాగో మాత్సర్యం భయం క్రోధ స్తంద్రోత్సాహ స్తైక్ష్ణ్యం మార్దవం గాంభీర్య మనవస్థిత త్వమిత్యేవ మాదయస్సత్త్వవికారాః" అని యిట్లు చెప్పుటచే భక్త్యాదులు సత్త్వవికారములు గాన సత్త్వపదగ్రహణముచేతనే వీటికిగూడ గ్రహణము కలుగుచున్నది. ఐనను భక్త్యాదులు ప్రత్యేకముగా అరిష్టాధికరణములగుటచే

నిచట వేరుగా పఠింపబడినవి. నిద్రాదౌర్బల్యమువల్ల తంద్ర సంభవించును అని చెప్పుటచే తంద్రాశబ్దముచే నిద్ర గ్రహింపబడినది. నిద్రనుగూర్చిన రిష్టమెట్లనః:— ,,నిద్రా నిత్యా భవతి నవా" [నిద్ర నిత్యముగానుండుట, లేక శూన్యమగుట] ఇతి. ఆరంభ మనగా అరిష్టరూపమగు వ్యాధియొక్క ప్రారంభము. యెట్లనః:— ,,శ్వయథుర్యస్య కుక్షిస్థో హస్తపాదం ప్రధావతి" [యెవనికి కుక్షియందు వాపుజనించి హస్తములకు, పాదములకు వ్యాపించునో అయ్యది రిష్టశ్వయథువు.] ఇత్యాదులు. గౌరవవిషయక రిష్టమెట్లనః:— ,,నిష్ఠ్యూతంచ పురీషంచ రేతశ్చాంభసిమజ్జతి" [ఉమ్మి, మలము, రేతస్సు ఇయ్యవి నీటియందు మునుగుట] ఇత్యాదులు. లాఘవవిషయక రిష్టమెట్లనినః:— గురువులైన శరీరాంగములకు లఘుత్వము సంభవించుట. గుణవిషయక రిష్టమెట్లనః:— ,,గుణా శ్శరీర దేశానాం శీతోష్ణమృదుదారుణాః। విపర్యాసేనలక్ష్యంతే స్థానేష్వన్యేషు తద్విధాః" [శరీరదేశములయొక్క శీతోష్ణాదిగుణములు వ్యత్యయములుగా కనుపించుట. అనగా మృదువులైన తాల్వాదులు కఠినములుగను, కఠినములగు మస్తకాదులు మృదువులుగను కనుపించుట మొదలగునవి.] ఇత్యాదులు. ఆహారవిషయక రిష్టమెట్లనినః:— ,,ఆహార ముపయుంజానో భిషజా సూపకల్పితం" [వైద్యునిచే లెస్సగా నిర్దేశింపబడిన ఆహారమును రోగి ఉపయోగించియు] ఇత్యాదులు. ఆహార పరిణామవిషయక రిష్టమెట్లనః:— ,,దుర్బలో బహుభుంక్తే ప్రాగభుక్త్వా చాన్నమాతురః। అల్పమూత్ర పురీషశ్చ" [రోగి రోగకాలమునకు పూర్వ

మందు విశేషముగా ఆహారమును భుజించకయుండువాడై రోగకాలమందు విశేషముగా భుజించియు దుర్బలుడగను, అల్పమగు మూత్రపురీషములు గలవాడుగను యుండుట] ఇత్యాదులు. ఉపాయమనగా ఉపగమనము; అనగా నకస్మాత్తుగా జ్వరాదులు సంభవించుట. యెట్లన:— ,,సహసా జ్వరసంతాప స్తృష్ణా మూర్ఛాబలక్షయః। విశ్లేషనంచ సంధీనాం" ఇత్యాదులు. అకస్మాత్తుగా వ్యాధిశమించుట అపాయము. యెట్లన:— ,,యంనరం సహసారోగో దుర్బలం పరిముంచతి" ఇత్యాదులు. వ్యాధిశ్చ అని చెప్పుటచే వ్యాధియె రిష్టమగును. యెట్లన:— ,,వాతాష్ఠీలా సుసంవృత్తా దారుణా హృదితిష్ఠతి" [గుండ్రగను కఠినముగను యుండెడి వాతజాష్ఠీల హృదయమునందు జనించుట] ఇత్యాదులు. ఛాయయనగా పాంచభౌతిక తేజోవిశేషము. ఇయ్యది 5 విధములుగానున్నది. ప్రతిచ్ఛాయ యనునది దేహచ్ఛాయవలెనే కనుపాపయందు ప్రతిఫలించిన ప్రతిబింబము. ఈ ఛాయాది భేదములు పన్నగూపీయేంద్రియాధ్యాయము నందు చూడుడు. ఆతురకులమందు భావావస్థారూపకరిష్ట మెట్లనిన:— ,,అగ్నిపూర్ణాని పాత్రాణి భిన్నాని విశిఖానిచ। భిషఙ్ముమూర్షతాం వేశ్మ ప్రవిశన్నేవపశ్యతి" [చావసిద్ధముగానున్న రోగియింట వైద్యుడు ప్రవేశించుతరి అగ్నితోగూడిన పాత్రలను, బ్రద్దలైన పాత్రలను, ముక్కలైనపాత్రలను చూచుట] ఇత్యాదులు. భేషజ సంవృత్తియనగా ఔషధమును సిద్ధము జేయుట. తద్విషయ కరిష్టమెట్లన:—,,యముద్దిశ్యాతురంవైద్య స్సంవర్తయితుమౌషధం। యత్నమానోనశక్నోతి దుర్లభంతస్య

జీవితం" [యేరోగి నుద్దేశించి వైద్యు డౌషధమును సంపాదింప బూనియు నిష్ఫలప్రయత్నుడగునో యట్టిరోగి జీవించడు.] ఇత్యాదులు. భేషజ వికారయుక్తి యనగా ఔషధసంబంధమగు వికారముతో గలసిన చికిత్సాప్రయోగము. దీనింగూర్చిన యరిష్టం బెట్లనః— "విజ్ఞాతం బహుశస్సిద్ధం విధివచ్చావచారితం। నసిధ్యత్యౌషధం యస్య తస్యనాస్తి చికిత్సితం" [తెలిసినదియు, అనేకపర్యాయములు సిద్ధించినదియు, యథావిధిగా నుపయోగపరుపబడినదియు నగు యౌషధము యేరోగికి సిద్ధించదో అట్టివానికి చికిత్సయే లేదు. అనగా వాడు మృతినొందునని భావము.] ఇత్యాదులు. ప్రత్యక్షానుమానాది సర్వప్రమాణములు ప్రత్యక్షపూర్వము లగుటచే యిచట ప్రథమమున ప్రత్యక్ష ముపక్రమింపబడినది. ఆయుర్లక్షణములుగా ప్రతిపాదింపబడిన వర్ణాదులు దీర్ఘాయుఃప్రమాణ జిజ్ఞాసయందుగూడ పరీక్షింపబడు చున్నవి. అట్లైననూ యిచట గుణారిష్ట ప్రకరణమందు ఆయుఃప్రమాణ విశేషజ్ఞానమున కెట్లుపరీక్షించెదరో అట్లే పరీక్షింపవలయును. ["ఆయుః ప్రమాణావశేష జ్ఞానార్థమేవ" అనెడి పాఠాంతరమందు శేషాయుష్య ప్రమాణ జ్ఞానముకొరకు మాత్రము అని అర్థము చెప్పవలెను.] అందుచే "ప్రమాణవిశేషం జిజ్ఞాసమానేన" అని చెప్పబడినది. ॥3॥

—♦పరీక్ష్యభావ ద్వైవిధ్యమును జెప్పుచున్నాడు.♦—

మూ॥ తత్రతుఖల్వేషాం పరీక్ష్యాణాం కానిచిత్పురుష మనాశ్రితాని కానిచిత్పురుష సంశ్రయాణి 4

టీ. ఈ పరీక్షింపదగిన విషయములలో కొన్ని రోగినాశ్రయించక దూతాదుల నాశ్రయించినవియు, మరికొన్ని రోగి నాశ్రయించినవియుగా నున్నవి॥౪॥

—పరీక్షాద్వైవిధ్యమును జెప్పుచున్నారు.—

మూ॥ తత్ర యాని పురుషమనాశ్రితాని తాన్యుపదేశతశ్చ యుక్తితశ్చ పరీక్షేత । పురుషసంశ్రయాణిపునః ప్రకృతితశ్చ వికృతితశ్చ. 5

టీ. అందు రోగినాశ్రయించకుండు వాటిని ఉపదేశముచేతనున్నూ యుక్తిచేతనున్నూ పరీక్షించవలెను. రోగి నాశ్రయించిన వాటిని ప్రకృతి వికృతి భేదములచే బరీక్షించవలెను. యుక్తిచేత అనగా అనుమాన ప్రమాణమువల్లయని అర్థము. అనుమానమునకుగూడ రిష్టత్వావధారణయందు సామర్థ్యముగలదు. ప్రత్యక్ష ప్రమాణము దూతాదులయొక్క స్వరూపమాత్రమును గ్రహించును. రిష్టమైతే శాస్త్రమువల్లనే తెలియుచున్నది. రోగినాశ్రయించిన వర్ణాదులయందున్న రిష్టమును గ్రహించువిషయమందన్ననో ప్రత్యక్ష ప్రమాణముగూడ ఆయాయీ యరిష్ట విశేషమును గ్రహించుటయందు ఆయాయీ విశేషముతో సంబంధించుచున్నదియని తలంచి ఆ ప్రత్యక్షప్రమాణము యీదూతాద్యాశ్రయ రిష్టజ్ఞానమునందు నిషేధింపబడినది. అనుమానమన్ననో నిమిత్తము లేకుండుటవల్ల రిష్టముగా జెప్పబడినది యనెడి ధర్మవిచారమందు వ్యాపారవత్తగుచున్నది. అనగా ఉపయోగించు

చున్నది. ఇట్లనే యంతటనూ యూహించవలెను. “ప్రకృతి తశ్చ” అని జెప్పుటచే ప్రకృతి, వికృతిజ్ఞాన హేతువుగా ప్రకృతి రిష్టజ్ఞానమందు వ్యాపారవత్తగుచున్నది. యేమన:— వికృతి జ్ఞానమనునది ప్రకృతిజ్ఞానమున కధీనమై యుండును. ఇచట పరీక్ష యనునది అధికృతములైనట్టిన్ని యనగా శ్రేష్ఠములైనట్టిన్ని ప్రసిద్ధములైనట్టి ప్రత్యక్షాదులచే జరుపబడవలయును. ॥౫॥

—♦ జాత్యాది ప్రకృతిభేదములను జెప్పుచున్నాము.♦—

మూ॥ తత్ర ప్రకృతిర్జాతిప్రసక్తాచ కులప్రసక్తాచ దేశానుపాతి
నీచ కాలానుపాతినీచ వయోనుపాతినీచ ప్రత్యాత్మ నియ
తాచ । జాతి కుల దేశ కాలవయః ప్రత్యాత్మనియతా
హి తేషాం తేషాం పురుషాణాం తేతే భావ విశేషా
భవంతి. 6

టీ. తత్రేత్యాది గద్యచే ప్రకృతిని విభజించుచున్నాము. ప్రకృతి యనునది జాతి, కులము, దేశము, కాలము, వయస్సు, ప్రత్యాత్మ అనగా వేరువేరుజీవులు అను 6 కారణములచే 6 విధము లగుచున్నది. యీ పై కారణములచేతనే ఆయా యీ పురుషులకు ఆయా యీ భావవిశేషములు అనగా శుచిత్వాశుచిత్వాదులు కలుగుచున్నవి. హి శబ్దము ప్రసిద్ధవాచకము. జాతి ప్రసక్త యెట్లన:—బ్రాహ్మణజాతియందు పవిత్రత. కుల ప్రసక్త యెట్లన:—యొకానొక కులము శుచి, ఆచారము కలది గానుండుట. దేశానుపాతిని యెట్లన:— అంతర్వేదియందు

అనగా గంగా యమునా మధ్యఖండమగు ప్రయాగయందు నివసించువారు పవిత్రులగుచున్నారు. కాలానుపాతిని యెట్లన:— కృతయుగమునందు పవిత్రత. వయోనుపాతిని యెట్లన:— బాల్యమునందు దపవిత్రత. ప్రత్యాత్మనియతి యెట్లన:— యొకానొక పురుషుడే స్వభావముచే పవిత్రుడుగానుండుట. ఇత్యాదు లుదాహరణీయములు.॥౬॥

—♦ వికృతిభేదములను వాటిలక్షణములను జెప్పుచున్నాడు. ♦—

మూ॥ వికృతిఃపునర్లక్షణనిమిత్తాచ లక్ష్యనిమిత్తాచ నిమిత్తానురూపాచ॥ 7

తత్రలక్షణనిమిత్తానామ సా యస్యాశ్శరీరే లక్షణాన్యేవ హేతుభూతాని భవంతిదైవాత్ । లక్షణాని హి కానిచిచ్ఛరీరోపనిబద్ధాని భవంతి । యానిహి తస్మిం స్తస్మిన్ కాలేతత్రా ధిష్ఠాన మాసాద్య తాంతాం వికృతి ముత్పాదయంతి ॥7॥౧॥

లక్ష్యనిమిత్తాతు సా యస్యా ఉపలభ్యతే నిమిత్తం యథోక్తం నిదానేషు. ॥7. ॥౨.

టీ. వికృతియనునది లక్షణనిమిత్త, లక్ష్యనిమిత్త, నిమిత్తానురూప, అని మూడు తెరంగులు. ॥౭॥ అందు లక్షణ నిమిత్తయనగా:— యే వికృతికి శరీరమందలి లక్షణములే, దైవవశ

ముచే కారణ తుల్యము లగుచున్నవో యట్టిది లక్షణ నిమిత్త వికృతి యనబడును. లక్షణము లనగా, యే యే పద్మరేఖాది సాముద్రిక చిహ్నములు ఆయా యీ కాలములయందు ఆయా యీ దేహ భాగముల నాశ్రయించి ఆయా యీ రాజ్యప్రాప్తి బంధనాది వికృతులను దైవవశముచే పుట్టించుచున్నవో అట్టి చిహ్నములు. అవి శరీరము నాశ్రయించియుండును. హేతు భూతాని అనగా హేతు తుల్యములని యర్థము. అందుచే దైవమే, నఖరేఖా పద్మాది సాముద్రికోక్త లక్షణ యుక్తమైన శరీరమందు, రాజ్య, ధన, వధ, బంధనాది రూపమగు వికృతి సంభవించుటకు హేతువగుచున్నది. లక్షణము లన్ననో దైవము నిమిత్తముగా గలిగినవై సూచకములుగా మాత్రమగుచున్నవి. అందుచేతనే "దైవాత్" అని దైవ కర్తృత్వమిచట జెప్పబడినది. "వికృతి ముత్పాదయంతి" అనుచోట గూడ "దైవాత్" అను పదము నన్వయించవలెను. గనుక దైవ బలముచేతనే లక్షణములకు రాజ్య, ధన, వధ, బంధనాది రూపవికృతి కర్తృత్వముసంభవించుచున్నది. "తస్మిం స్తస్మిన్ కాలే" అని చెప్పుటచే, లక్షణములచే సూచింపబడిన యదృష్టపాక కాలమందు వికృతి నియతముగా గాన్పించునని సూచించుచున్నాడు. లక్షణములచే సూచింపబడిన రాజ్యాదులిచట పురుషునకు, యొకానొకప్పుడు కలుగుచున్నవగుటచే స్వభావ సిద్ధములుకావు గాన, వికృతి శబ్ద వాచ్యము లగుచున్నవి. ||౭|| ౧.

లక్ష్యనిమిత్త యనగా:— యే వికృతి నిదాన శాస్త్రమందు కారణములు [అనగా వాతాది ప్రకోపములకు రూక్ష

సేవారూపాదులు అనెడి కారణములు] లభించునో యట్టిది లక్ష్యనిమిత్తయనబడును. ॥౭॥ ౨.

మూ॥ నిమిత్తానురూపాతు నిమిత్తార్థకారిణీ యా। తామనిమిత్తాం నిమిత్తమాయుషః ప్రమాణజ్ఞానస్యేచ్ఛంతిభిషజో భూయశ్చాయుషః క్షయనిమిత్తాం ప్రేతలింగానురూపాం । యామాయుషాంతగతస్య జ్ఞానార్థముపదిశంతిధీరాః। యామధికృత్యపురుష సంశ్రయాణి ముమూర్షతాం లక్షణాన్యుపదేక్ష్యామః। ఇత్యుద్దేశః। తం విస్తరేణానువ్యాఖ్యాస్యామః. ॥7॥3॥

టీ. యేది, నిమిత్తముయొక్క అనగా కారణముయొక్క ప్రయోజనమువంటి ప్రయోజనము జేయునో [కారణమువలె భాసించునో] యట్టి వికృతి నిమిత్తానురూప వికృతి యనబడును. దీనికి అనిమిత్తయనెడి వేఱొక విశేషణము గలదు. అనిమిత్తయనగా అవిజ్ఞాత కారణము గలదని భావము. యే వికృతికి మిక్కిలి సమీపించిన ఆయుర్నాశము కారణముగా నుండునో, యెయ్యది ప్రేత తుల్యలక్షణములు గలిగినదో; యే వికృతిని గుప్తమగు ఆయుష్యముయొక్క జ్ఞానమునకై పండితులుపదేశించుచున్నారో; యే వికృతిని పురస్కరించుకొని, చావ సిద్ధముగా నుండెడివారియొక్క పురుషాశ్రిత లక్షణములను మేము చెప్పుచున్నారమో, అట్టి యనిమిత్త వికృతిని ఆయుశ్శేషముయొక్కప్రమాణ జ్ఞానముకొఱకు కారణముగా వైద్యులంగీకరించుచున్నారు. ఈ

GR 5841
532


నిమిత్తానురూప వికృతినే నిమిత్తార్థకారిణి యనెడి విశేషణముచే విస్తరించుచున్నారు. నిమిత్తముయొక్క యే అర్థము అనగా కార్య జననరూపమగు గాని కార్యబోధన రూపమగుగాని ప్రయోజనము కలదో దాని ననుకరించునది నిమిత్తార్థకారిణి యనబడును. మరణము విషయమై వికృతి, రిష్టమని పిలువబడును. ఆ మరణ బోధనకు అది కారణమగును. దీనికి వేరొక "అనిమిత్తాం" అనెడి విశేషణమును జెప్పుచున్నారు. రిష్టమునకు రౌక్ష్యాదులతో శరీరము సంబంధించుట మొదలుగాగల కారణములేదు గాన యీ విశేషణము సోపపత్తికముగా నున్నది. లేక ఆయుర్నాశ రూపమగు కారణముండియూ ఇతరులకు తెలియకున్నది. కాని ఆకారణము రిష్టమువల్ల యూహింపబడుచున్నది. అందుచే ఇచట అనిమిత్తమనగా అవ్యక్తనిమిత్తమని తెలియవలెను. ఇచట గతాయుష్ట్వమె అనగా ఆయుర్నాశమే సమస్తములగు పురుష సంశ్రిత రిష్టములకు వ్యాపక కారణమని చెప్పుట యుక్తము. [ఇచట సమస్తములగు పురుషసంశ్రిత రిష్టములనగా రోగిని, దూతాదులను గూడ ఆశ్రయించిన రిష్టములని భావము.] అయితే "క్రియాపథ మతిక్రాంతాః కేవలం దేహమాశ్రితాః చిహ్నం కుర్వంతియద్దోషా స్తదరిష్టం ప్రచక్షతే" [అనగా చికిత్స నతిక్రమించినట్టివిన్ని, కేవలదేహము నాశ్రయించినట్టి వాతాదిదోషములు యేచిహ్నమును యేలక్షణమును జేయుచున్నవో అట్టిచిహ్న మరిష్టమనబడును.] అని యిట్లు చెప్పబోయెడి రిష్టలక్షణము; రిష్టము దూతాదులనుగూడ నాశ్రయించిన దగుటంజేసి తద్వ్యావృత్తమగు పురుషాశ్రయ

రిష్టసూత్రము బోధించుచున్నదని తెలియవలెను. ,,ఆయుషః ప్రమాణజ్ఞానస్య" అనగా ఆయుశ్శేష ప్రమాణజ్ఞానమునకు అని అర్థము. భూయః అనగా మిక్కిలియని యర్థము. గనుక ,,భూయశ్చాయుషః క్షయనిమిత్తాం" అను పదమునకు మిక్కుటమగు ఆయుర్నాశము కారణముగాగలది. అనగా ఆసన్నమగు ఆయుర్నాశమువల్ల బుట్టినది అని తాత్పర్యము. ,,ప్రేతలింగాను రూపాం" అనగా ,,మలా దంతేషుజాయంతే ప్రేతాకృతి రుదీర్యతే" [అనగా దంతములయందు మలముపుట్టుట మొదలగునది ప్రేత లక్షణము] అని యీమొదలగు గ్రంథముచే జెప్పబోయెడి ప్రేత లక్షణ లక్షితమైనట్టియని అర్థము. ఈవికారమును అంతర్గతమైన అనగా గుప్తమైన అవ్యక్తమైన ఆయుష్యముయొక్క జ్ఞానముకొరకు చెప్పుచున్నారు. వర్ణము నాశ్రయించిన ప్రేతలింగాను రూపవికృతి వేరొకటికలదు. అయ్యది మిక్కుటముగా సమీపించిన మరణమును బోధించునది కాదుగాన నది అత్యర్థక్షీణాయుష్యముయొక్క కార్యముగాదని తాత్పర్యము. ఇట్లు ,,భూయశ్చ" అనునదాదిగా ,,ధీరాః" అను పర్యంతము యుండెడివాక్యముచే నిమిత్తాను రూపవికృతి విశేషముయొక్క కార్యవిశేషరూపమగు మరణ లక్షణమును జెప్పి మరల సామాన్యముగా ,,యామధికృత్య" అనెడి వాక్యముచే అనిమిత్తతాబోధకమగు ధర్మాంతరమును జెప్పుచున్నాము. ,,పురుషసంశ్రయాణి" అనెడి విశేషణమును జెప్పుటచే పురుషానాశ్రితమగు దూతాదిగతరిష్టమందు అనిమిత్తతకు ఆవశ్యకతలేదని సూచించుచున్నాము. యెందువల్లననగా:—దూతాధికారాదులయందు యేరిష్టములు

జెప్పబడినవో యవి కనబడుచున్న కారణములు గలిగిన వైనను
శాస్త్రముచేతనే వాటి రిష్టత్వము నిర్ణయింప బడుచున్నది.
యెట్లనః— "ముక్తకేశే౽థవానగ్నే రుదత్యప్రయతే౽థవా।
భిషగభ్యాగతం దృష్ట్వా దూతం మరణమాదిశేత్॥" [అనగా
వైద్యుడు తల విరబోసుకొనిగాని, దిసమొలవాడుగగాని, యేడ్చు
చున్నవాడుగగాని, అపవిత్రుడుగగాని యున్నప్పుడు వచ్చినట్టి
దూతనుజూచి వైద్యుడు రోగికి మరణమును జెప్పవలెను.]
ఇత్యాదులు. ఇచట "ముక్తకేశే" అనెడి వచనముచే వైద్యుడు
కారణమును గమనించియే యున్నాడు. దూత వైద్యునికడకు
వచ్చుట విషయమైగూడ రోగియొక్క ప్రేరణాదులు కారణ
మయ్యే యున్నది. గనుక దూతాదుల నాశ్రయించిన రిష్టము
నిమిత్తముకాజాలదు. రోగినాశ్రయించిన రిష్టమే అనిమిత్త
మగుచున్నది. కొందరు యీపై జెప్పిన ముక్తకేశాది లక్షణ
లక్షితుడగు వైద్యునికడకు దూతరాగూడదని తెలిసియూ దైవ
వశముచే యెప్పుడట్లు సంభవించునో అప్పుడు దైవికమగురిష్టము
కలుగును గనుక యీ నిమిత్తత సర్వరిష్ట వ్యాపకయే యగు
చున్నది. అనగా రోగినాశ్రయించిన రిష్టముగూడ దైవము
కారణముగా గలదగుటచే సర్వరిష్టములు సనిమిత్తములే యగు
చున్నవని భావము. "భూయశ్చ" ఇత్యాది గ్రంథముచేత ప్రేతలిం
గాను రూపవికృతిని వివిధగా అంతర్గతమైన ఆయుర్జ్ఞానమునకై
చెప్పుచున్నాడనియు, పురుషసంశ్రయరిష్టములు బహుగా చెప్ప
బడుచున్నవి అనియూ, పురుషానాశ్రయ రిష్టములన్నో అనగా
దూతాది గతరిష్టములన్నో స్వల్పగ్రంథముచే జెప్పబడుచున్నవి

అనియూ, ఇట్లు వ్యాఖ్యానము జేయుచున్నారు. "ఇత్యుద్దే
శః" అనగా ఇంద్రియస్థాన గత సంక్షేపార్థము యిట్లుముగిసెనని
అర్థము. ఇట్లు ఇంద్రియస్థానమందలి విషయము సంక్షేపముగా
జెప్పబడినది. దాని ననుసరించి విస్తరముగా జెప్పుచున్నా
రము. ॥౨॥౩॥

—♦ఉద్దేశారంభకమగు వర్ణమును జెప్పుచున్నాడు.♦—

మూ॥ తత్రాదావేవ వర్ణాధికారః । తద్యథా:—కృష్ణః కృష్ణ
శ్యామః శ్యామః శ్యామావదాతోఽవదాతశ్చేతి ప్రకృతి వర్ణాః
శరీరస్య భవంతి । యాంశ్చాపరానుపేక్షమాణో విద్యా
దనూకతోఽన్యథావాపి నిర్దిశ్యమానాంస్తద్జ్ఞైః ౪

టీ. అందు ప్రథమముననే వర్ణాధికార ముపక్రమింపబడుచున్నది.
ఉద్దేశారంభకమగు వర్ణమును జెప్పబూని వికృతిజ్ఞానము ప్ర
కృతి జ్ఞానముచే మరుగుబడినదగుటచే అనగా ప్రకృతిజ్ఞానము
వల్ల తెలుసుకొనదగినదగుటచే ముందుగా ప్రకృతివర్ణములనే
జెప్పుచున్నాడు. అదియెట్లన:— కృష్ణవర్ణము [నలుపు] కృష్ణ
వర్ణయుక్తమగు శ్యామవర్ణము [ఆకాశపురంగు] శ్యామవర్ణ
యుక్తమగు గౌరవర్ణము, గౌరవర్ణము అనునవి శరీరమునకు
ప్రకృతివర్ణములు. విమర్శనపూర్వకముగా చూచుచూ సాదృశ్య
తనుబట్టిగాని లేక వర్ణజ్ఞులచే నిర్దేశింపబడుటచేగాని ఇంకా ఇతర
ములగు వర్ణములను తెలుసుకొనవలెను. ఇచట తరచు స్వభావ
సిద్ధముగా యేవర్ణములు శరీరమునకు కలుగునో అవి ప్రకృతి
వర్ణములనబడును. యేవి వికార జన్యములగునో యవి వికృతి

వర్ణములు. గాన ప్రకృతివర్ణములని నిర్దేసింపబడినవిగూడ యొకా నొకప్పుడు వికారజన్యము లయ్యేనేని వికృతివర్ణము లనబడుచు న్నవి. అట్లనే వికృతివర్ణములు గూడ జన్మసిద్ధము లైనచో ప్రకృతివర్ణము లనబడును. చెప్పబడని ప్రకృతివర్ణాతిదేశము కొరకు అనగా ప్రకృతివర్ణ సంగ్రహణముకొఱకు “యాంశ్చ” ఇత్యాది గద్యను జెప్పుచున్నాడు. ఉపేక్ష్య ఈక్షమాణః=ఉపేక్ష మాణః అనగా విమర్శనపూర్వకముగా చూచుచుండెడివాడు అని తాత్పర్యము. అనూకతః అనగా సాదృశ్యమునుబట్టి అని అర్థము. ॥౮॥

## —♦వికృతివర్ణ నిరూపణము.♦—

మూ॥ నీల శ్యామ తామ్ర హారిత శుక్లాశ్చ వర్ణాశ్శరీరస్య వైకారికాభవంతి । యాంశ్చాపరానుపేక్షమాణో విద్యాత్ । ప్రాగ్వికృతానభూత్వో త్పన్నానితి ప్రకృతి వికృతి వర్ణా భవంత్యుక్తాః॥

టీ. నీలవర్ణము [నల్లకలువరంగు] శ్యామవర్ణము [తెలుపుతో గూడిన నలుపురంగు] తామ్ర [రాగిరంగు] హారిత [ఆకుపచ్చ రంగు] శుక్ల [తెలుపురంగు] అనెడి వర్ణములు శరీరమునకు వైకారికములు. ఇచట చెప్పని యితర వైకారిక సంకరవర్ణము లను విమర్శనవల్ల తెలుసుకొనవలెను. వికృతివర్ణములకు లక్షణాంతరమెట్లన:— పూర్వ వర్ణములకంటె భిన్నములుగా మారి నట్టివన్ని ఆదివరలో యెన్నడూ శరీరమందు లేక యుండి అప్పుడు క్రొత్తగా పుట్టినట్టివన్ని వర్ణములు వైకారికములని తెలియవలెను.

ఇట్లు ప్రకృతి వికృతివర్ణములు చెప్పబడినవి. "ప్రాగ్వికృతాః"
అనగా పూర్వ వర్ణముకంటె వేరుతీరున మారిన అని యర్థము.
దీనిచే యొకానొక శ్యామలవర్ణముగల పురుషుడు రసాయన
సేవచే గౌరవర్ణమును బొందెననుకొనుము, వాడె రసాయన
త్యాగముజేసిన కొంతకాలమునకు పిదప తిరుగా శ్యామలవర్ణము
గలవాడగుచున్నాడు. అట్టివానికి పూర్వపు గౌరవర్ణముకంటె
వికృతియగు శ్యామలవర్ణము గలుగుట రిష్టమనెడి భావము
గలుగుచుండగా తన్నిరాసకై "అభూతోత్పన్నాః" అనెడి
విశేషణము నుపయోగించెను. ఇందుచే యీదోషము వారింప
బడెను. యేమన, నిచట పూర్వమందుండెడి శ్యామలవర్ణమే
తిరుగా బుట్టినదగుటచే యయ్యది అభూతోత్పన్నము
కాజాలదు. గనుక రిష్టముకానేరదు. ॥౯॥

### —♦వర్ణానుసారముగా అరిష్ట లక్షణనిరూపణము.♦—

మూ॥ తత్ర పకృతివర్ణ మర్ధశరీరే వికృతివర్ణ మర్ధశరీరే ద్వావ
పివర్ణౌ మర్యాదావిభక్తౌ దృష్ట్వా యదేవ సవ్య దక్షిణ
విభాగేన యదేవ పూర్వ పశ్చిమవిభాగేన యదుత్తరా
ధర విభాగేన యదంతర్విభాగేనాతురస్య రిష్టమితి
విద్యాత్॥ 10

ఏవమేవ వర్ణభేదో ముఖేఽప్యన్యత్ర వర్తమానో మర
ణాయభవతి॥ 11

టీ॥ కుడియెడమ భేదముచేగాని అభిముఖము [ఉరోభాగము]
పృష్ఠభాగము [వీపు] అనెడి భేదముచేగాని నాభికి ఊర్ధ్వభాగ

ము నాభికి క్రిందుభాగము అనెడి భేదముచేగాని ముఖనాసా ద్యంతర్భాగము బహిర్భాగము అనెడి భేదముచేగాని ప్రకృతి వికృతివర్ణములు రెండునూ సరిహద్దుగా విభజింపబడి యేరోగి శరీరమందు కనబడునో వానికి రిష్టముజెప్పవలెను. «అంతర్భాగేన" అనుపదముచే ఇచట అంతర్గతవర్ణమనగా ముఖ—నాసా—కర్ణ—నేత్రము లనువాటి యంతర్భాగమందలి వర్ణమని గమనించవలెను.॥౧౦॥

ఇదేతీరున వర్ణభేదము ముఖమునందుగాని తదితర ప్రదేశములందుగాని సంభవించినచో రోగికి మరణముగలుగును. ॥౧౧॥

-♦వర్ణతుల్యములగు గ్లాని హర్షాదులనుబట్టి అరిష్టనిరూపణము♦-

మూ॥ వర్ణభేదేన గ్లానిహర్షరౌక్ష్య స్నేహావ్యాఖ్యాతాః 12
తథా పిప్లవ—వ్యంగ—తిలకాలక—పిడకానా మానసె
జన్మాంతరస్యైవమేవాప్రశస్తంవిద్యాత్ ॥ 13
నఖ నయన వదన మూత్ర పురీష హస్తపా దౌష్ఠాది
ష్వపిచ వైకారికోత్థానాం వర్ణానా మన్యతమస్య ప్రాదుర్భావో హీన బలవర్ణేంద్రియేషు లక్షణమాయుషః
క్షయస్య॥ 14

టీ. వర్ణముయొక్క భేదమును జెప్పిన తీరుననే గ్లాని, హర్షము అనగా వృద్ధి, రౌక్ష్యము, స్నేహము, అనువాటి భేదములను గూడ గమనించవలెను. «వర్ణభేదేన'అనగా ఎట్లు వర్ణవిభాగముచే రిష్టముకలుగునో అట్లనే గ్లాన్యాది విభాగముచే గూడ రిష్టము

కలుగుననిభావము. ఇచట హర్షమనగా మనస్సంబంధమగు సంతోషమనెడి యర్థ మీ చాక్షుషాధికారములో యసంగతము గావున శరీరసంబంధమగు వృద్ధియని గమనించవలెను.॥౧౨॥

పిప్లవ [పుట్టుమచ్చభేదము], వ్యంగ [మంగురోగము], తిలకాలక [పుట్టుమచ్చ], పిడక [పొక్కు] అనునవి ముఖమునందు అదేతీరున అనగా వర్ణము పుట్టినతీరున పుట్టినచో రోగికి రిష్టముగలుగును. పిప్లు మొదలగువాటికిగూడ వర్ణమునకువలెనే సవ్య దక్షిణాది విభాగముచేగలిగెడి పుట్టుక రిష్టమగుచున్నది యని తథేత్యాది గద్యకు తాత్పర్యము. ఈ యర్థమునే "జన్మ" యనెడి పదముచే జెప్పుచున్నాము. ॥౧౩॥

హీనమైన బలము—శరీరకాంతి — ఇంద్రియపాటవము—గల రోగుల విషయములో గోళ్లు—నేత్రములు—ముఖము—మూత్రము—పురీషము—చేతులు-పాదములు—ఓష్టము [పెదవి]—మొదలగు వాటియందు గూడవైకారిక వర్ణము పుట్టుట రిష్టసూచకము. ఈ "నఖ" ఇత్యాది గద్యలో జెప్పిన బలహాన్యాదులు రోగికి లేనిచో రిష్టము కాజాలదు.॥౧౪॥

### —♦అనుక్త వర్ణ రిష్టనిరూపణము.♦—

మూ॥ యచ్చాన్యదపి కించిద్వర్ణవైకృత మభూతపూర్వం సహ
సోత్పద్యేతానిమిత్తమేవ హీయమానాతురస్య శశ్వత్త
దరిష్టం॥ 15

టీ. మాటిమాటికి క్షీణావస్థను పొందుచున్న రోగికి, యిదివరలో యెన్నడూ పుట్టనట్టియూ, ఆకస్మికముగాను నిర్నిమిత్త

ముగాను పుట్టినట్టియూ, పై జెప్పిన దానికంటె వేరగునట్టి, యే కొద్దివర్ణ వికారమైననూ కలిగెనేని యది రిష్టమగును. ,,అభూత పూర్వం" అనుపదమును ఇదివరలో వ్యాఖ్యానము చేయబడిన రసాయనవిహితమగు వర్ణప్రాదుర్భావముయొక్క వ్యుదాసము కొరకు[వ్యుదాస అనగా వినాకరణము లేక మినహాయింపు] చెప్పెను. ,,సహసోత్పద్యేత"అనుపదముచే రిష్టములకు శీఘ్రస్వభావమునుఅనగా అతిత్వరలో జనించుటను సూచించుచున్నాడు. ,,అనిమిత్తం"అనుపదమునకు ఇదివరలో జెప్పినదియే అర్థము. ,,హీయమానాతురస్య శశ్వత్"అనునది స్వభావమునుజెప్పుచున్నది. రిష్టోత్పత్తి చేక్షీణించుట ప్రతిక్షణమందునూ అవశ్యముగాసంభవించును. ||౧౫||

ఇట్లువర్ణాధికారముముగిసెను.

—♦ ప్రకృతిస్వరనిరూపణము ♦—

మూ|| స్వరాధికారస్తు:— హంస, క్రౌంచ, నేమి, దుందుభి, కలవింక, కాక, కపోత, జర్ఝరానుకారాః ప్రకృతిస్వరాభవంతి యాంశ్చాపరానుపేక్షమాణోఽపి విద్యాదనూకతోఽన్యథావాపి నిర్దిశ్యమానాం స్తద్జ్ఞైః|| 16

టీ. క్రమాగతమైన స్వరమును స్వరేత్యాది గద్యచే జెప్పుచున్నాడు. ప్రకృతిస్వరములు, హంస, క్రౌంచము, మొదలగు వాటి ధ్వనులను అనుకరించుచుండును. ,,యాంశ్చ" ఇత్యాది గద్యకు యెనిమిదవగద్యలో టీక వ్రాయబడినది. జర్ఝరఃఅనగా వాద్యభాండవిశేషము. ||౧౬||

—♦వికృతిస్వరములనున్నూ తజ్జస్వరిష్టములనున్నూ
నిరూపించుచున్నాడు ♦—

మూ॥ ఏడక కల గ్రస్తావ్యక్త గద్గదక్షామదీనాను కీర్ణాస్త్వాతు
రాణాం స్వరా వై కారికాభవంతి యాంశ్చాపరాను పేక్ష
మాణో౽పి విద్యాత్ ప్రాగ్వికృతానభూత్వోత్పన్నానితి
ప్రకృతివికృతి స్వరావ్యాఖ్యాతః॥ 17

తత్రప్రకృతి వై కారికాణాం స్వరాణా మాశ్వభినిర్వృ
త్తిః స్వరానేకత్వమేకస్య చానేకత్వమ ప్రశస్తం॥ 18
ఇతిస్వరాధికారః। ఇతివర్ణస్వరాధికారౌ యథావదుక్తౌ
ముమూర్షుజ్ఞానార్థమితి.

టీక. మేషధ్వనియు, సూక్ష్మమైన— ఉచ్చరించుటకు శక్యము కాని— తెలియని ధ్వనులును, గద్గదధ్వనియు— రూక్షమైన అతి కష్టముచే నుచ్చరింపబడిన— ధ్వనులును, నత్తివాని స్వరతుల్యమగు స్వరమున్నూ, యిట్టిస్వరములు రోగులకు కలిగెనేని యవి వైకారికస్వరములగుచున్నవి. వీటికంటె వేరైనట్టిన్నీ, రోగావస్థకు పూర్వపుస్వరములకంటె వికారమును బొందినట్టిన్నీ, రోగావస్థకు పూర్వమెన్నడూ లేక యప్పుడే జనించినట్టి స్వరములను వైకారికములుగా తెలుసుకొనవలెను. ఇట్లు ప్రకృతివికృతిస్వరములు వ్యాఖ్యానము చేయబడినవి. ఏడకః= మేషము లేకఎద్దు. కలః= సూక్ష్మధ్వని. గ్రస్తః =ఉచ్చరించుటకు శక్యముకానిధ్వని. క్షామః= రూక్షధ్వని. దీనః=అతికష్ట

ముచే నుచ్చరింపబడిన ధ్వని. అనుకీర్ణః= ఉపర్యుపర్యుచ్చార్య మాణధ్వని అనగా సత్తిస్వరము. ॥౧౭॥

ఆస్వరములలో ప్రకృతికంటె వికారములైన అనగా భిన్నములైన స్వరములకు స్వరానేకత్వము [యొకేకాలమందు అనేకస్వరములుపలుకుట] కారణములేనిదే అతివేగముగా సంభ వించుటయు, యొకేస్వరము అనేకస్వరములుగా కారణము లేనిదే అతిస్వరలో మారుటయు రిష్టలక్షణమని తెలియ వలెను. ఈరెండువాక్యములకు ఫలితార్థ మొక్కటైనను నిమిత్తభేదముచే వాక్యభేదము గలిగెను.॥౧౮॥

ఇట్లు సద్యోమరణ జ్ఞానముకొరకు వర్ణస్వరాధికారము చెప్పబడినది.

ఉక్తార్థమును—భంగ్యంతరముగా శ్లోకములలో—జెప్పుచున్నాము.

మూ॥ యస్యవై కారికో వర్ణశ్శరీర ఉపపద్యతే। అర్ధేవా
యదివా కృత్స్నేనిమిత్తంనచ నాస్తిసః॥ 19

నీలంవాయదివాశ్యావం తామ్రం వాయదివారుణం।
ముఖార్ధమన్యథావర్ణం ముఖార్ధే రిష్టముచ్యతే॥ 20

స్నేహో ముఖార్ధే సువ్యక్తః రౌక్ష్యమర్ధముఖేభృశం।
గ్లానిరర్ధేతథాహర్షః ముఖార్ధే ప్రేతలక్షణం॥ 21

తిలకాః పిప్లవో వ్యంగా రాజయశ్చ పృథగ్విధాః। ఆతు
రస్యాశుజాయంతే ముఖే ప్రాణాన్ముముక్షతః॥ 22
పుష్పాణి నఖదంతేవాపంకో వాదంత సంశ్రిత ః।చూర్ణ
కోవాపిదంతేషు లక్షణం మరణస్య తత్॥ 23

టీ. 19, 20, 21 శ్లోకములు గతార్థములు. 22వ శ్లోకములో ముఖేఅను పదమునకు ముఖ పైభాగమందున్నూ లోపలిభాగమందున్నూ అనిఅర్థము. నఖములయందు దంతములయందు పుష్పములు [అనగా తెల్లనిమచ్చలు] పుట్టుట, దంతములకు పాచిగాని, శర్కరగాని సంభవించుట ఇవి మరణలక్షణములు. [మాటిమాటికి క్షీణబలేంద్రియుడగురోగికీలక్షణములు వర్తించును. ॥౨౩॥

మూ॥ ఓష్ఠయోః పాదయోః పాణ్యోరక్ష్ణోర్మూత్ర పురీషయోః।
నఖేష్వపిచ వైవర్ణ్యమేతత్ క్షీణబలేఽంత కృత్॥ 24
యస్యనీలావుభావోష్ఠౌ పక్వ జాంబవ సన్నిభౌ।ముమూ
ర్షురితితం విద్యాత్ నరోధీరోగతాయుషం॥ 25
ఏకోవాయదివాఽనేకో యస్య వై కారికస్స్వరః।సహాసో
త్పద్యతే జంతోర్హీయమానస్య, నాస్తి సః॥ 26
యచ్చాన్యదపికించిత్ స్యాత్ వైకృతం స్వరవర్ణయోః।
బలమాంస విహీనస్య తత్సర్వం మరణోదయం॥ 27
ఇతివర్ణస్వరావుక్తౌ లక్షణార్థం ముమూర్షతాం। యస్తౌ
సమ్యగ్విజానాతి నాయుర్జ్ఞానే సముహ్యతి॥ 28

ఇతగ్నివేశకృతేతంత్రే చరకప్రతిసంస్కృతే ఇంద్రియ
స్థానేవర్ణస్వరీయేంద్రియం నామప్రథమోఽధ్యాయః॥

టీ. 24 శ్లోకము మొదలు 27వ శ్లోకమువరకు గతార్థము. ఎవడు లెస్సగా యీవర్ణస్వరములను తెలుసుకొనునో వాడు ఆయుర్విషయక జ్ఞానమందు భ్రమనుజెందడు. 25వశ్లోకములో „ఓష్ఠౌ" అని ద్వివచనమును జెప్పియూ „ఉభౌ" అని ప్రయోగించుటచే పెదవులయందంతటనూ నీలత్వవ్యాప్తిని సూచించుచున్నాడు. „ముమూర్షుః" అని జెప్పియూ „గతాయుషం" అని ప్రయోగించుటచే రిష్టముతోగూడిన ముమూర్షువు గతాయువగుచున్నాడని సూచించుచున్నాడు. రిష్టము బుట్టినచో వ్యాధి ప్రతీకారమును జేయకుండుటచే ముమూర్షువు గతాయువగుచున్నాడు. ముమూర్షుః= చావసిద్ధముగానున్నవాడు. గతాయుః= చచ్చినవాడు. మరణోదయం= మరణకారణము ॥౨౪-౨౭॥

ఇట్లు „వైద్యవల్లభ" రాణీ వెంకటాచలపతి
ప్రసాదశాస్త్రికృతమగు „సుషమ" యనెడి
చరకేంద్రియస్థాన ప్రథమా
ధ్యాయ టీక ముగిసెను.

# చరకసంహిత.

## ఇంద్రియస్థానము-

## ద్వితీయాధ్యాయము.

మూ॥ అథాతః పుష్పితక మింద్రియం వ్యాఖ్యాస్యామః॥ 1
ఇతిహస్మాహ భగవానాత్రేయః॥ 2

టీ. వర్ణస్వరవికృతి కథనానంతర ముద్దేశక్రమాగత మగుటచే గంధవికృతి బోధకమగు పుష్పితకమును జెప్పుచున్నారము ॥౧॥
ఇతి హస్మేతివాక్య మాగమ శుద్ధిబోధకము.॥౨॥

### అరిష్టమరణములకుపుష్పఫల దృష్టాంతనిరూపణము

మూ॥ పుష్పం యథాపూర్వరూపం ఫలస్యేహభవిష్యతః।
తథాలింగమరిష్టాఖ్యం పూర్వరూపం మరిష్యతః॥ 3

టీ. పుట్టబోయ్యెడిఫలమునకు పుష్పమెట్లు పూర్వరూపమగు చున్నదో అట్లే యరిష్టమనెడి లక్షణము చావసిద్ధముగానున్న రోగికి పూర్వరూపమగుచున్నది. ఇయ్యది సర్వేంద్రియములకు సాధారణమగుటచే ప్రథమాధ్యాయమునందే చెప్పదగియు న్ననూ, పుష్పసాదృశ్యము కలదగుటచే యీపుష్పితకాధ్యాయమునందు జెప్పబడినది. గంధము నాశ్రయించినరిష్టము, గంధ-పుష్పముల కుండుచున్న ఆధారాధేయభావము ననుసరించి

పుష్పనామసాదృశ్యముగల యధ్యాయముచే చెప్పదగినది గాన యీయధ్యాయమునకు పుష్పితకమని పేరిడెను. ఈఅధ్యాయము [మరణమనెడిఫలమును బోధించుటలో] రిష్టమునకుగల పుష్పభావమును బోధించునదిగాన దీనికీనామ మన్వర్థంబయ్యె. పుష్పమనగా యిచట, వ్యభిచరించని ఫలసంబంధముగలదియని భావము. అందుచేతనే ,,అన్యేవంతు" ఇత్యాది శ్లోకముచే; పుష్పఫలదృష్టాంతముచేత, రిష్ట-మరణములు దుర్బోధములుగావున [లోకమందలి] ఫలపుష్పములకు పరస్పరవ్యభిచారమును జూపుచున్నాడు.॥3॥

—♦ అరిష్ట మరణములకు యవినాభావ సంబంధనిరూపణము ♦—

మూ॥ అన్యేవంతు భవేత్పుష్పం ఫలేనాననుబంధియత్ । ఫలం చాపి భవేత్కించి ద్యస్యపుష్పం నపూర్వజం॥ [జాయతే అని పాఠాంతరం] 4

నత్వరిష్టస్య జాతస్య నాశోస్తి మరణాదృతే । మరణం చాపితన్నాస్తి యన్నారిష్ట పురస్సరం॥ 5

టీ. లౌకిక ఫలపుష్ప సంబంధ మొకప్పుడు వ్యభిచరించిననూ రిష్టమరణములకుండు సంబంధ మట్లుకాదని ,,అన్యేవంతు" అనెడి శ్లోకద్వయముచే జెప్పుచున్నాడు.

వేతసపుష్పము మొదలగు ఫలములులేని పుష్పములు కొన్ని యుండవచ్చును. మేడికాయలు మొదలగు పుష్పములులేని ఫలములు కొన్ని యుండవచ్చును. ॥౪॥

గాని సంపూర్ణముగాబుట్టిన రిష్టమునకు మరణము వినా గానాశములేదు. [అనగా యిట్టి రిష్టమువల్ల తప్పక మరణము గలుగునని భావము.] దేనికి రిష్టము పూర్వమందు జనించదో యట్టి మరణముగూడ లేదు. [అనగా ప్రతి మరణమునకు రిష్టము పూర్వరూపముగా జనించునని భావము.] జాతస్య=సంపూర్ణముగాబుట్టిన అని అర్థము. అసంపూర్ణముగా బుట్టిన రిష్టమందు మృత్యువు అవశ్యముగా సంభవించదు. కొందరు జాతస్య అనగా నియతమైన అని యర్థము జెప్పుచున్నారు. రిష్టము నియతానియత భేదములచే రెండువిధములు. అందు నియతోదాహరణము:— "మృతమేవ తమాత్రేయో వ్యాచచక్షే పునర్వసుః" [అట్టివానిని తప్పక నిర్జీవునిగా ఆత్రేయుడుజెప్పెను.] ఇత్యాదులు. అనియతోదాహరణము:— సంశయ ప్రాప్తమాత్రేయో మన్యతే తస్య జీవితం" "అరోగ స్సంశయంగత్వా కశ్చిదేవ ప్రముచ్యతే" ["అట్టివాని జీవితము సంశయగ్రస్తమగునని ఆత్రేయుడు తలచుచున్నాడు" "రోగములేనివాడు జీవితవిషయక సంశయమునుబొంది యట్టి సంకటమునుండి యొకానొకడు మాత్రమే ముక్తుడగును."] ఇత్యాదులు. అట్లనే సుశ్రుతమునందు గూడ అనియత రిష్టాభిప్రాయముచేతనే యిట్లు జెప్పబడినది. యెట్లన:— "ధ్రువంత్వరిష్టే మరణం బ్రాహ్మణై స్తత్కిలామలైః। రసాయన తపోజప్య తత్పరై ర్వానివార్యతే॥ ఇతి [అరిష్టముగలిగిన యెడల మరణము నిశ్చయము. అయినను రసాయనము, తపస్సు, మంత్రములు అనువానియందు సక్తులైనట్టి నిర్మలులగు బ్రాహ్మణులచే నివారింపబడగలదు.] ఇత్యాదులు.

రిష్ట మరణములకుండు సంబంధ మవ్యభిచరితమని చరకుడు గొప్ప ప్రయత్నపూర్వకముగా చూపుటనుబట్టి కొందరీ నియ తానియత రిష్టద్వైవిధ్యము నంగీకరించుటలేదు. అట్టివారు; "సంశయప్రాప్త" మిత్యాది శ్లోకగత "సంశయప్రాప్తం" అను పదము మరణమునే ప్రతిపాదించుచున్నది. ఈ పదము నాచా ర్యుడు భంగ్యంతరముగా ప్రయోగించినాడు అని చెప్పుచున్నా రు. చరకునియొక్క అరిష్టవిషయక అర్థమెట్లున్నదో దాని నా రీతిగనే ఆ గ్రంథసందర్భమున వ్యాఖ్యానము చేయుచున్నారము. రిష్టము రసాయనాది సాధ్యమనుమాట యెద్దికలదో యది మా కునూ యంగీకారమే. రసాయనము, మహేశ్వరప్రసాదము మొద లగునవి సర్వలోకముయొక్క మర్యాదనుగూడ అనగా ప్రకృతి సూత్రములనుగూడ నతిక్రమించగలవు. అందుచే అట్టి వ్యభిచా రము ననుసరించి యీ క్రింది సంగతులను జెప్పుచుంటిమి. యెట్లన:—— మహేశ్వరుడు భస్మీభూతుడైన మన్మథుని తిరు గా బ్రతికించెను. రాముడు తపోబలముచే మృతుడైన విశ్వ పుత్రుని [పా॥ రిపుపుత్రుని] పునర్జీవితుని జేసెను. ఇత్యాదులు. కొందరు కాలమృతియందే రిష్టపూర్వక మరణము సంభవించు నని చెప్పుదురు. అట్లు వచనములుగూడ గలవు. యెట్లన:—— "అకాల మృత్యువునందుగూడ రిష్టము పుట్టుననుదో మృత్యు చిహ్నమగు వర్ణాదిరిష్టము విఫలమగును. యేలనన కాలమృ త్యువు యుక్తమగు చికిత్స జేయబడిననూ తప్పక సంభవించును. అకాలమృత్యువునందు రిష్టము పుట్టినతోడనే యుక్తమగు చికి త్సనుచేసినచో మృత్యువు కాదాచిత్కముగా సంభవించును.

అందుచే కాలమృత్యువునందే రిష్టము బుట్టును.” ఇత్యాదులు. కాలాకాల మరణములయందు రిష్టము భేదమేమియూ లేకుండ గనే యుండునని నియమ ముండుటచే పైవారి వచనములు గ్రాహ్యములుగావు. అకాలమృత్యువునందునూ కాలమృత్యువు నందునూ యెప్పుడైతే చికిత్సాపథము నతిక్రమించి అపచార మువల్ల వ్యాధిబుట్టునో అప్పుడే తప్పక రిష్టముబుట్టును. గనుకనే „క్షణేనైవరిష్టాః ప్రాదుర్భవంతి” [క్షణకాలములోనే రిష్టములు బుట్టును.] అని యిట్లు చెప్పబడినది. యీపక్షము నంగీకరించని వాని మతమునందు నియతాయుష్యము [పరిమితాయుష్యము] గలవానికి అపచారమువల్ల బుట్టిన వ్యాధి యెన్నటికిన్నీ అసా ధ్యముకానేరదు. [గాని అట్లు అసాధ్యము కాకపోవుట యసంభ వము] యేకారణముచేత [„తేన” అని పా॥ అప్పుడు ఆకారణము చేత అని అర్థము అనగా అట్ల పచారజన్యవ్యాధి యసాధ్యమ గుటచే అనిభావము.] యేరీతిన పచార జన్యదోషము లతిశయ మగు ప్రమాదమువల్ల అసాధ్యవ్యాధులను బుట్టించునో అదే రీతిని మరణమునకు పూర్వకాలమందు రిష్టములను బుట్టించు చున్నవి. [„మరణ పూర్వరూపరిష్టజనకాః” అని పా॥ అప్పుడు మరణమునకు పూర్వరూపమగు రిష్టములను బుట్టించునవి అని యర్థము.] ॥౫॥

—♦రిష్టమరణములకుండు సంబంధము వ్యభిచరించినచో యం దులకు కారణము భ్రమయని నిరూపించుచున్నారు.♦—

మూ॥ మిథ్యాదృష్ట మరిష్టాభ మనరిష్ట మజానతా । అరిష్టం
వాప్యసంబద్ధ మేతత్ప్రజ్ఞా పరాధజం॥ 6

టీ. అజ్ఞానవైద్యునిచే రిష్టముకానిది రిష్టముగగాని, రిష్టతుల్య ముగగాని యెంచబడిననూ రిష్టము సూక్ష్మమగుటచే మారక వ్యాధియందు సంబద్ధముకానిదిగా యెన్నబడిననూ అయ్యది వైద్యునియొక్క ప్రజ్ఞాపరాధమువల్ల బుట్టినదని నిశ్చయించవలెను. [అనగా రిష్టమరణముల కవ్యభిచార సంబంధము సిద్ధాంతితమని భావము.]॥౬॥

—♦పుష్పిత మనుజులను చెప్పెదనని ప్రతిజ్ఞ చేయుచున్నారు♦—

మూ॥ జ్ఞాన సంబోధనార్థంతు లింగై ర్మరణపూర్వజైః। పుష్పి
తానుపదేక్ష్యామో నరాన్ బహువిధై ర్భువూన్ 7

టీ. జ్ఞానమనగా జ్ఞాయతే మరణమనేనేతిజ్ఞానం=రిష్టం అనెడి వ్యుత్పత్తిచే రిష్టమనియర్థము. దాని సంబోధనకొరకనగా జ్ఞానముకొరకు నానాప్రకారము లైనట్టి మరణమునకు పూర్వమందు బుట్టెడి లక్షణములచే పుష్పితులగు అనగా పుష్పించిన వృక్షములెట్లు గంధయుక్తములుగా నుండునో యట్లె గంధవంతులగు బహు విధములైన మనుజుల నుపదేశించు చున్నారము. ॥౭॥

—♦ పుష్పితమనుజ నిరూపణము.♦—

మూ॥ నానాపుష్పోపమోగంధో యస్యభాతి [వాతి] దివానిశం।
పుష్పితస్య వనస్యేవనానాద్రుమలతావతః 8

తమాహుః పుష్పితం ధీరానరం మరణలక్షణైః। సనా
సంవత్సరాద్దేహం జహాతీతివి నిశ్చయః 9

టీ॥ బహువిధములగు వృక్షలతాదులుగలిగి, పుష్పించినట్టి యుద్యానవనమునకూ వలెనే యెవనికి బహువిధ పుష్పగంధము రాత్రింబగళ్లు [శరీరమునుండి] వెడలుచుండునో యట్టివానిని బుద్ధిమంతులు మరణలక్షణములగు నానాపుష్ప గంధములచే పుష్పితునిగా జెప్పుచున్నారు. అట్టి పుష్పితుడు సంవత్సరము లోపుననే మృతినొందును. నానా ద్రుమలతావతః యను విశేషణము వనమునకు జెప్పుటచే చంపకవనము, అశోకవనము యనునట్లు సజాతీయ వృక్షవనముగాక విజాతీయ వృక్షవనమని తెలియవలెను: ॥౮॥౯॥

మూ॥ ఏవమేకైకశఃపుష్పై ర్యస్యగంధో సమోభవేత్ । ఇష్టై
ర్వాయదివాఽనిష్టై స్సచపుష్పిత ఉచ్యతే॥ 10
సమాసేనాశుభాః గంధానేకత్వే నాధవాపు। నఃఆజిఘ్రే
ద్యస్య గాత్రేతుతం విద్యాత్పుష్పితంభిషక్ 11
ఆప్లుతానాప్లుతాకాయే యస్యగంధాశ్శుభా శుభాః।
వ్యత్యా సేనానిమిత్తాః స్యుస్సచపుష్పిత ఉచ్యతే 12
తద్యథాచందనంకుష్ఠం తగరాగురుణీమధు।
మాల్యం మూత్రపురీషేచ మృతానికుణపానిచ 13
యేచాన్యే వివిధాత్మానో గంధావివిధయోనయః। తేష్వ
నేనానుమానేన జ్ఞేయా వికృతితాంగతాః 14
ఇదంచాప్యత్ర దేశార్థం లక్షణం గంధసంశ్రియం।
వక్ష్యామోయదభిజ్ఞాయ భిషఙ్మరణమాదిశేత్ 15

వియోనిర్వి దుర్గంధో యస్యగాత్రేతు జాయతే। ఇష్టో
నాయదివాఽ నిష్టో నస జీవతి తాంసమాం॥                                    16॥

టీ॥ ఈరీతిని యెల్లప్పుడు యిష్టానిష్టగంధముగల పుష్ప
ములతో ప్రత్యేకముగా తుల్యమగు గంధము యెవనిశరీరము
నుండివచ్చుచుండునో యట్టివాడు పుష్పితుడనబడును॥ ౧౦॥ శవా
ది దుర్గంధములు సమూహముగగాని ప్రత్యేకముగగాని శరీర
మున గలిగినవో యట్టివాడు పుష్పితుడనబడును. ॥౧౧॥ శుభా
శుభగంధములు యెవనిశరీరమందు మిశ్రితములుగగాని, ప్రత్యే
కముగాగాని, వ్యత్యాసము (అనగా శుభగంధము గలవానికి
అశుభగంధమున్నూ, అశుభగంధము గలవానికి శుభగంధ
మున్నూ గలుగుట) గాగాని నిర్నిమిత్తముగాగలుగునో వాడు
పుష్పితుడనబడును. ౧౨॥ అశుభాశుభ గంధములెవ్వియన;—
చందనము- చంగల్వకోష్ట- గ్రంథితగరము- కృష్ణాగరు- తేనె-
పుష్పమాల- మూత్రము- పురీషము- మృతములు అనగా
మనుజవ్యతిరిక్తమగు ఆవు-కుక్క- మొదలగు వాటిశవములు-
కుణపములు అనగా మనుజశవములు, వీటిగంధములున్నూ;
ఇంకను అకృత్రిమములగు నానాద్రవ్యగంధములున్నూ; కృత్రి
మములగు అగరువత్తులు మొదలగువాటి గంధములున్నూ;
శుభాశుభ గంధము లనబడుచున్నవి. అట్టిగంధములను యీ
యనుమానముచే అనగా 12 వ. శ్లోకమున జెప్పినరీతిని, వికా
రమును బొందినవాటిగా తెలుసుకొనవలెను. ॥౧౩-౧౪॥ దేనిని
తెలుసుకొని వైద్యుడు మరణమును జెప్ప సమర్థుడగునో అట్టి
గంధాశ్రిత లక్షణమును అతిదేశముకొరకు అనగా చెప్పని

వాటినిగూడ తెలుసుకొనుటకొరకు చెప్పుచున్నాము. ॥౧౫॥
(అదియెద్దియనః—) ఇష్టగంధముగాని యనిష్టగంధముగాని, నిర్హేతుకముగను, స్థిరత్వముగలదిగను యెవనిదేహమందు జనించునో వాడు సంవత్సరములోపలనే మృతినొందును॥ పుష్పితత్వధర్మమును జెప్పినచోటనెల్ల రోగిజీవితము సంవత్సరమునకు లోపలనే సమాప్తమగునని ౧. వ శ్లోకమునుబట్టి తెలుసుకొనవలెను. ॥౧౬॥

## —◆ రసజ్ఞాననిరూపణము. ◆—

మూ. ఏతావద్గంధవిజ్ఞానం రసజ్ఞానమతఃపరం। ఆతురాణాంశరీరేషు వక్ష్యతే విధిపూర్వకం॥ 17

యోరసః ప్రకృతిస్థానాం నరాణాం దేహసంభవః। సవ షాం చరమేకాలేవికారంభజతేద్వయం॥(పా॥స్వయం) 18.

కశ్చిదేవాస్య వైరస్యమత్యర్థముపపద్యతే । స్వాదుత్వమ పరశ్చాపి విపులంభజతేరసః 19.

తమనే నానుమానేన విద్యాద్వికృతితాంగతం । మనుష్యోహి మనుష్యస్యకథంరసమవాప్నుయాత్ ॥ 20॥

మక్షికాశ్చైవయూకాశ్చదంశాశ్చమశకైస్సహ। విరసాదపసర్పంతి జంతోఃకాయాన్ముమూర్షతః॥ 21॥

అత్యర్థరసికం కాయం కాలపక్వస్యమక్షికాః । అపిస్నాతాను లిప్తస్య భృశమాయాంతి సర్వశః 22॥

టీ॥ ఇంతవరకూ గంధజ్ఞానముచెప్పబడినది. ఇటుపిమ్మట రోగుల శరీరములందు శాస్త్రీయమగు రసజ్ఞానము చెప్పబడు

చున్నది.!౧౭॥ స్వప్నములగు వారి దేహమందలి రసమెద్దియో యది యె వారిమరణకాలమందు ద్వయురూపమగు అనగా ఇష్టానిష్ట రసరూపమగు వికారమును బొందును.("స్వయం"అనుపాఠాంతరమున స్వయముగ అని అర్థము)॥౧౮॥ ముమూర్షవగు యీ రోగియొక్క యొకానొకరసము మిక్కుటమగు వైరస్యము [అనిష్టరసత్వము] ను బొందుచున్నది. మరియొకరసము మిక్కుటమగు స్వాదుత్వము (ఇష్టరసత్వము)ను బొందుచున్నది. ౧౯ అట్లు ఇష్టానిష్టత్వమును బొందుచున్న రసమును జెప్పబోయెడి అనుమాన ప్రమాణముచే తెలుసుకొనవలెను. (ప్రత్యక్ష ప్రమాణోపకరణమగు మానుష రసనేంద్రియ మిచట కుంఠిత మాయె; యేమన:—) మనుష్యుడు వేరొకమనుజుని శరీర గతమగు రసమును స్వకీయరసనేంద్రియముచే యెట్లు తెలుసు కొనగలడు? అనగా హేయముగానుండుటచే తెలుసుకొనజాల డనిభావము. ౨౦॥ చావసిద్ధముగానున్న ప్రాణిశరీరమునుండి, విరసభావము(రోగిశరీరమందలియనిష్టరసము)చే, ఈగలు-పేలు-అడవియీగలు-దోమలు. తొలగిపోవును. ॥౨౧॥ స్నానము జేసి చందనాదులను బూసికొనినను కాలపక్వుడైన (గతాయుష్కుడైన) రోగియొక్క, మిక్కుటమైన యిష్టరసముగల శరీర మునంతటను ఈగలుమిక్కుటముగా వ్యాపించుచున్నవి.॥౨౨॥

—♦ అధ్యాయము నుపసంహరించుచున్నాడు. ♦—

మూ. నామాన్యేన మయోక్తాని లింగానిరసగంధయో:
పుష్పితస్య నరస్యైతత్ఫలం మరణమాదిశేత్.  23.

ఇత్యగ్నివేశకృతే తంత్రే చరకప్రతిసంస్కృతే ఇంద్రియ
స్థానే పుష్పితకేంద్రియంనామ ద్వితీయోధ్యాయః॥

టీ॥ పుష్పిత మనుజునియొక్క రసగంధముల లక్షణ
ములు సామాన్యముగా జెప్పబడినవి. ఈ లక్షణముల ఫలము
మరణమని తెలుసుకొనవలెను. ఈ సంగ్రహ శ్లోకమందు
"సామాన్యేన" "పుష్పితస్య" అను వచనములుండుటచే రసరిష్ట
మందుగూడ పుష్పితత్వము వివక్షజేయబడినది. అందుచే రసరి
ష్టమందుగూడ సంవత్సరము లోపలనే మరణముకలుగునని ఫలి
తార్థము. ౨౩॥

ఇట్లు "వైద్యవల్లభ" రాణి వెంకటాచలపతి ప్రసాద
శాస్త్రికృతమగు "సుషమయనెడి" చరకేంద్రియ
స్థాన ద్వితీయాధ్యాయాంధ్రటీక ముగిసెను.

# ఇంద్రియస్థానము

## తృతీయాధ్యాయము

మూ. అథాతః పరిమర్శనీయమింద్రియం వ్యాఖ్యాస్యామః।
ఇతి హస్మాహ భగవానాత్రేయః 2॥

టీ॥ గంధరసరిష్ట కథనానంతరము ఉద్దేశక్రమాగతమగు
స్పర్శరిష్ట బోధకమైన పరిమర్శనీయేంద్రియమనెడి యధ్యా

యయును జెప్పుచున్నారము. ॥౧॥ 'ఇతిహాస్మ శ్యాగమశుద్ధి వాక్యము. ౨॥

—• స్పర్శవిషయక రిష్టలక్షణములను సమాసముగా జెప్పుచున్నాడు. •—

మూ. వర్ణేస్వరేచగంధేచరసేచోక్తంపృథక్ పృథక్ ।
లింగంముమూర్షతాం సమ్యక్ స్పర్శేష్వపివిధీయతే॥ ౩॥

స్పర్శపారిథాన్యైనై వాతఃరన్యాయుషః ప్రమాణవిశేషం జిజ్ఞాసుః ప్రకృతిస్థేనపాణినాశరీరమస్య కేవలంస్పృశేత్ । విమర్శయేద్వాఽన్యేన । పరిమృశతాతుఖల్వాతుర శరీరమిమే భావా స్తత్ర తత్రబోద్ధవ్యాభవంతి । తద్యథా:—సతతం స్పందమానానాం శరీరదేశానాం స్తంభః । నిత్యోష్మణాంశీతభావః । మృదూనాం దారుణత్వం । శ్లక్ష్ణానాంఖరత్వం । స్థూలానాం వృషణాదీనాం సతామసద్భావః । సంధీనాం స్రంస భ్రంశ ధావనాని । మాంసశోణితయోర్వ్యతీభావోదారుణత్వం । స్వేదానుబంధః । స్తంభో వా । యచ్చాన్యదపికించిదీదృశం స్పర్శానాంలక్షణమనిమిత్తం స్యాదితి లక్షణానాంసంగ్రహః స్పర్శానాం । తద్వ్యాసతోఽను వ్యాఖ్యాస్యామః॥ 4॥

టీ॥ వర్ణము- స్వరము- గంధము-రసము- వీటియందు ప్రత్యేకముగా ముమూర్షులక్షణములు జెప్పబడినవి. అట్టిముమూ

రులక్షణములు స్పర్శములయందుగూడ చెప్పబడుచున్నవి. ॥౩॥

స్పర్శప్రధానముగా రోగియొక్క యాయుఃప్రమాణమును తెలుసుకోనిచ్ఛగల వైద్యుడు స్వభావసిద్ధముగు అనగా శీతాతపాదులచే వికారమునొందని (తన) చేతితో రోగిశరీరమును తాకవలయును. ఇతరునిచేతనైనా స్పృశింపచేయవలెను. రోగిశరీరమును స్పృశించువాడు ఆయా యాశరీరభాగములయందీ చెప్పబోయెడి భావములను గమనించవలెను. అవి యెవ్వియన:— యెల్లప్పుడునూ చలించెడి శరీరభాగములు కదలకయుండుట. (యిందువల్ల నాడిపరీక్ష చెప్పబడినది.) యెల్లప్పుడునూ వెచ్చగానుండెడి భాగములు చల్లబడుట. మృదువగుభాగములు కఠినములగుట. నునుపుగానుండునవి గరుకుగానుండుట. స్థూలములగు వృషణాద్యంగములున్ననూ లేనట్లుకనబడుట. సంధులకు, జారుట- పట్టుతప్పుట- పక్కకు తొలగుట- యనెడి ధర్మములుగలుగుట. మాంసము- రక్తము- అనునవి అత్యంతక్షీణత్వమును జెందుట, కాఠిన్యమునొందుట. విశేషముగా చమటబట్టుట. లేక బొత్తుగా చమటలేకపోవుట. యింకనూ యిట్టి స్పర్శసంబంధమగు యేస్వల్పలక్షణమైననూ మరణలక్షణమగుచున్నది; యిట్లు స్పర్శసంబంధమగు రిష్టలక్షణములు సంగ్రహముగా జెప్పబడినవి. వానిననుసరించి విపులముగా వ్యాఖ్యానముజేయుచున్నారము. ఇచట స్పర్శేన అని చెప్పుటకు బదులు "స్పర్శప్రాధాన్యేన" అని చెప్పుటచే స్పర్శేంద్రియాగ్రాహ్యమగు చక్షుర్లోహితత్వాది రిష్టముగూడ నిచట చెప్పదగినదని సూచించుచున్నాడు. ౪॥

—♦ స్పర్శవిషయక రిష్టలక్షణములను విపులముగా జెప్పుచున్నాడు. ♦—

సూ. తస్య చేత్పరిమృశ్యమానం పృథక్త్వేన పాద జంఘోరు స్ఫిగుదర పార్శ్వపృష్ఠేషికా పాణిగ్రీవా తాల్వోష్ఠ లలాటం స్విన్నం శీతం స్తబ్ధం దారుణం వా మాంసశోణితం వా స్యాత్। పరాసురయం పురుషో నచిరాత్ కాలం మరిష్యతీతి విద్యాత్. 5॥

తస్య చేత్పరిమృశ్యమానాని పృథక్త్వేన గుల్ఫజానువంక్షణ గుద వృషణ మేఢ్ర నాభ్యంసస్తన మణిక పర్శుకా హనునాసికా కర్ణాక్షి భ్రూశంఖాదీని వ్యస్తాని చ్యుతాని వా స్థానేభ్యః స్యన్నాని, పరాసురయం పురుషోఽచిరాత్ కాలంమరిష్యతీతి విద్యాత్. 6.

తథాఽస్యోచ్ఛ్వాస మన్యాదంత పక్ష్మచక్షుః కేశలోమోదరనఖాంగుళి గణం చలతః యేత్. 7.

టీ. వేరువేరుగా తాకబడిన, రోగియొక్క పాదాద్యవయవజాతము, చమటబట్టిననూ- చల్లబడిననూ- చైతన్యశూన్యమైనదైననూ- కాఠిన్యమునొందిననూ నిక్కుటముగా నశించిన మాంసశోణితములు గలదైననూ, యట్టిరోగి శీఘ్రకాలముననే మృతినొందునని తెలియవలెను. (పృష్ఠేషికా = పృష్ఠవంశము) ౫॥ వేరువేరుగా తాకబడిన, రోగియొక్క గుల్ఫజాన్వాద్యంగములు విడిపోయినట్లుగాగాని- స్వస్థానమునుండి ఊడిపోయినట్లుగాని జారినట్లుగాగాని యున్నయెడల యట్టిరోగి

కొద్దికాలములోనే మృతినొందునని తెలియువలెను. [మణికం= మంజెయ్య] ॥౬॥ అట్లనేయారోగియొక్క, ఉచ్ఛ్వాస మన్య లు అనగా కంఠపార్శ్వగత ధమనులు- దంతములు- కనురెప్ప వెంట్రుకలు- నేత్రములు- తలవెంట్రుకలు- శరీరగతరోమములు- ఉదరము- గోళ్లు- వ్రేళ్లు- వీటినిపరీక్షించవలెను. ౭॥

## —♦ ఉచ్ఛ్వాస - మన్యా- దంతలక్షణములను జెప్పుచున్నాడు. ♦—

మూ॥ తస్యచేదుచ్ఛ్వాసోఽతి దీర్ఘో హ్రస్వోవాస్యాత్, పరాసురితివిద్యాత్. 8॥

తస్యచేన్మన్యే పరిమృశ్యమానే నస్పందేయాతాం, పరాసురితివిద్యాత్. ॥9॥

తస్యచేద్దంతాః పరిశీర్ణాః శ్వేతా జాతశర్కరాః స్యుః పరాసురితివిద్యాత్. 10.

టీ॥ ఆరోగియొక్క, ఉచ్ఛ్వాస అతి దీర్ఘముగాగాని- అతిహ్రస్వముగాగాని యున్నయెడల వాడుమృతినొందును.॥౮॥ రోగియొక్క మన్యలను తాకిచూచిన యవికదలకున్నచో రోగి మృతినొందును.॥౯॥రోగిదంతములుమల లిప్తములై ధావళ్యము గలిగి శర్కర (దంతశర్కరయను రోగము) రోగముగలవైనచో రోగి మృతినొందును. (ఉఛ్వాసముయొక్క దైర్ఘ్యహ్రాస ములు, రోగియొక్కనాసిక సమీపమున చేయిని యుంచుటచే స్పర్శేంద్రియ గ్రాహ్యములుగా నుండును. ౧౦.)

## —♦ పక్ష్మచక్షుర్జనితరిష్ట నిరూపణము. ♦—

మూ. తస్యచేత్ పక్ష్మాణి జటాబద్ధాని స్యుః, పరాసురితివిద్యాత్, 11.

తస్యచేచ్చక్షుషీ ప్రకృతిహీనే వికృతియుక్తే:— అత్యుత్పిండితే- అతిప్రవిష్టే- అతిజిహ్మే- అతివిషమే- అతిముక్తబంధనే- అతిపరిస్రుతే- సతతోన్మిషితే- నిమేషోన్మేషాతివృత్తే- విభ్రాంతదృష్టికే- విపరీతదృష్టికే- హీనదృష్టికే- నకులాంధే- కపోతాంధే- అలాతవర్ణే- కృష్ణపీత నీలశ్యావతామ్రహారితశుక్ల ఏకైకారికాణాం వర్ణానామన్యతమేనాతి ప్లుతేస్యాతాం తదా పరాసురితివిద్యాత్. 12.

టీ॥ రోగి కంటిరెప్పల వెండ్రుకలు జటవలెనల్లుకొని యున్నచో రోగి మృతినొందును. ౧౧. రోగినేత్రములు ప్రకృతి రూపము గలవిగాక, వికారమునొందినచో అనగా నేత్రములు మిక్కుటముగా పైకివెడలుట- లేక లోనికిబోవుట- మిక్కిలి కుటిలముగానుండుట- మిక్కిలి హెచ్చుతగ్గుగా నుండుట- (యొకనేత్రముమూసికొని రెండవనేత్రము తెరువబడియుండుట) మిక్కిలి జారినవిగానుండుట- మిక్కిలినీరుగారుట- కండ్లుమూతబడకయుండుట- యెల్లప్పుడు నిమేషోన్మేషక్రియను జరుపుచుండుట- కనుగ్రుడ్లు విశేషముగా తిరుగుచుండుట- వ్యత్యాసమగు చూపుగలుగుట లేక యొకవస్తువును యింకొకవస్తువుగా జూచుట- దూరస్థపదార్థమునుజూడలేకబోవుట లేక బొత్తుగా కనబడకపోవుట- నకులాంధ్యము కలుగుట యనగా పగలు

సర్వద్రవ్యములనున్నూ తెలుపువర్ణముగలవాటినిగా జూచుట కపోతాంధ్యము గలుగుట యనగా పగటు సర్వద్రవ్యములనున్నూ నల్లనివాటిగా జూచుట-కొరకంచురంగుకలిగియుండుట-కృష్ణాదినైకారిక వర్ణములలో నేయొకవర్ణముతో నైనను-వికృతముగా గూడియుండుట, ఇట్టిలక్షణములు గలిగి యున్నచో రోగి మృతినొందును. (వ్యస్తదృష్టికే యను వచనము తరువాత "విస్తృతదృష్టిమండలే" అని పాఠాంతరముగలదు విస్తృతదృష్టిమండలే = విస్తారమునొందిన కనుపాపలను గలిగి యుండుట. నకులాంధ్యకపోతాంధ్య లక్షణశ్లోకము:— "నకులాంధస్తురూపాణి దివాశుక్లానిపశ్యతి । కపోతాంధస్తు రూపాణి దివాకృష్ణానిపశ్యతి" ౧౨॥

—♦ కేశలోమనఖాంగుళిజనితరిష్టనిరూపణము. ♦—

మూ. తస్యచేత్కేశలోమాన్యాయమ్యమానాని ప్రలుంచ్యేరన్ । నచవేదయేయుః । తంపరాసురితివిద్యాత్. 13

తస్యచేదుదరేశిరాః ప్రదృశ్యేరన్ శ్యావతామ్రనీలహారిద్రశుక్లావాస్యుః, పరాసురితివిద్యాత్. ॥ 14 ॥

తస్యచేన్నఖాపీతమాంసశోణితాఃపక్వజాంబవవర్ణాస్స్యుః పరాసురితివిద్యాత్. 15॥

అథాస్యాంగుళీరాయచ్ఛేత్తస్యచే దంగుళయ ఆయమ్యమానానస్ఫోటేయుః. పరాసురితివిద్యాత్. 16

భవతిచాత్ర "ఏతాన్స్పృశ్యాన్బహూన్భావాన్యస్స్పృశన్నవబుధ్యతే । ఆతురేనస సమ్మోహమాయుర్జ్ఞానస్య గచ్ఛతి॥" 17.

ఇత్యగ్నివేశకృతే తంత్రే చరకప్రతిసంస్కృతే ఇంద్రియస్థానే పరిమర్శనీయో౽ద్ధ్యాయం నామ తృతీయో౽ధ్యాయః.

టీ॥ రోగియొక్క కేశములు- లోమములు, యిః తెగిపోవునట్లుగా లాగబడిననూ రోగికి తెలియనిచో వాడు మృతినొందును ॥౧౩॥ రోగిక ఉదరమందు సిరలు స్పర్శగ్రాహ్యములుగానున్ననూ అవి శ్యావ, తామ్ర, నీల, హారిద్ర, శుక్లవర్ణములు కలవిగా నున్ననూ రోగి మృతినొందును.॥౧౪॥ రోగియొక్క గోళ్లు, మాంసశోణితములు లేనందున యెండిపోయి నేరేడుపండు రంగుగలవిగా నున్నచో రోగి మృతినొందును. ౧౫॥ రోగివేళ్లను, మెటికలు విరిచినచో మెటికలువిరుగనియెడల రోగిమృతినొందును.॥౧౬॥స్పర్శేంద్రియ గ్రాహ్యములగు యీభావములను యేవైద్యుడు స్పృశించి తెలుసుకొనునో వాడు రోగియొక్క ఆయుఃప్రమాణజ్ఞానవిషయక మోహమునందజాలడు. ౧౭॥

ఇట్లు "వైద్యవల్లభ" రాణీ వెంకటాచలపతి ప్రసాద శాస్త్రికృతమగు "సుషమ" యనెడి చరకేంద్రియ స్థాన తృతీయాధ్యాయాంధ్రటీక ముగిసెను.

# ఇంద్రియస్థానము.

## చతుర్థాధ్యాయము.

మూ॥ అథాత ఇంద్రియానీకమింద్రియం వ్యాఖ్యాస్యామః । 1
ఇతిహస్మాహభగవానాత్రేయః॥ 2

టీ॥ ఉద్దేశక్రమముగా, ఇంద్రియగోచరమగు అరిష్టమును జెప్పుటకై ఇంద్రియసమూహమును పురస్కరించుకుని చెప్పబడుటచే ఇంద్రియానీకమనెడిపేరు గలిగినట్టి యధ్యాయమును వ్యాఖ్యానము చేయుచున్నారము. ॥౧॥

ఇతి హస్మేత్యాగమశుద్ధిబోధక వాక్యము. ౨

—* ఇంద్రియపరీక్షా విధానము.*—

మూ॥ ఇంద్రియాణి యథాజంతోః పరీక్షేతవిశేషవిత్ । జ్ఞాతు
మిచ్ఛన్ భిషజ్ఞానమాయుషస్తన్నిబోధత 3
అనుమానాత్ పరీక్షేత దర్శనాదీనితత్వతః । అద్ధాహి
విదితం జ్ఞానమింద్రియాణా మతీంద్రియం 4

టీ॥ ప్రాణియొక్క ఆయుః ప్రమాణమును తెలుసుకో నిచ్ఛగలిగినట్టి విశేషజ్ఞుడగు వైద్యుడు ఇంద్రియముల నెట్లు పరీక్షింపవలయునో దానిని చెప్పెదను తెలుసుకొనుడు॥3॥ నేత్రాదీంద్రియములను అనుమాన ప్రమాణముచేతనే పరీక్షింపవలయును. యేమన:— ఇంద్రియసంబంధమైన జ్ఞానము అతీంద్రి

యమగుటచే అనుమానప్రమాణముచే తెలియబడినదై, వ్యర్థముకానిదిగనేయుండును, అనగా యథార్థమైనదిగా నుండునని భావము. ॥౪॥

—* మరణబోధకమగు ఇంద్రియలక్షణములను సంగ్రహముగా జెప్పుచున్నాడు.*—

మూ॥ స్వస్థేభ్యో వికృతం యస్య జ్ఞానమింద్రియ సంశ్రయం
(సంభవం. పా॥) ఆలక్ష్యేతానిమిత్తేన లక్షణం మరణ
స్యతత్ 5
ఇత్యుక్తంలక్షణం సమ్యగింద్రియే ష్వశుభోదయం
తదేవతుపునర్వ్యాఖ్యా యో విస్తరేణ నిబోధత 6

టీ॥ యెవనికి స్వస్థము లైన అనగా నిర్దుష్టము లైన ఇంద్రియములవల్ల బుట్టినబాహ్యేంద్రియవిషయ కజ్ఞానము నిర్హేతుకముగా వికృతినొందునో వానికయ్యది మరణలక్షణమని యెరుంగవలెను. ॥౫॥ ఇట్లింద్రియములవిషయమై మరణలక్షణములెన్నగా జెప్పబడినది. దానినే తిరుగావిపులముగా జెప్పుచున్నారము ॥ (అనిమిత్తేన = వికృతిజ్ఞానమును బుట్టించెడి బాహ్యహేతువులేకుండగా ; ఇచట బాహ్యహేతునిరాసచే ఇంద్రియాంతర్గతమగు వికృతిజ్ఞానజనకమైనట్టి దోషరూపహేతువు ప్రసక్తమగుచుండ "స్వస్థేభ్యః" అను ఇంద్రియవిశేషణముచే దానిని నిరసించుచున్నాడు. అశుభోదయం=మరణకారణము)

—* మరణబోధకమగు ఇంద్రియలక్షణములను విపులముగా జెప్పబూని, అందుప్రథమమున దృగింద్రియమును జెప్పుచున్నాడు.*—

మూ॥ ఘనీభూతమివాకాశ మాకాశమివమేదినీం। విగీతం హ్యు
భయం హ్యేతత్పశ్యేఞ్ మరణమృచ్ఛతి. 7

టీ॥ ఆకాశము కాఠిన్యమును పొందినదిగాను, భూమి ఆకాశమువలెనగా శూన్యరూపముగలదిగాను, యీరీతిని భూమ్యాకాశములు యెవనికి విపరీతభావముగా కనబడునో వాడు మృతినొందును ॥ (ఘనీ= భూమి, అని కొందరిమతము. విగీతం= విపరీతముగా తెలియబడిన। ఉభయంఅని చెప్పుటచే పృథివ్యాకాశములు వకేసారిగా విపరీతముగా కనబడినచో రిష్టమగును, ఆ రెంటిలో యేదేని యొకటి విపరీతముగా కనబడిన రిష్టము కాజాలదు అనితాత్పర్యము। ఇట్లే రెండునూ విపరీతముగా కనబడుట అరిష్టముయొక్క మహిమ। యీభూమ్యాకాశవిషయక అరిష్టములుసామాన్యముగా ఇంద్రియారిష్టమునుజెప్పెడి ప్రకరణమువల్ల తెలియబడుచున్ననూ తరుచు సంభవించుచుండుటవల్ల ముఖ్యముగా చెప్పబడినవి.)॥౭॥

మూ॥ యస్యదర్శనమాయాతి మారుతోఽంబరగోచరః। అగ్ని
ర్నాయాతిచాదీప్త స్తస్యాయుః క్షయమాదిశేత్. 8

టీ॥ యెవనికి, ఆకాశమందు సంచరించుచున్న వాయువు మూర్తిమంతముగాగనబడునో, యెవనికి, ప్రదీప్తమగు అగ్ని కనుపించదో వానికి రిష్టముకలుగునని యెరుంగవలెను॥౮॥

మూ॥ జలేసువిమలేజాల మజాలావతతేతథా। స్థిరేగచ్ఛతి వా
దృష్ట్వా జీవితాత్పరి ముచ్యతే. ॥9॥

టీ॥ నిర్మలముయినట్టిన్నీ వలలు లేనట్టిన్నీ నిలకడగా యున్న లేక ప్రవహించుచున్న జలమందు వలను యెవఁడుచూచునో వాఁడుమృతి నొందును. (ఇచట యేరిష్టములయందు మరణకాలనియమము చెప్పబడియుండదో అట్టివాటియందు సంవత్సరకాలమవధి యని తెలుసుకొనవలెను. అంతకుమించిన కాలావధి యేరిష్టము లయందుఁనూ చెప్పి యుండలేదు) ౯

మూ॥ జాగ్రత్పశ్యతియః ప్రేతాన్ రక్షాంసి వివిధాని వా। అన్య
ద్వాప్యద్భుతంకించి న్న సజీవితుమర్హతి 10
యోగ్నింపకృత్యా వర్ణస్థం నీలంపశ్యతి నిష్ప్రభం। కృష్ణం
వాయదివాశుక్లం నిశాంప్రజతిసప్తమీం 11

టీ॥ యెవఁడుజాగ్రదవస్థయందు బహుప్రేతలను గాని వివిధములగు బహురాక్షస్సులను గాని లేక మరి యేఅద్భుతమునైనను గానిచూచునో వాఁడుమృతినొందును. ఇచట ప్రేతాన్ అనిబహువచన ప్రయోగముచేసిక ప్రేతాదిదర్శనము రిష్టముకాదనిభావము ।౧౦।

యెవఁడుస్వభావవర్ణయుక్తమగు అనగా లోహితకపిల వర్ణయుక్తమగుఅగ్నినినీలముగగాని కాంతిహీనముగగాని నల్లగగాని తెల్లగగానిచూచునో వాఁడు యేడవరాత్రిని గడుపును అనగా ఎనిమిదవ రోజున మృతినొందును. ।।౧౧।।

మూ॥ మరీచీనసతో మేఘాన్ మేఘాన్వాప్యసతోంబరే। విద్యుతో
వావినామేఘాన్ పశ్యన్ మరణమృచ్ఛతి. 12

టీ॥ లేనట్టి మేఘకాంతులనుగాని, ఆకాశమునందు లేనిమేఘము

లనుగాని మేఘములులేకుండా మెరుపులనుగాని యెవడుచూ
చునో వాడు మృతినొందును. మరీచిః= ఇచట ప్రకరణార్థ
ము మేఘకాంతి. మేఘములు లేకుండా మెరుపులను స్వ
స్థుడెన్నడునూ జూడనేరడు.॥ ౧౨

మూ. మృణ్మయీమివయః పాత్రీం కృష్ణాంబర సమావృతాం
ఆదిత్యమీక్షతేశుద్ధం చంద్రంవానసజీవతి 13
అపర్వణియదా పశ్యేత్ సూర్యాచంద్రమసోర్గ్రహం
అవ్యాధితోవ్యాధితోవా తదంతం తస్యజీవితం 14
నక్తంసూర్యమహశ్చంద్రం మనగ్నౌధూమ ముత్థితం
అగ్నింవానిష్ప్రభంరాత్రౌ దృష్ట్వామరణమృచ్ఛతి 15
ప్రభావతః ప్రభాహీనా న్నిష్ప్రభాన్వా ప్రభావతః
నరావిలింగాన్ పశ్యంతిభావాన్ భావాన్జిహాసవః 16
వ్యాకృతీని వివర్ణానివిసంఖ్యోపగతానిచ । వినిమిత్తాని
పశ్యంతిరూపాణ్యాయుః క్షయేనరాః 17
యశ్చపశ్యత్యదృశ్యాన్వై దృశ్యాన్ యశ్చనపశ్యతి
తావుభౌపశ్యతః క్షిప్రం యమక్షయమసంశయం 18

టీ. యెవడునిర్మలమగు సూర్యబింబమునుగాని చంద్రబింబము
నుగాని నల్లనిగుడ్డచే గప్పబడినమట్టి పాత్రవలెచూచునో వాడు
మృతినొందును. ౧౩
వ్యాధితుడుగానివ్యాధిలేనివాడుగానియెవడుపర్వముఅనగాఅమా
వాస్య పూర్ణిమకానికాలమందు సూర్యచంద్రులగ్రహణములను
జూచునోవానిజీవితమంతటితో నంతమొందును. ౧౪

రాత్రియందు సూర్యునిజూచినను, చంద్రుడుకనబడనిపగటికాలమందు చంద్రునిజూచినను, కారణమగు వహ్నిలేకయే కార్యమగుధూమమును జూచినను, రాత్రియందగ్నిని కాంతిహీనముగజూచినను అట్టివాడుమృతినొందును. ౧౫

కాంతికలవాట్లను కాంతిహీనములుగాగాని కాంతిహీనద్రవ్యములను కాంతిమంతములుగాగాని సర్వభావములను స్వకీయలక్షణశూన్యములుగాగాని, ప్రాణములను విడువసిద్ధముగానుండు మనుజులు చూచుదురు అనగా అట్లుచూచువారు మృతినొందుదురని భావము. ౧౬

మనుజులు తమఆయుష్యము నశించుసమయమున రూపముగలద్రవ్యములను వివిధాకృతులు మొదలగు భావములకు తగుకారణములు లేకయే వివిధాకృతులుగల వాట్లనుగాను, విపరీతవర్ణములు గలవాట్లనుగాను, సంఖ్యలేనివాట్లనుగాను, చూచుదురు. అనగా అట్లుచూచువారు మృతినొందుదురు ౧౭.

యెవడదృశ్యద్రవ్యములను చూచునో, యెవనికిదృశ్యద్రవ్యములు దృగ్గోచరములుకావో వారిరువురును శీఘ్రముగాయమమందిరమునుజూతురు అనగా మృతినొందుదురని భావము. (శుద్ధం=మేఘాదులచేఛన్నముకాని. రాత్రౌ అనిచెప్పుటచేపగటియందగ్నికాంతిహీనముగా కనబడుటరిష్టము కాదనిసూచింపబడినది. భావాః=ప్రాణములనులేక శరీరముగా పరిణమించిన పంచమహాభూతములను. రూపాణి=రూపముగల ద్రవ్యములు)౧౮

—◆ శ్రోత్రారిష్టమును జెప్పుచున్నాడు ◆—

మూ॥ అశబ్దస్యచ యః శ్రోతా శబ్దాన్ యశ్చనబుధ్యతే। ద్వా

వప్యేతా యథాప్రీతా తథాజ్ఞేయా విజానతా 19
సంవృత్యాంగుళిభిః కర్ణౌజ్వాలా శబ్దాయఆతురః నశ్శృ
ణోతి గతాసుంతం బుద్ధిమాన్ పరివర్జయేత్ 20

టీ॥ లేనిశబ్దములను వినువాడున్నూ పుట్టినధ్వనులను గమనిం
చనివాడున్నూ వీరుభయులున్నూ ప్రేతతుల్యులుగా నెరుంగ
వలెను. ౧౯
యేరోగి తనచెవిరంధ్రములను వ్రేళ్ళతో మూసికొని జ్వాలా
శబ్దమును అనగా తైలపూరిత వర్త్యాదులను వెలిగించునపుడు
తైలాగ్నులకు గలిగెడిరసాయన వ్యాపారమందు జ్వాలతోగూ
డాబుట్టెడి ధ్వనివంటిధ్వనినివినకయుండునో అట్టివానిని వైద్యుడు
రిష్టయుక్తునిగా తెలిసికొని వర్జించవలెను ౨౦

—• ఘ్రాణారిష్టమును జెప్పుచున్నాడు •—

మూ॥ వివర్యయేన యోవిద్యాత్ గంధానాంసాధ్వసాధుతాం
నవాతాన్ సర్వశోవిద్యాత్ తంవిద్యాద్విగతాయుషం21

టీ॥ యెవడునుగంధమును దుర్గంధముగాను దుర్గంధమునుసుగం
ధముగాను తెలుసుకొనుచున్నాడో లేక యేగంధమునున్నూ
గ్రహించలేకున్నాడో అట్టివానినిమృతినొందువానిగ తెలుసుకో
వలెను ౨౧

—• రసనారిష్టమును జెప్పుచున్నాడు •—

మూ॥ యోరసాన్న విజానాతి నవాజానాతి తత్వతః। ముఖపా
కాద్బృతేపక్వం తమాహుః కుశలా నరం 22

టీ॥ యెవమముఖపాకము అనగా నోటిపూత మొదలగువ్యాధులు లేని సమయమున మధురాదిరసములను గ్రహించలేకుండునో లేక యథార్థముగా గ్రహించలేకుండునో అనగా విపరీతముగా గ్రహించునో అట్టిమనుజుని పక్వమైనవానిగా అనగామృత్యుప్రాయునిగా చెప్పుదురు ౨౨

—♦ స్పర్శనారిష్టమును జెప్పుచున్నాడు ♦—

మూ॥ ఉష్ణాన్ శీతాన్ ఖరాన్ శ్లక్ష్ణాన్ మృదూనపిచ దారుణాన్
స్పృశ్యాన్ స్పృష్ట్వాతతోన్యత్వం ముమూర్షుస్తేషు మన్యతే 23

టీ. చావసిద్ధముగానున్న మనుజుడు ఉష్ణ-శీత ఖర (గంతురభావము) -శ్లక్ష్ణ- మృదు దారుణ (కఠినము) యీమొదలగుగుణములుగలస్పృశ్యపదార్థములనుస్పృశించి ఆట్టిపదార్థముల యందు అన్యభావమును అనగాశీతమందు ఉష్ణతను మృదువునందు దారుణత్వమును యీమొదలగు ధర్మములను తలంచుచున్నాడు-౨౩

-♦ సర్వేంద్రియరిష్టమును సామాన్యముగా జెప్పుచున్నాడు ♦-

మూ॥ అంతరేణతపస్తీవ్రం యోగంవా విధిపూర్వకం। ఇంద్రియైరధికంపశ్యన్ పంచత్వమధిగచ్ఛతి 24
ఇంద్రియాణామృతే దృష్టేరింద్రియార్థాన దోషజాన్
నరఃపశ్యతి యః కశ్చిదింద్రియైర్న సజీవతి 25
స్వస్థాఃప్రజ్ఞావిపర్యాసైరింద్రియార్థేషు వైకృతం। పశ్యంతియే సద్బహుశః తేషాం మరణమాదిశేత్ 26

టీ. తీవ్రమైనతపస్సు లేకుండగాగా నియథావిధిగాచేయ బడిన యోగములేకుండగాగాని కేవలేంద్రియముల చేత నస్మ దాదులు గ్రహించెడి ఇంద్రియార్థములకంటె యెవడధికము గాగ్రహించునో వాడుమృతినొందును ౨౪

ఇంద్రియములయొక్క ఉపలబ్ధి (ఉపలబ్ధి=యింద్రియములకుండు అర్థగ్రహణ సామర్థ్యము) తోనిమిత్తములేకుండగనే వాతాది దోషములవల్ల జనించునట్టి అతీంద్రియార్థములను అనగా ఇంద్రి యములచే తెలుసుకోశక్యముకాని అర్థములను ఇంద్రియముల చేత యెవడు గ్రహించునో అట్టివాడు జీవించజాలడు. (అదో షజాన్ అనిచెప్పుటచే వాతాదిదోషములచేపుట్టుటవల్లఇంద్రి యములకు అశక్యమగు అర్థగ్రహణమేదికలదో దానిని నిరాక రించుచున్నాడు. అదియెట్లన:—వేలితోనొక్కబడిన నేత్రము వాతదూషితమగుటచేసమీపమందలివస్తువును ఇంద్రియాగోచ రమగు వస్తుద్వయముగ చూచును. అట్లనేపిత్తదుష్టమగు నాలు కపులుపురుచిని గ్రహించును, మాధుర్యమును గ్రహింపజాలదు యీమొదలగునవి] ౨౫

వికారము జెందనిఇంద్రియములు మనస్సు కలిగినట్టి యేస్వస్థ పురుషులు ప్రజ్ఞావిపర్యాసములచే ఇంద్రియార్థములయందు అసత్తుయగు (అసత్=అయథాభూతము) వికారమును అనేక సార్లుచూచుచుందురో అట్టివారుమృతి నొందుదురు. అనేకసార్లు అనిచెప్పుటచే సకృద్దర్శనము రిష్టముకాదు (ప్రజ్ఞావిపర్యాసము= శేక్షీభూతార్థప్రభావ కృతజ్ఞానము) ౨౬

♦ అధ్యాయోప సంహారమును జేయుచున్నాడు ♦

మూ॥ ఏతదింద్రియవిజ్ఞానం యఃపశ్యతి యథాతథం। మరణం
జీవితంచైవ సభిషక్ జ్ఞాతుమర్హతి 27

ఇత్యగ్నివేశకృతే తంత్రే చరకప్రతిసంస్కృతే

ఇంద్రియస్థానే ఇంద్రియానీకంనామ
చతుర్థోఽధ్యాయః.

ఈ యింద్రియ విషయక రిష్టజ్ఞానమును ఉన్నదున్నట్లు యే వైద్యుడు గ్రహించునో వాడు అట్టిగ్రహణముచేమృత్యువునున్నూ రిష్టశూన్యేంద్రియజ్ఞానగ్రహణముచే జీవితమునున్నూ తెలుసుకొనగలడు.

ఇట్లు "వైద్యవల్లభ" రాణీవెంకటాచలపతిప్రసాద
శాస్త్రికృతమగు "సుషమ" యనెడి చరకీ
యేంద్రియస్థాన చతుర్థాధ్యా
యాంధ్రటీక ముగిసెను.

# ఇంద్రియస్థానము

---

## పంచమాధ్యాయము.

మూ॥ అథాతః పూర్వరూపీయమింద్రియం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హాస్మాహ భగవానాత్రేయః 2

టీ॥ ఇంద్రియానీకమును జెప్పిన పిదప పూర్వరూపరిష్టమును బోధించెడి పూర్వరూపీయమనెడి అధ్యాయమును జెప్పుచున్నారము. ఇంద్రియరిష్టమును జెప్పిన పిదప క్రమప్రకారము మనస్సు మొదలగు వాటి రిష్టము చెప్పవలసియున్నది. అయితే అయ్యది యల్పమగుటచే దానినతిక్రమించి బహుగా చెప్పవలసియున్న పూర్వరూపరిష్టమును, పూర్వరూపీయమనెడి యధ్యాయముచే చెప్పుచున్నాడు. అయితే ప్రథమాధ్యాయమున అల్పవక్తవ్యములగు మనస్సు మొదలగు వాటిని ముందు జెప్పుట యేలయన:— బుద్ధిసాధనములగు ఇంద్రియములను జెప్పి ఆప్రసంగమున వాటిసాధర్మ్యముగల మనస్సు మొదలగువాటినిగూడ జెప్పెనని తెలుసుకొనవలెను. వ్యాధి, బహువక్తవ్యమైనదైననూ పూర్వరూప పురస్సరమైనదగుటచే ఇచట పూర్వరూపరిష్టమును ముందుజెప్పుచున్నాడు. ప్రథమాధ్యాయమందలి ఉద్దేశక్రమములో వ్యాధినిముందుగా స్మరించుట, పూర్వరూపముకంటె పూర్వరూపముచే తెలుసుకోతగిన వ్యాధి ప్రధానమైనదని వ్యాధిప్రాముఖ్యతను తెలుపుచున్నది॥౧॥
ఇతిహాస్మేత్యాగమశుద్ధిబోధక వాక్యము ॥౨॥

—* సర్వవ్యాధిసాధారణమగు పూర్వరూపరిష్టమును ప్రతిజ్ఞా పూర్వకముగా జెప్పుచున్నాడు. *—

మూ॥ పూర్వరూపాణ్యసాధ్యానాం వికారాణాం పృథక్పృథక్
భిన్నాభిన్నాని వక్ష్యామః భిషజాంజ్ఞానవృద్ధయె 3
పూర్వరూపాణి సర్వాణి జ్వరోక్తాన్యతిమాత్రయా
యంవిశంతి విశత్యేనం మృత్యుర్జ్వర పురస్సరః 4
అన్యస్యాపిచ రోగస్య పూర్వరూపాణి యంనరం। విశం
త్యేతేన కల్పేన తస్యాపిమరణంధృవం ౕ

టీ॥ అసాధ్యములగు రోగములకు సాధారణా సాధారణ భేదములచే భిన్నము లైనట్టి పూర్వ రూపములను వేరు వేరుగా వైద్యులజ్ఞానముకొరకు జెప్పుచున్నారము. ఇచట కొందరుభిన్నాభిన్నాని అను పదమునకు ఉక్తానుక్తము లని అర్థము చెప్పు చున్నారు. అప్పుడు ఉక్తములు అనగా జ్వరాది పూర్వరూపములు, అను క్తములనగా "శ్వభిరుష్ట్రైః ఖరైః,, ఇత్యాదిశ్లోకోక్త లక్షణములు ॥3॥జ్వరమునకు జెప్పబడిన పూర్వరూపములన్నియూ మిక్కుటముగా యేమనుజునకావహించునో వానికిమృత్యువు జ్వరముతోగూడ సంభవించును అనగా అట్టిజ్వరము రోగిని జంపుననిభావము ॥ ర॥ యేయితర రోగముయొక్క అయినా పూర్వరూపములుపైజెప్పిన రీతినియే మనుజునావహించునో వానికిమరణమునిశ్చయము॥ ౫॥

—* ప్రత్యేకవ్యాధికి వేరువేరు పూర్వరూపరిష్టమును జెప్పుచున్నాడు *—

మూ॥ పూర్వరూపైకదేశాంస్తు వక్ష్యామోఽన్యాన్సుదారు

ణాం। యేరోగాననుబధ్నంతి మృత్యుర్వైరనుబధ్యతే 6
బలంచహీయతేయస్య ప్రతిశ్యాయశ్చ వర్ధతే। తస్య
నారీప్రసక్తస్య శోషోంతాయోపజాయతే 7
శ్వభిరుష్ట్రైః ఖరైర్వాపియాతియోదక్షిణాందిశం। స్వప్నే
యక్ష్మాణమావిశ్య నజీవన్నవసృజ్యతే॥ (పా॥ స్వప్నే
యక్ష్మాణమాసాద్య జీవితంసవిముంచతి) 8
ప్రేతైస్సహ పిబేన్మద్యం స్వప్నేయః కృష్యతేశునా।
సఘోరంజ్వరమాసాద్య నజీవేన్నచసృజ్యతే 9
లాక్షారక్తాంబరాభం యః పశ్యత్యంబరమంతికాత్। సర
క్తపిత్తమాసాద్యతేనైవాంతాయనీయతే 10
రక్తస్రగ్రక్తసర్వాంగోరక్తవాసాముహుర్హసన్। యస్స్వ
ప్నేహ్రియతేనార్యాస రక్తంప్రాప్యసీదతి 11

టీ॥ యేరోగములచే మృత్యువుతప్పక సంభవించునో అట్టిరోగములు యేపూర్వరూపములచే తప్పకపుట్టుచున్నవో అట్టి పూర్వరూపములయొక్క ఏకదేశములనున్నూ భయంకరములగు ఇతరాంశములనున్నూ చెప్పుచున్నారము॥౬॥ యెవనికి దినదినమూబలముక్షీణించుచూ పడిశమువృద్ధినొందుచుండునో స్త్రీలోలుడగుయట్టి పురుషునకు శోషరోగము మృత్యువును గల్గించును॥౭॥ యెవడుస్వప్నమందు, కుక్కలు- ఒంటెలు- గాడిదెలు- వీటినెక్కిదక్షిణముగాబోవునో వానినిక్షయరోగమావహించిచంపును. యీపూర్వరూపముయీవ్యాధినిదానములోగూడజెప్పబడినది, అయితే ఇచటఅధికముగా జెప్పబడిన దక్షిణ దిగ్గమనము రిష్టబోధకమై నిదాన-రిష్టములను వేరుపర

చుచున్నది॥౮॥ ఎవడుస్వప్నమున ప్రేతలతో మద్యపానము చేయునో, కుక్కలచే లాగబడునో వాడు ఘోరమగు జ్వరము నుబొందిచచ్చునని తెలిసికొనుము ॥౯॥ ఎవడుసమీపమందు ఆకాశమును లక్కరంగు వేయబడిన వస్త్రములవలె నెర్రగా జూచునో వాడు రక్తపిత్త వ్యాధినిబొంది మృతినొందును ॥౧౦॥ ఎవడుస్వప్నమందు ఎర్రని పుష్పమాలికలు ఎర్రని శరీరమునున్నూ ఎర్రని వస్త్రమునున్నూ గలవాడై నవ్వుచున్న స్త్రీచేత తీసుకొనిపోబడునో వాడురక్తపిత్తరోగమునుబొందిచచ్చును॥౧౧॥

మూ॥ శూలాటోపా త్రకూజాశ్చ దౌర్బల్యంచాతిమాత్రయా
నఖాదిషుచ వైవర్ణ్యం గుల్మేనాంతకరో గ్రహః 12
లతా కంటకినీ యస్య దారుణాహృదిజాయతే। స్వప్నే
గుల్మస్తమంతాయ క్రూరోవిశతిమానవం 13
కాయేఽల్పమపిసంస్పృష్టం సుభృశంయస్య దీర్యతే
క్షతాని చ నరోహంతి కుష్ఠైర్మృత్యుర్హినస్తితం 14
నగ్నస్యాజ్యావసిక్తస్య జుహ్వతోఽగ్నిమనర్చిషం। పద్మాన్యురసిజాయంతే స్వప్నేకుష్ఠైర్మరిష్యతః 15
స్నాతానులిప్తగాత్రేపి యస్మిన్ గృధ్నంతిమక్షికాః
సప్రమేహేణ సంస్పర్శం ప్రాప్య తేనైవహన్యతే 16
స్నేహం బహువిధంస్వప్నే చండాలైస్సహా యఃపిబన్
బధ్యతే సప్రమేహేణ స్పృశ్యతేఽంతాయమానవః 17

టీ॥ శూల, ఆటోపమనగా కడుపులో ధ్వనితో గూడిన వాతసంచారము, ప్రేగులరచుట, బలహీనత, ఈ లక్షణములు

మిక్కుటముగా గలుగుట, గోళ్లు మొదలగువాటియందు వైవ
ర్ణ్యము కలుగుట, ఇట్టి గ్రహము అనగా లక్షణము మనుజుని
గుల్మరోగముచే జంపును ౧౨

యెవనికి స్వప్నమందు హృదయముపైని భయంకర
మగు ముళ్లతోగూడిన లత బుట్టునో వాని మృత్యువుకొరకు
కఠినమగు గుల్మరోగము సంభవించును ౧౩

యెవనికి శరీరమందు శస్త్రత్రృణాదులచే అల్పముగా
జీల్పబడి గంభీరమగు వ్రణముగా పరిణమించునో, యెవనికి
శరీరమందలి క్షతములనగా దెబ్బతగులుటచే గలిగినకురుపులు
రోపణమును బొందవో అట్టివానికి కుష్ఠురోగములతో మృత్యు
వుసంభవించును ౧౪

శరీరమంతయూ నేతిని బూసుకొని దిసమొలతో
జ్వాలాశూన్యమగు అగ్నిని హోమము జేయుచుండ తన
వక్షస్థలమందు పద్మములు బుట్టినట్లు స్వప్నమైనచో వాడు
కుష్ఠురోగముతో జచ్చును. ౧౫

స్నానము జేసి చందనాది పరిమళ ద్రవ్యముల బూసి
కొనిననూ యెవనిశరీరమందు ఈగలు వాలుచుండునో వానికి
ప్రమేహరోగము బుట్టి దానిచేతనే వాడు జచ్చును. ఈలక్ష
ణము యీస్థానమందలి రెండవయధ్యాయము కొనను జెప్పి
యు, ప్రమేహముచే మరణము గలుగునెడి విశేషజ్ఞానసం
పత్తికొరకిచట తిరుగా జెప్పబడినది. ఇందులో ప్రమేహ
పూర్వరూపములతో గూడా యీ లక్షణము గలిగినప్పుడె
ప్రమేహము సంభవించును; లేనిచో యేదో మరియొక వ్యా
ధిచే మృత్యువు సంభవించునని తెలియవలెను. ౧౬

స్వప్నమందు యెవడు చండాలురతో నానాప్రకారములగు తైలములను పానముచేయుచూ బంధింపబడునో వాడు ప్రమేహముచే మృతినొందును. ౧౭

మూ॥ ధ్యానాయాసౌ తథోద్వేగౌ మోహశ్చాస్థాన సంభవః।
అరతి ర్బలహానిశ్చ మృత్యు రున్మాదపూర్వకః 18
ఆహారద్వేషిణం పశ్యే ల్లుప్తచిత్తముదర్దితం । విద్యా
ద్ధీరో ముమూర్షుం తమున్మాదే నాతిపాతినా 19
క్రోధనం త్రాసబహుళం సకృత్ప్రహసితాననం। మూ
ర్ఛాపిపాసాబహుళం హన్త్యున్మాదః శరీరిణాం 20
నృత్యన్ రక్షోగణైః సార్ధం యస్స్వప్నేంభసి సీదతి।స ప్రా
ప్య భృశమున్మాదం యాతిలోకమతః పరం 21
అసత్తమః పశ్యతియః శృణోత్యప్యసతః స్వరాన్
బహూన్ బహువిధాన్ జాగ్రత్ సోఽపస్మారేణ
బధ్యతే 22
మత్తం నృత్యంతమావిధ్య ప్రేతో హరతి యంనరం
స్వప్నే హరతితం మృత్యు రపస్మారపురస్సరః 23
స్తభ్యేతే ప్రతిబుద్ధస్య హనూ మన్యే తథాక్షిణీ। యస్యతం
బహిరాయామో గృహీత్వా హన్త్యసంశయం 24
శష్కులీరప్యపూపాన్వై స్వప్నే ఖాదతి యోనరః
సచేత్తాదృక్ఛర్దయతి ప్రతిబుద్ధో నజీవతి 25

టీ॥ చింత, ఆయాసము, పీడ, నిర్నిమిత్తమైన మోహము దేనియందిష్టములేకుండుట, బలహీనత, యీలక్షణములు

గలవానికి ఉన్మాద పూర్వకముగా మరణము సంభవించును ౧౮

అన్నద్వేషము మనస్సు నశించుట, ఉదర్దరోగము గలుగుట ఇట్టి లక్షణములుగలవాడు భయంకరమగు ఉన్మాద రోగముచే చచ్చునని తెలియవలెను. ౧౯

అతికోపము, అతిభయము గలుగుట, యొకానొక సమయమున నవ్వుచుండుట, మూర్ఛ దృష్టి విశేషముగా నుండుట, యీ లక్షణములుగలమనుజుని ఉన్మాదముజంపును. ౨౦

యెవడు స్వప్నమున, రాక్షసగణములతోఁగూడ నాట్యమాడుచూ నీట మునుగునో లేక చచ్చునో అట్టివాడు ఉన్మాదరోగమునుబొంది మరణించును. ౨౧

అమంగళమగు చీకటిని యెవడు జాగ్రదవస్థలోజూచునో, యెవడు అమంగళకరములైనట్టిన్ని నానావిధములైనట్టి బహుధ్వనులను వినునో, వాడు అపస్మారముచే పీడింపబడును. ౨౨

స్వప్నమందు, ప్రేత, మదించినట్టిన్ని నాట్యమాడుచున్నట్టి యేమనుజుని తలక్రిందుగా జేసి తీసుకొనిపోవునో అట్టివానికి అపస్మారపూర్వకమగు మరణము సంభవించును. ౨౩

నిద్రలేచిన యేమనుజునకు హనువులు, మన్యలు, నేత్రములు, స్తంభించునో అట్టివాడు బహిరాయామమను వాతవ్యాధిచే మృతినొందును. ౨౪

స్వప్నమందు యేమనుజుడు చక్కిలములు, అప్పములు అనెడి పిండివంటలను భక్షించి మేలుకొనినపిమ్మట అట్టిపిండివంటలను తినినవాని వాంతివలె వాంతిజేసుకొనునో అట్టివాడు జీవిం

పజాలము. ఇట్టిసందర్భమున భద్రవ్యాధిచే వాడు మృతినొందు నని సుదర్శితుడు వివరించియున్నాడు. ౨౫

మూ. ఏతాని పూర్వరూపాణి యస్సమ్యగవబుధ్యతే । సపాపమనుబంధంచ ఫలంచజ్ఞాతుమర్హతి॥ 26॥
య ఇమాంశ్చాపరాన్ స్వప్నాన్ దారుణాన్ ఉపలక్షయేత్
వ్యాధితానాం వినాశాయ క్లేశాయమహతే౽పవా॥ 27

టీ॥ యీ చెప్పిన పూర్వరూపములను యెవడు లెస్సగా తెలుసుకొనునో వాడు పీటికనుబంధమగు వ్యాధికిన్ని పీటిఫల మగుమృత్యువునున్ను తెలుసుకొనసమర్థుడైయున్నాడు. ౨౬
యెవడు, యీ చెప్పబడినట్టిన్ని- ఇంకా చెప్పబడని ఇతర ములైనట్టిన్ని భయంకరములగు స్వప్నములను కనునో అట్టి వాడు రోగిఅయినచో మృత్యువునొందును, అరోగియైనచో గొప్పక్లేశమును పొందును. యీవిభాగము ముందు ఉపసంహారమందు "ఇత్యేతేదారుణాస్స్వప్నా" అనేటి శ్లోకముచే జెప్పబడెను. ౨౭.

మూ. యస్యోత్తమాంగే జాయంతే వంశగుల్మలతాదయః। వయాంసిచవిలీయంతే యస్యమూర్ధ్ని ఉయాచ్ఛయః 28
గృధ్రోలూకశ్వకాకాద్యైః స్వప్నేయః పరివార్యతే.
రక్షః ప్రేతపిశాచ స్త్రీచండాల ద్రవితాంధ్రకైః (పా॥ ద్రవిడాంధకైః; ద్రావిడాదకైః) 29.
వంశవేత్రలతాపాశ తృణకంటక సంకటే । ప్రసజ్జతి (పా. పరిముహ్యతి) హి యస్స్వప్నే యోగచాప్యపి ప్రపతత్యపి. 30

భూమౌ పాంశూపధానాయాం వల్మీకే వాథ భస్మని
శ్మశానాయతన శ్వభ్రే స్వప్నే యః ప్రవిశత్యపి 31

కలుషేంభసి పంకే వా కూపే వా తమసావృతే । స్వప్నే
మజ్జతి శీఘ్రేణ స్రోతసా హ్రియతే చ యః 32.

స్నేహపానం తథాభ్యంగః ప్రచ్ఛర్దనవిరేచనే । హిర
ణ్యలాభః కలహః స్వప్నే బంధపరాజయౌ. 33.

ఉపానద్యుగనాశశ్చ ప్రపాతః పాంశుచర్మణోః । హర్షః
స్వప్నే ప్రకుపితైః పితృభిశ్చావభర్త్సనం। 34.

దంతచంద్రార్కనక్షత్ర దేవతాదీపచక్షుషాం। పతనం
వా వినాశో వా స్వప్నే భేదో నగస్య వా. 35.

రక్తపుష్పంవనం భూమిం పాపకర్మాలయాంచితాం ।
గుహాంధకారసంబాధం స్వప్నే యః ప్రవిశత్యపి. 36.

రక్తమాలీ హసత్యుచ్చైర్దిగ్వాసా దక్షిణాందిశం।
దారుణామటవీం స్వప్నే కపియుక్తేన యాతి వా।। 37.

కాషాయిణామసౌమ్యానాం నగ్నానాం దండధారిణాం।
కృష్ణానాం రక్తనేత్రాణాం స్వప్నే నేచ్ఛంతి దర్శనం 38.

కృష్ణా పాపా నిరాచారా దీర్ఘకేశనఖస్తనీ । విరాగమా
ల్యవసనా స్వప్నే కాలనిశా మతా 39.

ఇత్యేతే దారుణాః స్వప్నా రోగీ యైర్యాతి పంచతాం। అరో
గస్సంశయం గత్వా కశ్చిదేవ ప్రముచ్యతే 40

టీ. స్వప్నమందు, శిరస్సున, వెదుళ్లు- పొదలు- లతాదులు- పుట్టుట, పక్షులువ్రాలుట, శిరస్సు ముండితమగుట. ౨౮. గద్దలు- గుడ్లగూబలు, కుక్కలు- కాకులు, రాక్షసులు

ప్రేతయు- పిశాచస్త్రీలు- చండాలులు- ద్రవిడ అంధక అనెడి మ్లేచ్ఛజాతివారలు- యీమొదలగు వారిచే స్వప్నమందు తానుచుట్టువారు కొనబడుట. ౨౯. స్వప్నమందు- వెదుళ్ళు- పేముడొంక- లతలు- త్రాడులు- గడ్డి- ముళ్లు- యీమొదలగు వాటిచే జీబుగానున్న ప్రదేశమున తాను చిక్కుకొని యుండుట లేక నడచుచూ పడిపోవుట ఇచట, పా॥ప్రసుహ్యాతి అనగా వంశలతాది సంకటమందు చిక్కుకొని యెటుబోవుటకూ మార్గము గానకుండుట అనిఅర్థము. 30. ధూళితోగూడిన భూమియందుగాని, పుట్టయందుగాని భస్మరాశిలోగాని, శ్మశానము- బుద్ధాలయము- భూబిలములు- వీటియందుగాని, ప్రవేశించుట. ౩౧. బురదనీటియందుగాని, బురదలోగాని, చీకటితోగూడినసూతిలోగాని మునుగుట, నీటిప్రవాహముచే గొట్టుకొనిపోవుట. 3౨

తైలపానముచేయుట, తలంటుకొనుట, వమనవిరేచనములుచేసికొనుట, బంగారము దొరుకుట, దెబ్బలాడుట, తానుఖైదీగా పట్టుబడుట, తనకుపరాజయము గలుగుట. 33

చెప్పులుజోడు నశించిపోవుట, ధూళి-తోళ్ళు లువిఆకాశము నుండి వర్షించుట విశేషసంతోషము, కోపించినపితృ దేవతలచే తానుభయపెట్టబడుట 3౪

దంతములు చంద్రుడు సూర్యుడు నక్షత్రములు దేవతలు దీపములు నేత్రములు ఇవిపడుటగాని నశించుటగాని పర్వతముబ్రద్దలగుట 3౫

యెర్రనిపుష్పములుగల అడవియందుగాని పాపకర్మలతోగూడిన

భూమియందుగాని సర్పములచేకట్టితోగూడిన గుహయందు గాని ప్రవేశించుట. ౩౬

రెండు పుష్పహారములు గలవాడై అట్టహాసము జేయుచూ దిగంబరుడై రౌద్రరూపుడై దక్షిణాముఖుడై భయంకరముగా అరచుచు బయలుదేరుట ౩౭

కాళస్త్రీ ... ప్రకృతిగలవారు దిగంబరులు దంష్ట్రారులు నల్లని ... కాంతిగలవారు యెర్రనిసేత్రములు గలవారు రాక్షసులు ... చూచుట యీమొదలగు స్వప్నములు మృత్యుసూచకములై యున్నవి ౩౮

నృత్యమైనట్టియు పాటలు పాడుచున్నట్టియు దుర్గాచారము గలిగినట్టియు పోషించుకొనిన తలవెంట్రుకలు గోళ్ళు స్తనములు గలిగినట్టియు వికారవర్ణముగల పూలు వస్త్రము గలిగినట్టి స్త్రీ స్వప్నమున గనబడినచో కాళరాత్రియే యని తెలియవలయును ౩౯

ఇట్టి భయంకర స్వప్నములు రోగులకు వచ్చిన యెడలవారు మృతినొందుదురు, రోగము లేనివారికివచ్చినచో వారు చావకున్న మహాసంకటమును పొంది బ్రతుకవచ్చును. మిగిలినవారు మృతినొందుదురని భావము. చెప్పుట "కశ్చిదేవప్రముచ్యతే" అని చెప్పుటచే రోగములేనివారి విషయములో యీ స్వప్నములు రిష్టములుకాజాలవు. ౪౦

—♦ స్వప్నమెట్లుకలుగునో దానిని జెప్పుచున్నాడు ♦—

మూ॥ మనోవహానాం పూర్ణత్వాత్ దోషైరతిబలైస్త్రిభిః
స్రోతసాందారుణాన్స్వప్నాన్ కాలెపశ్యతి దారుణాన్ 41

టీ॥ అతిబలిష్ఠములైనవాతాదిమూడుదోషములచేతమనోవహ స్రోతస్సులు పూరింపబడుటచే మిక్కిలిభయంకరములయినట్టిస్వప్నములు వాటికాలమందు గలుగుచున్నవి. మనోవహస్రోతస్సులు వేరుగాచెప్పబడకున్ననూ మనస్సునకు శరీరమాయతనమనిచెప్పుటచే సర్వశరీరస్రోతస్సులను మనోవహములుగా గ్రహించవలెను. విశేషముగా మనస్సుహృదయమునాశ్రయించినదగుటచే దాని నాశ్రయించియున్న దశవిధధమనులున్నూ మనోవహములనిజెప్పబడుచున్నవి, అనియిట్లుచక్రదత్తుడుజెప్పుచున్నాడు. త్రిభిః=త్రిభిరపి=మూడింటిచేతనున్నూ అనిఅర్థము. అందుచే ప్రత్యేక దోషములచేగూడ స్రోతఃపూరణమును తెలుసుకొనవలెను. ౪౧

— స్వప్నకాలములను జెప్పుచున్నాడు —

మూ॥ నాతిప్రసుప్తః పురుషః సఫలా నఫలానపి । ఇంద్రియేశేన మనసాస్వప్నాన్ పశ్యత్యనేకధా 42

టీ॥ పురుషుడు గాఢముగునిద్రలేని వాడయి యింద్రియములకు ప్రేరకమయిన మనస్సుతోసఫలనిష్ఫలాది భేదములచే అనేకవిధములగు స్వప్నములను జూచుచున్నాడు ౪౨

— స్వప్నప్రకారములను జెప్పుచున్నాడు —

మూ. ఇష్టంశ్రుతానుభూతంచప్రార్థితం కల్పితంతథా।భావికం దోషజంచైవ స్వప్నంసప్తవిధం విదుః 43

టీ॥ జాగ్రదవస్థలో కండ్లతో చూడబడినది, చెవులతో వినబడినది, ఇతరేంద్రియములచే ననుభవింపబడినది, కోరబడినది మనస్సుచే యూహింపబడినది ఇట్టి పంచవిధవిషయములచే స్వప్నములైదువిధములు. ఇవిగాక, భావిభాగ్యసూచకము, ఉల్బణవాతాది దోషజము, అని మరిరెండువిధములుంగలవు. గాన మొత్తము యేడువిధములు. ౪౩

—• స్వప్నఫలాఫలములను జెప్పుచున్నారు. • —

మూ. తత్రపంచవిధం పూర్వమఫలం భిషగాదిశేత్। దివా
స్వప్నమతి హ్రస్వమతి దీర్ఘంతథైవచ 44
దృష్టః ప్రథమరాత్రేయః స్వప్నస్సోఽల్పఫలోభవేత్
నస్వపేద్యః పునర్దృష్ట్వా ససద్యస్స్యాన్మహాఫలః 45
అకల్యాణమపిస్వప్నం దృష్ట్వాతత్రైవయఃపునః। పశ్యే
త్సౌమ్యం శుభాకారం తస్యవిద్యాచ్ఛుభం ఫలం 46

టీ॥ ఆ యేడువిధములగు స్వప్నములలో మొదటి అయిదువిధములగు స్వప్నములు నిష్ఫలములని వైద్యుడు చెప్పవలెను. పరిశేషన్యాయముచే మిగిలిన రెండువిధములగు స్వప్నములు సఫలములని యెఱుంగవలెను. పగటికాలమందలి స్వప్నము అత్యల్పస్వప్నము, అతిదీర్ఘస్వప్నము ॥౨౨॥ రాత్రియొక్క ప్రథమయామమందలిస్వప్నము- ఇట్టిస్వప్నములు అల్పఫలములుగలవిగానుండును. స్వప్నమువచ్చి తెలివివచ్చినపిదప తిరుగానిద్రపోక యుండినచో అనగా తెల్లవారుఝామున స్వప్నమువచ్చిన

చోలట్టిస్వప్నము మహాఫలమునిచ్చును॥౭౫॥ అమంగళకరమగు
స్వప్నము వచ్చినను తిరుగా ఆరాత్రియందే శుభకరమగు
స్వప్నము వచ్చినచో మంచిఫలమే కలుగును. యీ అధ్యాయ
మున నేరోగములకు స్వప్నరూప రిష్టములు పుట్టనో అవే
చెప్పబడినవి. అందుచే గ్రహణ్యాదులకుస్వప్నరూపరిష్టము లేదేమ
నియనుగకూడదు. గ్రహణ్యాదులకు స్వప్నరూపరిష్టము లేదు.
గనుక చెప్పలేదు. ౭౬

—• ఈ పూర్వరూపీ యాధ్యాయజ్ఞాన
ఫలమును జెప్పుచున్నాడు. •—

మూ॥ పూర్వరూపాణ్యథస్వప్నా న్యఇమాన్ వేత్తిదారు
ణాన నసమోహాద సాధ్యేషుకర్మాణ్యా రభతేభిషక్ 47
ఇత్యగ్నివేశకృతే తంత్రేచరకప్రతి సంస్కృతే
ఇంద్రియస్థానె పూర్వరూపీయేంద్ర .
యంనామపంచమోధ్యాయః.

టీ॥ ఈ అధ్యాయమునందు చెప్పబడిన పూర్వరూప
ములనన్నా దారుణమగు యీస్వప్నములనన్నా వేవై
ద్యుడు తెలుసుకోననో ఆట్టివాడు యజ్ఞానవశముచే అసాధ్య
వ్యాధులయందు చికిత్సనారంభించును. ౭౭

ఇట్లు "వైద్యవల్లభ" రాణీ వెంకటాచలపతి
ప్రసాదశాస్త్రికృతమగుసుమమ
యనెడిచరకీయేంద్రియస్థాన
పంచమయాధ్యాయాంధ్ర
టీక ముగిసెను.

# ఇంద్రియస్థానము.

## షష్ఠాధ్యాయము.

సూ॥ అథాతఃకతమానిశరీరీయమింద్రియంవ్యాఖ్యాస్యామః 1
ఇతిహస్మాహభగవానాత్రేయః 2
కతమానిశరీరాణి వ్యాధిమంతిమహామునే। యాని వైద్యః
పరిహరేత్ యేషు కర్మనసిధ్యతి 3
ఇత్యాత్రేయోఽగ్నివేశేన ప్రశ్నంపృష్టస్సుదుర్వచం।
ఆచచక్షేయథాతస్మైభగవాంస్తంని బోధత 4
యస్యవై భాషమాణస్య రుజత్యూర్ధ్వమురో భృశం
అన్నం చచ్యవతేభుక్తంస్థితంచాపినజీర్యతి ॥5॥
బలంచహీయతే యస్యతృష్ణాచాభిప్రవర్ధతే। జాయతే
హృదిశూలంచతం భిషక్పరివర్జయేత్ ॥6

టీ॥ పూర్వరూపీయానంతరము, పుట్టబోయెడి వ్యాధినాశ్రయించిన రిష్టములను బోధించెడి కతమానిశరీరీయమనెడి అధ్యాయమును వ్యాఖ్యానము జేయుచున్నారము ||౧|| "ఇతిహస్మేతి ఆగమశుద్ధివాక్యము||౨|| ఓమహామునీ! యేశరీరములను వైద్యుడు విడుచునో, యేశరీరములయందుచికిత్ససిద్ధించదో, అట్టికష్టతమ వ్యాధులుగల యెటువంటిశరీరములు వ్యాధిమంతములని జెప్పబడుచున్నవి? అనగా ప్రాణహారకవ్యాధులుగల శరీరములెటువంటివి? అనిభావము||3|| ఈతీరునపూజ్యుడగు ఆత్రేయుడు అగ్నివేశునిచే కష్టతరమగు ప్రశ్ననుగూర్చిఅడుగబడినవాడై

వాని కాత్రేయుడెట్లు చెప్పెనో దానిని (చెప్పుచున్నాను) తెలుసుకొనుడు॥౪॥ ఎవనికి, మాట్లాడునప్పుడు వక్షస్థలమున కూర్ధ్వభాగమత్యంతమూ పీడింపబడునో, తిన్న అన్నము అదే రూపముగా మలమార్గమునబోవునో, లేక గర్భమందున్ననూ జీర్ణముకాకుండునో॥౫॥ బలము దినదినమూ నశించుచూవచ్చి పెరుగుచుండునో, హృదయమందు శూలగూడజనించునో అట్టిరోగిని వైద్యుడు విడువవలెను. కతమానిశరీరాణ్యాధికృత్యే కృత్వ= కతమానిశరీరీయుం; అనిశబ్దనిష్పత్తి నిరూపింపబడినది. యీఅధ్యాయమందు చెప్పబడిన అసాధ్యవ్యాధులకు మరణబోధకమగు అరిష్టముతో తుల్యముగా మరణమునుబోధించు ధర్మముంపుటచే కలిగిన సాధర్మ్యమును బట్టి అట్టి వ్యాధులను యీఅరిష్ట బోధక ప్రకరణములో జెప్పుచున్నాడు (అని,*వ్యాధులను యీఅరిష్టప్రకరణములో చెప్పుటకు, వ్యాఖ్యాతయగు చక్రదత్తుడు హేతువునుజూపుచున్నాడు) లేకయీఅసాధ్యవ్యాధులు మరణమునకు పూర్వరూపములుగానున్నవి గాన రిష్టరూపములే అని చెప్పిననూ వీటి నీప్రకరణమున జెప్పుట దోషము కాదు. అందుచే యీఅధ్యాయమున జెప్పబడిన వ్యాధులకు అరిష్టత్వము మే మంగీకరించుచున్నాము॥౬॥

—* అరిష్టసాధర్మ్యముగలహిక్కాది వ్యాధులను నిరూపించుచున్నాడు.*—

మూ॥ హిక్కాగంభీరజా యస్య శోణితంచాతిసార్యతే। నత
స్మై భేషజందద్యాత్ స్మరన్నాత్రేయశాసనం 7

అనాహశ్చాతిసారశ్చ యమేతౌ దుర్బలం నరం। వ్యాధి
తం విశతో రోగౌ దుర్లభం తస్య జీవితం 8
అనాహశ్చైవతృష్ణా చ యమేతౌ దుర్బలం నరం। విశ
తో విజహాత్యేనం ప్రాణా నాతి చిరాన్నరం 9
జ్వరః పౌర్వాహ్ణికో యస్య శుష్కకాసశ్చ దారుణః। బల
మాంసవిహీనస్య యథా ప్రేతస్తథైవ సః 10

టీ॥ యెవనికి గంభీరమగు నాభిమొదలగు ప్రదేశములయందు ఎక్కిళ్లుబుట్టి రక్తాతిసారముగూడగలుగునో అట్టివానికి ఆత్రేయశాసనమును స్మరించుకుని ఔషధమీయరాదు, అనగా వాడు మరణించునని భావము. గంభీరజా = గంభీరమగు నాభ్యాదులయందు బుట్టిన అని అర్థము చెప్పవలెను. అట్లుగాక గంభీరహిక్కయన్నిజెప్పినచో ఆగంభీరహిక్కయనెడి వ్యాధియె అసాధ్యమని వర్ణింపబడుటచే "శోణితంచాతిసార్యతే" అనెడి విశేషణము నిరర్థకమగును. 2॥ రోగముచే బలహీనుడగుయే మనుజునకు ఆనాహమున్నూ అతిసారము అనగా రక్తాతిసారమున్నూ విశేషముగా సంభవించునో వానికిజీవితము దుర్లభము అనగా వాడు మృతినొందునని భావము ఆనాహ, అతిసార, అను నామశ్రవణ మాత్రముననే ఆయ్యావిరోగములని తెలియుచుండగా "రోగౌ" అనివిశేషణమును జెప్పుటచే అయ్యావి విశేషరుజాకరములుగా నుండవలయుని సూచింపబడుచున్నవి. ఇచట దుర్లభశబ్దమునకు అలభ్యమనిఅర్థము. ఉక్తంచ "సర్వథాలభ్యం దుర్లభం" ఇతి. కొందరు, "దుర్లభం" అని చెప్పుటచే రిష్టము మరణవిషయములో అనియతముగానుండును అనగా రిష్టము.

తెప్పక మృత్యువును గల్గించునది కాదని చెప్పుచున్నారు. ఇదే తీరున "సంశయప్రాప్తమాత్రేయో జీవితం తస్యమన్యతే" ఇత్యాది వాక్యములకుగూడ వ్యాఖ్యానము జేయుచున్నారు. అనియతరిష్టతనుగూర్చి మేము పుష్పితకాధ్యాయ చతుశ్శ్లోక వ్యాఖ్యానములో స్వారస్య పూర్వకముగా జెప్పియే యుంటిమి. "సంశయప్రాప్తమాత్రేయో జీవితం తస్యమన్యతే" అనుదాని కర్థమును యస్యశ్యావనిమిత్తీయాధ్యాయమందు ౧౫ వశ్లోకమున జెప్పనై యుంటిమి ॥౯॥ ఆనాహమున్నా, దప్పియున్నా, దుర్బలుడగు యేమనుజునకు సంభవించునో అట్టివాడు త్వరలోనే మృతినొందును ॥౯॥ శరీరమందుబలమున్నా మాంసమున్నా క్షీణించిన యేమనుజునకు పూర్వాహ్ణమందు అనగా దినపూర్వకాలమందు జ్వరమువచ్చుచూ భయంకరమగు శుష్కకాస అనగా కఫశూన్యముగుదగ్గు (పొడిదగ్గు) బుట్టునో వాడుప్రేతతుల్యుడు. అట్టివాడు మృతినొందుననిభావము ॥౧౦॥

—*మూత్రపురీషములు-శోఫ వీటిసంబంధమగు రిష్టమును జెప్పుచున్నారు.*—

మూ॥ యస్యమూత్రం పురీషం చ గ్రథితం సంప్రవర్తతే। పరూ
షస్నో జఠరిణః శ్వసనో నసజీవతి 11
శ్వయథుర్యస్యకుక్షిస్థో హస్తపాదం విసర్పతి। జ్ఞాతిసంఘం
ససంక్లేశ్య తేనరోగేణహన్యతే 12

టీ॥ మూత్రము చిక్కబడుట, పురీషము ఉండ ఉండలు

గా వెడలుట, శ్వాసవాయువు అతికష్టముగా వెడలుచుండుట, శరీరమునందు వేడిమితగ్గిపోవుట, ఇట్టిలక్షణములుగల జఠరరోగి బ్రతుకనేరడు॥౧౧॥ కుక్షియందువాపుపుట్టి కాళ్లకు చేతులకు వ్యాపించినచో అట్టిరోగి, బ్రతుకునేమోయని ఆసచే చికిత్సలు జేయుటలో బంధువులకు విశేషముగా శ్రమనుగలిగించునేగాని తుదకు బ్రతుకనేరడు. అనగా రోగముచే కొంతకాలమువరకూ బాధింపబడి రోగిచచ్చునేగాని రోగముమాత్రము చికిత్సించుటకు సాధ్యముకాదని భావము॥౧౨॥

—*శోఫ-జ్వరము- మొదలగువాటిని సంబంధించిన రిష్టమును జెప్పుచున్నాడు.*—

మూ॥ శ్వయథుర్యస్య పాదస్థః తథా స్రస్తేచపిండికే। సీదతశ్చాప్యుభే జంఘే తం భిషక్ పరివర్జయేత్ 13
శూనహస్తం శూనపాదం శూనగుహ్యోదరం నరం।
హీనవర్ణబలాహార మౌషధైర్నోపపాదయేత్ 14
ఉరోయుక్తో బహుశ్లేష్మా నీలః పీతస్సలోహితః । సతతం
చ్యవతే యస్య దూరాత్తం పరివర్జయేత్ 15
హృష్టరోమా సాంద్రమూత్రః శూనః కాసజ్వరార్దితః
క్షీణమాంసోనరో దూరాత్ వర్జ్యో వైద్యేనజానతా 16
త్రియః ప్రకుపితాయస్య దోషాఃకష్టాభిలక్షితాః
కృశస్యబలహీనస్య నాస్తితస్య చికిత్సితం 17
జ్వరాతిసారౌ శోఫాంతే శ్వయథుర్వా తయోః క్షయే
దుర్బలస్య విశేషేణ నరస్యాంతాయ కల్పతే 18

పాండు రశ్చక్రశ్లో॥ త్వర్ధంత్ర్పష్టయాభిపరిప్లుతః। డంబరీ
కుపితోచ్ఛ్వాసః ప్రత్యాఖ్యేయో విజానతా 19

టీ. పాదములయందువాపు, పిక్కలుజారి నట్లుండుట కణతలు రెండున్నూ విశేషపీడతో కూడియుండుట, యిట్టిలక్షణములుగలరోగిని వైద్యుడువిడువవలెను. ౧౩. కాళ్ళు-చేతులు-గుహ్యము-పొట్ట-పిటియందువాపు జనించుట, బలము-శరీరకాంతి-ఆహారము-క్షవితగ్గిపోవుట యీలక్షణములు గలరోగికి ఔషధమివ్వంజనదు. ౧౪. ఉరస్సునలనగా లక్షణయాశ్వాసకోశములలో విశేషముగా శ్లేష్మముచేరుటచే వ్యాధిసంభవించి ఆశ్లేష్మము నీలవర్ణముగాగాని లోహితవర్ణముగాగాని పీతవర్ణముగాగాని యెల్లప్పుడూ వెడలుచుండినయారోగినిదూరముగా విడువవలయును. ౧౫

రోమాంచము గలుగుట, మూత్రముచిక్కబడుట, శరీరముశోషపుట్టుట దగ్గు- జ్వరము-యివికలుగుట, శరీరమందుమాంసముక్షీణించుట, యీలక్షణములు గలరోగిని వైద్యుడు దూరముగా విడువవలయును. ౧౬. యెవనిశరీరమందు వాతాదిదోషములున్నూడున్నూ ప్రకోపించి అసాధ్యములుగానుండునో కృశత్వము-బలహీనత-గలయట్టిరోగికి చికిత్సయేలేదు. యిచట "కష్టాభిలక్షితాః"అనుచోట"కోష్ఠాభిలక్షితాః" అనిపాఠాంతరముగలదు. ౧౭. విశేషముగాదుర్బలుండగు మనుజునకు శోఫగలిగి అదిశమించు సమయమున జ్వరము - అతిసారము-యివిముందుజనించి అవిశమించునప్పయమున శోఫకలిగిననూమృత్యువుతప్పక సంభవించును ౧౮. పాలిపోవుట, మిక్కిలికృశించుట,

వృత్తప్పి సంభవించుట ౧౮. పాలిపోవుట, మిక్కిలి కృశించుట, విశేషముగా దప్పి కలుగుట, డంబరిగానుండుట [డంబరీ=రెప్ప పాటు లేకుండా చూచువాడు లేక తొట్రుపాటుతో గూడిన వాడు) ప్రకోపించిన శ్వాస కలుగుట, యీ లక్షణములు గలవానిని వైద్యుడు విడువవలయును. ౧౯

—♦ హనుగ్రహాది రూప రిష్టమును జెప్పుచున్నాడు ♦—

మూ॥ హనుమన్యాగ్రహ స్తృష్ణాబలహ్రాసో౽తిమాత్రయా
ప్రాణాశ్చోరసి వర్తంతే యస్య తం పరివర్జయేత్ 20

టీ॥ హనుగ్రహము, మన్యాస్తంభము, దప్పి మిక్కుటముగు బలహీనత, ప్రాణము లురోగతములగుట, అనగా కంఠగతములగుటకు సమీపించుట, యీలక్షణములేరోగికుండునో వానిని విడువవలయును

"ప్రాణాశ్చోరసి వర్తంతే" అనగా వాయువులు ప్రకోపించి ఉరోభాగమందు సంచరించుచున్నవి, అని చెప్పవలెను. అట్లుగాక ప్రాణశబ్దమునకు జీవితమని అర్థము చెప్పినచో ఉరోగతజీవితము గలవాడు, మృతుడేయగుచుగాన అందుచే ఆసమయమున రిష్టలక్షణము చే అసాధ్యమని యెఱింగి రోగిని పరిత్యజించెడి జ్ఞానము వైద్యునకు లేనట్లు స్పష్టమగును. గనుక ప్రాణశబ్దమునకు వాయువులని అర్థము చెప్పవలెను. (అట్లు చెప్పుటలో పైన వివరించిన జ్ఞానము లేదనెడి అపయశస్సు కలుగ నేరదు అని భావము.) అని యిట్లు కొందరు చెప్పుచున్నారు. మేమన్నచో:—సద్యఃకాలమరణమును గలిగించెడి రిష్టము వలెనే ఇయ్యది అనగా ప్రాణశబ్దమునకు జీవితమని యర్థ

ము చెప్పినపక్షములో జీవితముఉరోగతమైనదనెడి లక్షణము అత్యాసన్నమృత్యువును బోధించగలదని చెప్పుచున్నారము (అనిచక్రదత్తుడు) ౨౦

—• గ్లాన్యాదిరూపరిష్టమును జెప్పుచున్నాడు. •—

మూ॥ తాంమ్యత్యాయ చ్ఛతెశర్మ నకించిదపి విందతి। క్షీణమాం
సబలాహారో ముమూర్షురచిరాన్నరః 21
విరుద్ధయోనయో యస్యవిరుద్ధోపక్రమాభృశం।వర్ధంతె
దారుణారోగా క్షిప్రంక్షిప్రం సహాన్యతె 22
బలంవిజ్ఞానమారోగ్యం గ్రహణీ మాంసశోణితం। ఏతా
నియస్యక్షీయంతె క్షిప్రం క్షిప్రం సహాన్యతె 23
ఆరోగ్యంహీయతె యస్యపరిక్రియాః పరిహీయమానె। సహాసా
సహా సాతిస్యమృత్యుర్హరతి జీవితం 24
ఇత్యేతాని శరీరాణివ్యాధిమంతి వివర్జయేత్।నహ్యేషుధీ
రాఃపశ్యంతి సిద్ధిం కాంచి దుపక్రమాత్ ॥ఇతి॥ 25
ఇత్యగ్నివేశకృతేతంత్రె చరకప్రతిసంస్కృతె। ఇంద్రి
యస్థానె కతమానిశరీరేంద్రియంనామ
షష్ఠోధ్యాయః

టీ॥ గ్లానినిబొందుట, అంగవిక్షేపములనుజేయుట, సుఖమును స్వల్పముగానైననూపొందకుండుట, మాంసము- బలము ఆహారము- యివిక్షీణించుట యీలక్షణములుగలవాడు త్వరలోనశించును ।౨౧। పరస్పరవిరుద్ధ కారణములుగలిగినట్టిన్ని (అంతమాత్రమున రోగములు దారుణములు కానేరవు, యేమన.__

రోగకారణములయొక్క పరస్పరవిరోధము స్వల్పమగుట చేగాని ఏకదేశస్థితమగుటచేగాని అవిరుద్ధోపక్రమములు అనగా విరోధములేని చికిత్సలుగలవి కావచ్చును, అప్పుడవి సుసాధ్యములగును గాన అట్టి ధర్మమును వారించుటకై "విరుద్ధోపక్రమాభృశం" అని వెంటనే చెప్పబడినది. యీవిశేషణము చే రోగముల అసాధ్యతబోధింప బడుచున్నది) అత్యంతమున్నూ పరస్పరవిరుద్ధములగు చికిత్సాప్రణాళికలు గలిగినట్టిన్నీ, భయంకరములగునట్టి రోగములు యెవనికి వృద్ధినొందునో వాడు శీఘ్రముగా మృతినొందును ।౨౨। బలమువిజ్ఞానముఆరోగ్యము గ్రహణీకల (లక్షణచే యీకలయొక్కశక్తి) మాంసము-రక్తము-ఇవియెవనికి క్షీణించునో వాడు అతిత్వరలో మృతినొందును. ।౨౩। యెవని ఆరోగ్యము క్షీణించునో (యిచట "ఆరోగ్యంహీయతే" అనుపదముచే, యీఅధ్యాయోక్తరోగములచే ఆరోగ్యముక్షీణించుట, ప్రసక్తమయినదియేగాన వీటికిభిన్నములగు రోగములచే ఆరోగ్యముక్షీణించుట యెద్దికలదో అదియే గ్రహింప బడినది.) స్వభావము-సుశీలత-యీ మొదలగుప్రకృతి లేకజన్మతోకూడాయున్న శ్లేష్మాదిప్రకృత్యంత ర్గతమగుప్రకృతి యెవనికి క్షీణించునో అట్టివాడుఅతిత్వరలో మృతినొందును ।౨౪। వ్యాధియుక్తములగు యిట్టిశరీరములను విడువవలయును. యీశరీరములయందు యెట్టిచికిత్సను జేసినను యేవిధమైన సిద్ధియూ గలుగనేరదు. "ఇతి" అనెడిపదము. అధ్యాయసమాప్తి బోధకము. ౨౫

ఇట్లు "వైద్యవల్లభ" రాణీ వెంకటాచలపతి ప్రసాదశాస్త్రికృతమగు "సుషమ" యనెడి చరకేంద్రియస్థాన షష్ఠాధ్యాయాంధ్రటీక ముగిసెను.

# ఇంద్రియస్థానము.

## సప్తమాధ్యాయము.

మూ॥ పన్నరూపీయ మింద్రియం వ్యాఖ్యాస్యామః 1
ఇతిహస్మాహభగవా నాత్రేయః 2

టీ॥ వ్యాధి నిరూపణానంతరము వేదనోపద్రవములు సత్వస్వప్నములు "శూలాటోపాంత్రకూజశ్చ" ఇత్యాది గ్రంథము చేపంచమాధ్యాయమున చెప్పబడినవగుటచే క్రమప్రాప్తమైన ఛాయాప్రతి చ్ఛాయాస్వరూపదిష్టమును బోధించెడి పన్నరూపీయ మనెడి యధ్యాయమును వ్యాఖ్యానము జేయుచున్నారము. పన్నరూపము నుద్దేశించి చెప్పబడిన అధ్యాయమగుటచే దీనికి పన్నరూపీయమని పేరుకలిగెను.|౧|ఇతిహస్మేం వాక్యము ఆగమశుద్ధిబోధకము||౨||

—* ప్రతిచ్ఛాయా వికృతిని అనగా ప్రతిబింబ వికృతిని చెప్పుచున్నాడు.*—

మూ॥ దృష్ట్వాంయస్య విజానీయాత్ పన్నరూపాంతుమాణి
కాం| ప్రతిచ్ఛాయామయీమక్ష్ణోర్నైనమిచ్ఛేచ్చికిత్సితుం 3

టీ॥ నేత్రమండలినల్లగ్రుడ్డుమధ్యనున్న మసూరదళాకృతిగల

భాగమునకులింగమని పేరు. ఆలింగమందు యెదుటనున్న పదార్థము ప్రతిబింబించును. అట్టిప్రతిబింబమునకు సంస్కృతమున కుమారికయనియు ఆంధ్రమున కనపాపయనియును అందురు. ఇతరునినేత్రములయందు యేరోగికిఅట్టికనుపాప కనుపించదో లేక యేరోగినేత్రములయందు అట్టికనుపాప యితరులకు కానరాదో అట్టిరోగికి చికిత్సచేయనిచ్చయింపరాదు, అనగా అట్టిరోగిమృతినొందునని భావము॥

పన్నరూపాం= నష్టరూపము గలిగినట్టి, కుమారికాం= పురుషాంతర నేత్రగతముగుకనుపాపను లేకరోగినేత్రగతముగుకనుపాపను, యదుక్తంహారీతే:— "అదర్శనమసంభూతేనేత్రే నష్టకుమారికే" ఇతి. (అదర్శనమనగా రోగికి యితరునినేత్రములయందు కనుపాపలు కనబడకుండుట; రోగినేత్రములు పిండీభూతములై వాటియందు కనుపాపలు కనబడకుండుట)॥3॥

—*యింకొక ప్రతిచ్ఛాయావికృతిని జెప్పుచున్నాడు.*—

మూ॥ జ్యోత్స్నాయామాతపేదీపే సలిలాదర్శయోరపి। అంగేషు వికృతాయస్య ఛాయా ప్రేతస్తథైవసః 4

టీ॥ వెన్నెల- యెండ- దీపపుకాంతి- నీరు- అద్దము- వీటియందు యెవనియొక్క ప్రతిబింబము అంగవికృతిగలదిగానుండునో వాడుప్రేతతుల్యుడు. యిచట "అంగేషు" అనుపదమునందలిసప్తమికి అధికరణార్థము, అందుచే వ్యస్తసమస్తాంగవికృతచ్ఛాయ గ్రహించబడినది. కొందరీసప్తమికి విభక్తివిపరి

ణామువల్ల పృష్ట్యర్థమును జెప్పుచున్నారు ||౪||

—*ప్రతిచ్ఛాయావికృతిభేదముల జెప్పుచున్నారు.*—

మూ॥ ఛిన్నాభిన్నాఽఽకులాచ్ఛాయా హీనా వాప్యధికాపి వా
నష్టా తన్వీ ద్విధాచ్ఛిన్నాఽవికృతా విశిరాశ్చ యా 5
ఏతాశ్చాన్యాశ్చ యాః కాశ్చిత్ ప్రతిచ్ఛాయా విగర్హితాః
సర్వా ముమూర్షతాం జ్ఞేయా న చేల్లక్ష్యనిమిత్తజాః 6

టీ॥ తెగినట్లుగాని, బద్దలైనట్లుగాని, నిరూపించుటకు శక్యముకానిస్థితిలో యున్నట్లుగాని, అల్పముగాగాని, పెద్దదిగా గాని శూన్యముగాగాని, సూక్ష్మముగాగాని, రెండు చీలికలు చేయబడినట్లుగాని, అవికృతముగా అనగా వికృతరూపము ననుసరించినదిగాగాని (తత్సాదృశ్య మభావశ్చ తదన్యత్వం తదల్పతా। అప్రాశస్త్యం విరోధశ్చ నఞర్థాష్షట్ప్రకీర్తితాః॥ అను వచనముచే ఇచట "అవికృత" అను పదమందలి నఞ్ సాదృశ్యార్థకము) శిరస్సులేనట్లుగాని ॥౫॥ కనబడెడి ప్రతిబింబములున్నా, ఇట్టి నింద్యములగు ఇతర ప్రతిబింబములున్నా, చావ సిద్ధముగానున్నవారికి నిర్నిమిత్తముగా సంభవించును. నిమిత్తపూర్వకముగా సంభవించినచో రిష్టము కాజాలదని భావము. అరిష్టాధికారమందు నిర్నిమిత్తముగా బుట్టెడి వికారమే రిష్టమగునని చెప్పబడియేయున్నది. అయినను స్పష్టముకొరకు తిరుగా "నచేల్లక్ష్య నిమిత్తజాః" అని చెప్పబడినది ||౬||

—* సామాన్యమగు ఛాయాస్వరూపమును అందువల్ల గలి గెడి రిష్టమును జెప్పుచున్నాడు—*

మూ॥ సంస్థానేన ప్రమాణేన వర్ణేన ప్రభయాతథా। ఛాయా వివర్తతే యస్య స్వస్థో౽పి ప్రేత ఏవసః 7

టీ॥ యెవనియొక్క ఛాయా ప్రతిచ్ఛాయలు ఆకృతి చేతనున్నూ పరిమాణముచేతనున్నూ మార్పునొందునో యెవని యొక్క ఛాయ, వర్ణముచేతనున్నూ కాంతిచేతనున్నూ మార్పునొందునో అట్టివాడు స్వస్థుడైననూ మృతినొందును. అనగా అరిష్టమితికాలములో మృతినొందునని భావము. యిది ప్రతిచ్ఛాయకు గూడ వర్తించెడి సూత్రము. అందులో సంస్థాన ప్రమాణములచే ఛాయా ప్రతిచ్ఛాయలయొక్క స్వరూప మున్నూ; వర్ణప్రభలచే ఛాయాస్వరూపమున్నూ జెప్పబడినది. ఇచట ఛాయయనగా జెప్పబోయెడి పంచమహాభూతచ్ఛాయలని గ్రహించవలెను ॥౭॥

—*సంస్థానప్రమాణముల స్వరూపమున్నూ, ఛాయా ప్రతి చ్ఛాయల భేదమున్నూ జెప్పుచున్నాడు*—

మూ॥ సంస్థానమాకృతిర్జ్ఞేయా సుషమా విషమాచసా। మధ్య మల్పం మహచ్చోక్తం ప్రమాణం త్రివిధంనృణాం. 8
ప్రతిప్రమాణ సంస్థానా జలాదర్శాతపాదిషు। ఛాయా యాసా ప్రతిచ్ఛాయాఛాయా వర్ణప్రభాశ్రయా 9

టీ॥సంస్థానమనగా ఆకృతియని యెఱుంగవలెను. అది సమమైనదనిన్ని విషమమైనదనిన్ని రెండువిధములు. మనుజుల ప్రమాణము అనగాపరిమాణము మధ్యమము-అల్పము, అధికము- అని మూడువిధములు ।౮। నీరు-అద్దము- యెండ-యీ మొదలగువాటియందు, పరిమాణసంస్థానములతో తుల్యముగానున్న ఛాయకే ప్రతిచ్ఛాయయనిపేరు అనగా ప్రతిబింబము. ఛాయయనగా వర్ణము (రంగు)ప్రభ(కాంతి)అనువాటి నాశ్రయించి యుండునది. ఇది పంచభూతాత్మకమై అయిదు విధములుగానుండును ॥ ॥

—* "ఖాదీనాం" ఇత్యాది నాలుగుశ్లోకములచే ఛాయను విభజించుచున్నాడు*—

మూ॥ ఖాదీనాం పంచపంచానాం ఛాయావివిధలక్షణాః। నాభ
సీ నిర్మలానీలా సస్నేహా సప్రభేవచ 10
రూక్షాశ్యావారుణా యాతు వాయవీ సా హతప్రభా।
విశుద్ధరక్తా త్వాగ్నేయీ దీప్తా భాదర్శనప్రియా 11
శుద్ధవైదూర్యవిమలా సుస్నిగ్ధాచాంభసీమతా। స్థిరా
స్నిగ్ధా ఘనా శ్లక్ష్ణా శ్యామా శ్వేతా చపార్థివీ 12
వాయవీ గర్హితా త్వాసాంచతస్రః స్యుస్సుఖోదయాః।
వాయవీతు వినాశాయ క్లేశాయమహతేఽపివా 13

టీ॥ఆకాశాది పంచమహాభూతములకు వివిధలక్షణములుగలఛాయలు పంచవిధములుగానున్నవి. అందు, ఆకాశసంబం

ధమగుఛాయ, నిర్మలముగను- నీలవర్ణముగలదిగను- స్నేహయుక్తముగను-ప్రకాశించుచున్నదీపితనుయుండును ||౧౦|| వాయుసంబంధమగుఛాయ, స్నేహశూన్యముగను- శ్యావారుణవర్ణములుగలదిగను-ప్రకాశశూన్యముగనుయుండును. అగ్నిసంబంధమగుఛాయ, కేవలరక్తవర్ణముగలదిగను- మంచిప్రకాశముగలదిగను- చూచుటకింపైనదిగనుయుండును ||౧౧|| జలసంబంధమగుఛాయ, నిర్మలమగువైడూర్యమణితో తుల్యమగువర్ణముగలదిగను- నైగనిగ్యముగలదిగనుయుండును. పృథ్వీసంబంధమగుఛాయ, స్థైర్యము- నైగనిగ్యము- చిక్కనైనము- మూర్దవము- యీలక్షణములుగలదిగను, శ్యామవర్ణము అనగా నల్లకలువరంగు- తెలుపురంగు యీవర్ణములుగలదిగనుయుండును ||౧౨|| యీఐదింటిలో వాయుసంబంధమగుఛాయ నింద్యమైనది అనగా తరుచుకిష్టజనకమగుచుండును. మిగిలిన నాలుగుఛాయలు సుఖజనకములుగానుండును. వాయువియచ్ఛాయ, అకాత్తుగాబుట్టినచో నాశమునున్నూ, జన్మతోకూడాబుట్టినచో గొప్పక్లేశమునున్నూ గలిగించును ||౧౩||

—*ఇంతవరకు ఛాయాశ్రయమగు వర్ణభేదమును చెప్పి ప్రభాభేదములను వాటియిష్టములను జెప్పుచున్నారు*—

మూ|| స్యాత్తైజసీ ప్రభా సర్వా సాతు సప్తవిధా స్మృతా| రక్తా
పీతాసితా శ్యావా హరితా పాండురాఽసితా 14
తాసాం యాః స్యుర్వికాసిన్యః స్నిగ్ధాశ్చ విపులాశ్చ యాః
తాశ్శుభా, రూక్షమలినాస్సంక్షిప్తాశ్చాశుభోదయాః 15

టీ॥ అగ్నివిధములగు కాంతియూ అగ్నిసంబంధమైనదిగా యుండును. అది, ఎరుపు- పసుపు- తెలుపు- శ్యావవర్ణము- ఆకుపచ్చరంగు- పాండురవర్ణము- నలుపురంగు- అనెడి యేడు విధములుగలదిగానున్నది॥ ౧౪॥ వాటిలో, వికాసము- స్నిగ్ధత- విపులభావము- యీలక్షణములుగల కాంతులు శుభప్రదములు. రూక్షము- మాలిన్యము- సంకోచము- యీలక్షణములుగల కాంతులు, అకస్మాత్తుగా బుట్టినచో మృత్యువునున్నూ; సహజములైనచో గొప్పక్లేశమునున్నూ కలిగించును. వర్ణము-ప్రభ వీటిని గురించి ప్రథమాధ్యాయమున సంక్షేపముగా జెప్పబడినది. అయినన్నూ అచట ఛాయాశ్రయములుగా వర్ణింపబడియుండలేదు. (గాన నిచట తిరుగా వివరింపబడినవని భావము) ॥౧౫॥

—* ప్రభాచ్ఛాయలయొక్క భేదము దుర్జ్ఞేయ
మగుటచే దాని లక్షణమును జెప్పుచున్నాము. *—

మూ॥ వర్ణమాక్రామతిచ్ఛాయా భాస్తువర్ణ ప్రకాశినీ। ఆసన్నా
లక్ష్యతే ఛాయా భాః ప్రకృష్టా ప్రకాశతే 16

టీ॥ ఛాయయనునది వర్ణమును మరుగుబరచును అనగా ఛాయాక్రాంతమగు వర్ణము స్ఫుటముగా తెలియరాకుండును. ప్రభయనునది వర్ణమును ప్రకాశింపజేయును. ఛాయయనునది సమీపమందున్నదై గోచరమగును, యెట్లన:— చిత్రపటమందలి ఛాయ సమీపమందున్నప్పుడె గోచరమగును, ప్రభయనునది దూరముగానున్నన్నూ ప్రకాశించును, యెట్లన:— మాణిక్యము-

ముత్యము మొదలగు వాటికాంతి దూరమునుండిగూడ తెలియ వచ్చును ||౧౬||

*—మరికొన్ని రిష్టములను జెప్పుచున్నాడు.*—

మూ॥ నాఽచ్ఛాయోనాఽప్రభః కశ్చిత్ విశేషాశ్చిహ్నయంతితు। నృణాంశుభాశుభోత్పత్తింకాలేచ్ఛాయాః ప్రభాశ్రయాః 18
కామలాక్షిర్ముఖం పూర్ణంగండయోర్ముక్తమాంసతా
సంత్రాసశ్చోష్ణగాత్రంచ యస్యతం పరివర్జయేత్ 17
ఉత్థాప్యమానశ్శయనాత్ ప్రమోహంయాతియోనరః।
ముహుర్ముహుర్న సప్తాహంసజీవతివికత్థనః 19
సంస్పృష్టా వ్యాధయోయస్యప్రతిలోమానులోమగాః।
వ్యాపన్నా గ్రహణీప్రాయఃసోఽర్ధమాసం నజీవతి 20

టీ॥ లోకములో ప్రభాచ్ఛాయలులేని పురుషుడొకడైన నుండడు. ఛాయాప్రభలయొక్క శుభాశుభరూపవిశేషములు మాత్రము గుర్తును చేయుచున్నవి. అనగా ప్రతివాడును శుభమైనట్టిగాని యశుభమైనట్టిగాని ఛాయాప్రభలయొక్క రూపవిశేషముతో గూడియే యుండునని భావము. ప్రభనుఆశ్రయించిన ఛాయలు పరిపాకకాలమందు మనుజులకు శుభాశుభములను గలుగజేయును ||౧౮|| ఎవనికి, కామలరోగి నేత్రములవలె నేత్రములు పచ్చగానుండుట, ముఖమునిండుగాను-గండస్థలములు శుష్కించినవిగాను "(పా. శంఖయోర్ముక్తమాంసతా" అని; అప్పుడు:— కణతలుశుష్కించినవిగాను అనిఅర్థము) యుండుట, భయము

గలుగుట- శరీరమంతయు వేడిగానుండుట - ఈలక్షణములుండు
నో వానిని విడువవలెను. అనగా అట్టివాడు మరణించుననిభావము
॥౧౮॥ శయనమునుండి లేవనెత్తబడిడియేమనుజుడు మాటి
మాటికి ప్రమోహమును బొందుచూ ప్రలాపయుక్తుడగునో
అట్టివాడు యేడురోజులైననూ బ్రతుకజాలడు ॥౧౯॥ ఊర్ధ్వా
ధోమార్గగతవ్యాధులు పరస్పరసంబద్ధములై యుండుట లేకపర
స్పరసంబద్ధదోషజన్యములై యుండుట, గ్రహణీకల వ్యాపన్నమ
గుట- అనగా గ్రహణీకలయందలి శక్తిశూన్యప్రాయమగుట-
యీలక్షణములుగలవాడు తనచుఅర్ధమాసకాలమైననూ జీవిం
చడు, యొకవేళ జీవించిననూ అర్ధమాసకాలానంతరముతప్పక
మరణించును॥౨౦॥

మూ॥ ఉపరుద్ధస్యరోగేణ కర్శితస్యాల్పమశ్నతః। బహుమూత్ర
పురీషంస్యాత్ యస్యతంపరివర్జయేత్ 21
దుర్బలో బహుభుంక్తేయః ప్రాగభుక్త్వాఽన్న మాశ్రితః
(పా॥ ప్రాగ్భుక్తాదన్నమాతురః)। అల్పమూత్రపురీ
షశ్చయథాప్రేతస్తథైవసః 22
ఇష్టంచగుణ సంపన్నమన్న మశ్నాతియోనరః। శశ్వచ్చ
బలవర్ణాభ్యాం హీయతేన సజీవతి 23
ప్రకూజతిప్రశ్వసితిశిథిలం, చాతిసార్యతే। బలహీనః
పిపాసార్తః శుష్కాస్యోనసజీవతి 24
హ్రస్వంచయః ప్రశ్వసితి వ్యావిద్ధంస్పందతేచయః।
మృతమేవతమాత్రేయో వ్యాచచక్షే పునర్వసుః 25

టీ॥ రోగపీడితుడైనట్టిన్ని కృశించినట్టిన్ని అల్పాహారము

లిగినట్టియేపురుషునకు మలమూత్రములధికముగా నుండునో అట్టి వానినివిడువవలెను॥ ౨౧। యేపురుషుడు ఆశ్రితుడై అనగా రోగజుష్టుడై పూర్వమందు అనగా వ్యాధిపుట్టుటకు పూర్వమందుఅన్నమును (రోగకాలమందువలె) తిననివాడై ఇప్పుడు (అనగారోగకాలమందు) అధికముగాతినుచున్నను దుర్బలుడును- అల్పముగమలమూత్రములుగలవాడుగను యుండునో అట్టివాడు ప్రేతతుల్యుడు అనగా మరణించుననిభావము. పాఠాంతరమందుగూడ యీయర్థమే విస్పష్టముగానున్నది॥ ౨౨॥ తనకుయిష్టమైనట్టిన్ని పథ్యమైనట్టిన్ని అన్నమును తినుచున్ననూ యెవనికి, బలము- శరీరకాంతి ప్రతిక్షణమందున్నూ తగ్గుచుండునోఅట్టివాడుజీవించడు॥ ౨౩॥ శిథిలముగాఅనగా పట్టుతప్పినట్లుగా కంఠమునందు పక్షికూతలవంటికూతలువినబడుట- అట్లనే అనగా శిథిలముగనే ఎగయూపిరిదీయుట- అతిసారముకలిగియుండుట- శక్తినబలము తగ్గిపోవుట- దప్పిచేపీడింపబడుట- నోరుయెండుట- యీలక్షణములుగలవాడు జీవించనేరడు॥ ౨౪॥ యెవడుపొట్టిగానిట్టూర్పునువిడుచునో, యెవడుకటిలముగాకదలునో అట్టివానినాత్రేయుడు మృతినిగనే వచించెను॥ ౨౫॥

మూ॥ ఊర్ధ్వాదీచయః పరిశ్వసితిశ్లేష్మణాచాభిభూయతే। హీనవర్ణబలాహారోయోనరోనసజీవతి 26
ఊర్వాగ్రేనయనేయస్యమన్యేచారతకంపనే। బలహీనః పిపాసార్తః శుష్కాస్యోనసజీవతి 27
యస్యగడావుపచితౌ జ్వరకాసౌచదారుణౌ। శూలిపరిద్వేష్టి చాప్యన్నం తస్మిన్ కర్మనసిధ్యతి 28

వ్యావృత్తమూర్ధ జిహ్వాస్యః భ్రువాయస్యచవిచ్యుతె।
కంఠశ్చైశ్చాచితా జిహ్వాయథా ప్రేతస్తథైవసః 29
శేఫశ్చాత్యర్థముత్సిక్తంనిస్సృతౌ వృషణౌభృశం। అత
శ్చైవవిపర్యాసో వికృత్యా ప్రేతలక్షణం 30
నిచితంయస్యమాంసం సంస్యాత్ త్వగస్థిష్వేవదృశ్యతె.
క్షీణస్యానశ్నతస్తస్యమాసమాయుః పరంభవేత్ 31
ఇదంలింగము ద్భాఖ్యము సేక మభిజజ్ఞివాన్। ఆయుష్యో
విదిత్వాఖ్యాంలభతే కుశలోజనః 32

ఇత్యగ్నివేశకృతె తంత్రెచరకప్రతిసంస్కృతెఇంద్రి
యస్థానేః స్నిగ్ధపీయ మింద్రియంనామ
సప్తమోధ్యాయః॥

టీ॥ ఊర్ధ్వశ్వాసలుగలుగుట, కంఠమునకు శ్లేష్మముచుట్టు
కొనుట, శరీరకాంతి- బలము- ఆహారము- ఇవిక్షీణించుట, ఇట్టి
లక్షణములుగల మనుజుడుజీవింపనేరడు ॥౨౯॥ నేత్రములు
ఊర్ధ్వముఖములుగానుండుట అనగా ఊర్ధ్వదృష్టిగలిగియుండుట
మనస్సులు విశ్రాంతిలేకుండనట్లు అనగా అతిత్రొందరగాకొట్టుకొ
నుట, బలమునశించుట, దప్పివిశేషముగాకలుగుట, నోరెండుట
ఇట్టిలక్షణములుగలవాడు జీవింపనేరడు ॥౨౭॥ చెక్కిళ్లువృష్టిగా
నుండుట, భయంకరములగుజ్వర- కాసలు- గలుగుట, గర్భ
మున దుశూలలబుట్టుట, అన్నద్వేషము, ఇట్టిలక్షణములుగల
మనుజునియందెట్టి చికిత్సయూఫలించనేరదు॥౨౮॥ శిరస్సు-
నాలుక- ముఖము- ఇవిపెనిదిరుగుట, కనుబొమ్మలుజారిపోవుట

నాలుకయందును ఘుబుట్టుట, యీలక్షణములుగలవాడు ప్రేత తుల్యుడనియెరుంగవలెను ॥౨౯॥ శిశ్నము మిక్కిలి ముణుచుకొని పోయి వృషణములు అధికముగా పైకిప్రసరించుటలేక ఇందుకు వ్యత్యయముగా వృషణములులోనికి బోయిశిశ్నము పైకి ప్రసరించుటయనునది వికారజన్యమైనదో రిష్టమగును లే యడల రిష్టముకాజాలదు ॥౩౦॥ తిండితినక క్షీణించెడి యేపురుషునకు అస్థులయందు మాత్రము త్వక్కు కనబడునట్లుగా మాంసము క్షీణించునో లేక మాంసము అధికముగా వృద్ధిజెందునో లేక అస్థులయందు మాత్రము త్వక్కు కనబడుచుండునో అట్టివానికి పరమాయుష్యము మాసకాలమని యెఱుంగవలెను। "ని" శబ్దమునకు ప్రతిషేధార్థముండుటచే నిచితమనగా క్షీణమైన యని అర్థము ॥౩౧॥ నానావిధములు యీరిష్టలింగములను యెవడు గుర్తించునో అట్టి నేర్పరగువాడు ఆయుర్వేదవేత్తయనెడి పేరు నుబొందుచున్నాడు ॥౩౨॥

ఇట్లు "వైద్యవల్లభ" రాణీ వెంకటాచలపతి
ప్రసాద శాస్త్రి కృతమగు సుషమయనెడి
చరకీయేంద్రియస్థాన సప్తమా
ధ్యాయాంధ్రటీక ముగిసెను॥

# ఇంద్రియస్థానం

## అష్టమాధ్యాయము.

సూ॥ అథాతో౽వాక్శిరసీయ మింద్రియం వ్యాఖ్యాస్యామః 1
ఇతిహాస్మాహ భగవానాత్రేయః 2
అవాక్శిరా వా జిహ్మో వా యస్యచావిశిరా భవేత్। జంతో
రూప ప్రతిచ్ఛాయామైన మిచ్ఛేచ్చికిత్సితుం 3
జటీభూతాని పక్ష్మాణి దృష్టిశ్చాపి నిగృహ్యతే। యస్య
జంతోర్న తం ధీరో భేషజేనోపపాదయేత్ 4
యస్యత్రూనాని వర్త్మాని నసమాయాంతిశుష్యతః। చక్షు
షీనోప దిహ్యేతే యథా ప్రేతస్తథైవసః 5
భ్రువోర్వాయది వామూర్ధ్ని సీమంతావర్తకాన్ బహూన్।
అసజా నకృతాన్ వ్యక్తాన్ దృష్ట్వామరణమాదిశేత్ 6
త్ర్యహమే తేన జీవంతి లక్షణేనాతురానరాః। అరోగా
ణాం పునస్త్వేతత్ షడ్రాత్రం పరముచ్యతే 7

టీ॥ పూర్వాధ్యాయఖ్యాపనానంతరము ఉక్తానుక్తరిష్టబో
ధకములగు రెండధ్యాయములు చెప్పవలసియుండుటచే అందు
ప్రథమమున, ఛాయారిష్టబోధక సాధర్మ్యముండుటవల్ల యీఅ
వాక్శిరసీయాధ్యాయమును వ్యాఖ్యానముచేయుచున్నాము॥౧॥
ఇతిహాస్మేత్యాగమశుద్ధిబోధకవాక్యము ॥౨॥ యెవనియొక్క
ప్రతిబింబము తలక్రిందుగాగాని- వక్రముగాగాని- శిరస్సులేనిది
గాగాని- కనబడునో అట్టివానికి చికిత్సచేయగూడదు. యీవి

షయముఖా మూప్రకరణమున చెప్పదగినదైననూ శీఘ్రమార కత్వమును తెలుపుటకై యీ శీఘ్రమారకరిష్ట ప్రకరణమున గూడ చెప్పబడినది. యీ ప్రకరణమందలి రిష్టములు త్ర్యాహము (మూడురోజుల కాలము) మొదలగు శీఘ్రకాలములయందు మారకములుగానుండును ||3|| యెవనికి కనురెప్పవెంట్రుకలు జడలుకట్టి చూపునిరోధింపబడునో అట్టివానికి చికిత్సచేయం జనదు ||4|| కంటిరెప్పలు వాపునంది పరస్పరము కలియక యుండుట- శరీరము శుష్కించుట- నేత్రములు స్రావ ముతోగూడియుండుట- యీలక్షణములుగలవాడు ప్రేతతుల్యు డని యెఱుంగవలెను ||5|| కనుబొమ్మలయందుగాని శిరస్సు యందుగాని అకృత్రిమములగు పాపిటసుళ్లు బహుగా వ్యక్తము లైనచో మరణమును జెప్పవలెను||6|| ఈలక్షణము కనుపించినపి దప, రోగులైనచో మూడుదినములవరకున్నూ రోగములేనివారైన యెడల ఆరురోజులవరకున్నూ పరమాయుష్య ముండునని గ్రహించవలెను |7|

—*కేశములనుపురస్కరించి రిష్టమును జెప్పుచున్నాడు*—

మూ|| ఆయుస్యోత్పాటితాన్ కేశాన్ యోనరోనావబుధ్యతే|
అనాతురోవారోగివా షడ్రాత్రంనాతివర్తతే 8
యస్య కేశానిరభ్యంగాదృశ్యంతేఽభ్యక్తసన్నిభాః| ఉప
రుద్ధాయుషం జ్ఞాత్వాతంధీరః పరివర్జయేత్ 9

టీ: బలాత్కారముగా తలవెంట్రుకలనూడబెరికిననూ యెవనికి తెలియదో అట్టివాడు అరోగియైననూ రోగియైననూ

వానిపరమాయుష్య మారుదినములని గ్రహించవలెను. యీవిషయము "మృతస్య కేశలోమాని" ఇత్యాదివాక్యముచే చెప్పబడియేయున్నది, అయిననూ ఇచటరోగులు- స్వస్థులు- అనువారుభయులకున్నూ యీరిష్టమువర్తించునని తెలియుటకు చెప్పబడినది॥ కించ:—"మృతతస్య కేశలోమాని" అనుచోట "ప్రచ్యవేరన్" అనుపదము చెప్పుటచే కేశములను బలిమినియూడబెరుకుట చెప్పబడలేదు, ఇచట నయ్యదివిశేషముగానున్నది॥౮॥ యెవని కేశములకుఅభ్యంజనము జేయకయే నూనెరాచినట్లుకనబడునో అట్టివాని ఆయుష్యము గతించినట్లు తెలిసికొనివానిని విడువవలయును॥౯॥

—*నాసికాదులనుపురస్కరించి రిష్టమునుజెప్పుచున్నారు*—

మూ॥ గ్లాయతేనాసికావంశః పృథుత్వం యస్యగచ్ఛతి। అశూ
నశ్శూనసంకాశః ప్రత్యాఖ్యేయస్సజానతా 10
ఊర్ధ్వవిస్మృతా యస్యయస్యచాత్యర్థసంవృతా। జిహ్మ
వాపరిశుష్కావానాసికాన సజీవతి 11
ముఖంశబ్ద్రశివావోష్ఠౌ శుక్లశ్యావాతిలోహితౌ। వికృ
త్యాయస్యవానీలానసరోగాద్విముచ్యతే 12

టీ॥ నాసాదండము (ముక్కుదూలము) బలహీనతనొందుట, వాపునొందకున్ననూ వాపునొందినట్లు పెద్దదగుట యీలక్షణములుగలవానిని పరిహరించవలెను ॥౧౦॥ యెవని నాసికమిక్కుటముగా పైకివెడలునో లేక మిక్కుటముగాలోని

కిముణుచుకొనిపోవునో లేక వక్రితమందునో లేక యెండిపోవునో అట్టివాడు జీవింపనేరడు ||౧౧|| యెవనియొక్క – ముఖము – చెవులు – పెదవులు – యివివికారముచే, తెలుపు – శ్యామవర్ణము – మక్కుటముగు యెరుపు – నీలవర్ణము – అనెడివర్ణములను బొందునో అట్టివాడు రోగమునుండివిడువబడడు। యీవర్ణములు స్వభావసిద్ధములైనచో రిష్టముకాజాలదు||౧౨||

—*దంతజిహ్వాది జనితరిష్టమును జెప్పుచున్నాడు*—

మూ॥ అస్థిశ్వేతా ద్విజా యస్య పుష్పితాః పంకసంవృతాః।
నిక్రిత్యాన సరోగంతం విహాయారోగ్యమశ్నుతే 13
స్తబ్ధా నిశ్చేతనా గుర్వీ కంటకోపచితా భృశం। శ్యావా
శుష్కాథవా శూనా ప్రేతజిహ్వా విసర్పిణీ 4
దీర్ఘముచ్ఛ్వస్య యో హ్రాస్వం నరో నిశ్శస్య తామ్యతి।
ఉపరుద్ధాయుషం జ్ఞాత్వా తం ధీరః పరివర్జయేత్ 15
హస్తౌ పాదౌ చ మన్యే చ తాలు చైవాతిశీతలం। భవత్యా
యుః క్షయే క్రూర మథవాతిభవేన్మృదు 16
ఘట్టయన్ జానునా జానుం పాదావుద్యమ్య పాతయన్।
యోఽపాస్యతి ముహుర్వక్త్రమాతురో న సజీవతి 17
దంతైశ్ఛిందన్నఖాగ్రాణి నఖైశ్ఛిందన్ శిరోరుహాన్।
కాష్ఠేన భూమిం విలిఖన్ న రోగాత్ పరిముచ్యతే 18
దంతాన్ ఖాదతి యో జాగ్రత్ అసామ్నా విరుదన్ హ
సన్। విజానాతి న చేద్దుఃఖం న స రోగాద్విముచ్యతే 19
ముహుర్హసన్ ముహుః క్ష్వేడన్ శయ్యాం పాదేన హం
తియః। ఉచ్చైశ్ఛిద్రాణి విమృశన్ ఆతురో న సజీవతి 20

టీ॥ యెవనిదంతములు వికారముచేపుష్పితములై యెము
కలవలె తెల్లగానుండి పాచితోకూడియుండునో అట్టివాడా రోగ
మునువిడచి ఆరోగ్యమునుపొందజాలడు ॥౧౩॥ మొద్దుబారి
యుండుట– కదలకయుండుట. బరువుగానుండుట– ముళ్లుబారి
యుండుట– మిక్కుటముగుశ్యావవర్ణముగలిగియుండుట– యెండి
పోవుటలేక వాపునొందియుండుట– స్థానమునుండిపైకివెడలుట–
యీలక్షణములుగలనాలుక ప్రేతజిహ్వయనబడును అనగా
అట్టిజిహ్వగలవాడు మృతినొందుననిభావము ॥౧౪॥ యెవడు
దీర్ఘముగు ఉచ్ఛ్వాసను బీల్చి హ్రస్వముగు నిట్టూర్పును వదలి
గ్లానినిబొందునో అట్టివానియాయుష్యము సమాప్తమైనట్లు తెలు
సుకొని వానిసవిడువవలయును ॥౧౫॥ యెవనికి, హస్తములు–
పాదములు– మన్యలు· అగుడుభాగము– ఇవిఅతిచల్లదనమును
బొంచె మిక్కిలికఠినత్వమును లేకమిక్కిలిమృదుత్వమునుబొందు
నోఅట్టివాడుమృతినొందును ॥౧౬॥ యెవడు, మోకాటిని రెండవ
మోకాటితోసంఘట్టన జేయుచూ, పాదములనుపైకెత్తి క్రిందపడ
వైచుచూ, ముఖమునటునిటుమాటిమాటికిత్రిప్పుచుండునో అట్టి
రోగిజీవింపనేరడు ॥౧౭॥ యెవడుదంతములతో గోళ్లను కొరు
కుచూగోళ్లతోతలవెంట్రుకలనూడబెరకుకొనుచూ, కర్రతో భూ
మినిగీయుచూయుండునో అట్టివాడు అరోగ్యమును బొందనే
రడు॥౧౮॥ యెవడు జాగ్రదవస్థలో గట్టిగాదంతములనుకొరకుచుం
డుట–యేడ్చుచు– నవ్వుట– తాడనాదిక్రియలవల్ల గలిగెడిదుఃఖ
మును తెలియకుండుట– ఈలక్షణములుగలిగియుండునోవాడుమృతి
నొందును ॥౧౯॥ మాటిమాటికినవ్వుట– మాటిమాటికి వెఱ్ఱి

పెద్ద కేకలు వేయుట- తాను పరుండినశయ్యను పాదముతో కొట్టుచుండుట- నాసాకర్ణాదిచ్ఛిద్రములను గట్టిగాను లుపుకొనుట- యిట్టి లక్షణములుగలరోగి జీవింపనేరడు ॥ ౨౦॥

మూ॥ వైరూప్యం దత్తపురాభావై స్తైస్తై స్తైః పరమాం రతిం। తైరేవ రమమాణస్య గ్లాస్నో ర్మరణ మాదిశేత్ 21
సబిభర్తి శిరోగ్రీవాం నపృష్ఠం భారమాత్మనః। నహనూ పిండమాస్యస్థమాతురస్య ముమూర్షతః 22
సహసాజ్వరసంతాపః తృష్ణామూర్ఛా బలక్షయః। విశ్లేషణం చ సంధీనాం ముమూర్షోరుపజాయతే 23
గోసర్గవదనాద్యస్య స్వేదః ప్రచ్యవతే భృశం। లేపజ్వరోపతప్తస్య దుర్లభం తస్య జీవితం 24
నోపైతి కంఠమాహారో జిహ్వాకంఠ ముపైతి చ। ఆయుష్యంతం గతే జంతోర్బలంచ పరిహీయతే 25
శిరోవిక్షిపతే కృచ్ఛ్రాత్ ముంచయిత్వా ప్రపాణికాం। లలాటప్రచ్యుతస్వేదో ముమూర్షుశ్చ్యుత బంధనః 26
ఇమానిలింగాని నరేషుబుద్ధిమాన్ నిశామయేతావహితో ముమూర్షుషు (పా॥ విభావయేతావహితో ముహుర్ముహుః)। క్షణేనభూత్వా హ్యుపయాంతి కానిచిత్ నచాఫలం లింగ మిహాస్తి కించన 27

ఇత్యగ్నివేశకృతే తంత్రే చరక ప్రతిసంస్కృతే
ఇంద్రియస్థానే అవాక్శిరసీయమింద్రి
యం నామాష్టమోధ్యాయః

టీ: యేభావములచే పూర్వమంతనగా వ్యాధికిపూర్వమందు పరమప్రీతినిబొందునో అవేభావములచేప్రీతినిబొందనట్టి స్నిక్షీణించుచున్నట్టి మనుజునకు మరణమునుజెప్పవలెను ౨౧ చావసిద్ధముగానుండువాడు, శిరస్సును- మెడకొంకులను- పృష్ఠవంశమును [వెన్నుపూసను] నిలుపజాలడు, (పృష్ఠం= శరీరాధోభాగము. అనివ్యాఖ్యాతయభిప్రాయము) తనశరీరభారమునుమోయజాలడు (భారమాత్మనః= ఊర్ధ్వశరీరము. అనివ్యాఖ్యాతయభిప్రాయము) హనువులను- ముఖస్థమగుపిండమును అనగా అన్నకబళమును భరింపజాలడు (హనువులను భరింపజాలడనగా హనుసంధులు పీడిముఖము వివృతమగునని భావము, ముఖస్థపిండమును భరింపజాలడనగా ముఖమువివృతమగుచే తన్నిష్ఠమగు కబళాదులుచ్యుతములగునని భావము ౨౨. చావసిద్ధముగానున్నవానికి, అతిత్వరితముగా జ్వరముతోగూడినసంతాపము- దప్పి- మూర్ఛ- బలహీనత- సర్వసంధులుపీడినట్లుండుట- యీలక్షణములుగలుగును .౨౩. లేపజ్వరముతో అనగా స్వల్పశీతయుక్తమగు కఫజ్వరముతోగూడిన యేమనుజునకు గోసర్గమందనగా ప్రాతఃకాలమందు ముఖమునుండి మిక్కుటముగా చెమటస్రవించునో అట్టివానికి జీవితము దుర్లభము, అనగావాడు మృతినొందుననిభావము ౨౪ ఆహారము కంఠమువరకైననూపోకుండుడ- నాలుకకంఠమునకుబోవుట అనగా లోనికిముణుచుకొనిబోవుట- శరీరబలమునశించుట- యీలక్షణములు గతాయుష్కునకుసంభవించును .౨౫. శిరస్సునుఅతికష్టముగాకదల్చుట- ముంజేతులనుకదల్పకుండుట- నొసటినుండివిశేషముగా చెమట స్రవించుట- సమస్తసంధిబంధనములు

పీడినట్లుండుట- యీలక్షణములు చావసిద్ధముగానున్న వారికి సంభవించును. ౨౬. బుద్ధిమంతుడగువాడు యీచెప్పినలక్షణములను చావసిద్ధముగా నున్న మనుజులయందు సావధానచిత్తముతోవినగలడు అనగా తెలుసుకొనగలడు. వీటిలోకొన్ని లింగములుక్షణమాత్రకాలములోనే బుట్టి రోగినాశ్రయించుచున్నవి. యుచటఫలమునివ్వని లింగమనునది లేదు అనగా ప్రతి లింగమూ ఫలమునిచ్చునప్రభావము | ౨౭॥

ఇట్లు "వైద్యవల్లభ" గాణీ వెంకటాచలపతి ప్రసాద
శాస్త్రి కృతంబగు "సుషమ" యనెడిచరకీయేంద్రి
యస్థానఅష్టమాధ్యాయాంధ్రటీక ముగిసెను.

# ఇంద్రియస్థానము

---

## నవమాధ్యాయము.

మూ. అథాతోయస్యశ్యావ నిమిత్తీయ మింద్రియం వ్యాఖ్యా
స్యామః. 1
ఇతిహ స్మాహ భగవానాత్రేయః 2
యస్యశ్యావేపరిధ్వస్తె హరితేచాపిలోచనే । ఆపన్నో
వ్యాధిరంతాయ జ్ఞేయ స్తస్యవిజానతా 3

టీ॥ అనంతరమందు ఉక్తానుక్తరిష్ట బోధకాధ్యాయద్వితయాన్యతమమగు యస్యశ్యావనిమిత్తీయమను అధ్యాయమును వ్యాఖ్యానము చేయుచున్నారము. "యస్యశ్యావే" ఇత్యాదిగ్రంథోక్తరిష్టమును పురస్కరించి చెప్పబడినదిగనుక యీఅధ్యాయమునకు యస్యశ్యావ నిమిత్తీయమను పేరుగలిగినది. ।।౧॥ ఇతిహాస్మేత్యాగమ శుద్ధిబోధక వాక్యము. ౨. యెవని నేత్రములకు, శ్యావవర్ణముగలుగుట- బైటికివెడలుట- ఆకుపచ్చనిరంగుగలుగుట. యీలక్షణములు గలుగునో అట్టివానిని ఆ ఉపద్రవయుక్తమగు వ్యాధి నశింపజేయును. ౩.

మూ. నిస్సంజ్ఞః పరిశుష్కాస్యః సమ్మూఢో [సంవిద్ధో] వ్యాధి
భిశ్చయః । ఉపరుద్ధాయుషంజ్ఞాత్వా తంధీరః పరివర్జ
యేత్. 4

హరితాశ్చసిరాయస్య లోమకూపాశ్చ సంవృతాః ।
సోఽమ్లాభిలాషీపురుషః పిత్తాన్మరణమశ్నుతే। 5
శరీరాంతాశ్చశోభంతే శరీరంచోపశుష్యతి । బలంచ
హీయతేయస్య రాజయక్ష్మాహినస్తితం 6
అంసాభితాపో హిక్కాచ ఛర్దనం శోణితస్యచ । అనా
హః పార్శ్వశూలంచ భవత్యంతాయశోషిణః 7
వాతవ్యాధి రపస్మారీ కుష్ఠీ శోఫీ (రక్తీ) తథోదరీ । గుల్మీ
చమధుమేహీచ రాజయక్ష్మీచయోనరః ౮
అచికిత్స్యాభవంత్యేతే బలమాంసక్షయేసతి । అన్యేష్వ
పివికారేషు తాన్ భిషక్ పరివర్జయేత్ ౯
విరేచనహృతానాహో యస్తృష్ణానుగతోనరః । విరి
క్తఃపునరాధ్మాతి యథాప్రేత స్తథైవసః 10
పేయంపాతుం నశక్నోతికంఠస్యచముఖస్యచ । ఉరసశ్చ
విశుష్కత్వాత్ యోనరోన సజీవతి॥
[పేయంపాతుం నశక్నోతిశుష్కత్వాదాస్యకంఠయోః।
ఉరసశ్చవిబంధత్వాత్ యోనరోన సజీవతి) 11
స్వరస్యదుర్బలీభావం హానించ బలవర్ణయోః । రోగవృ
ద్ధిమయుక్తేన దృష్ట్వామరణ మాదిశేత్॥ 12
ఊర్ధ్వశ్వాసంగతోష్మాణం శూలోపహత వంక్షణం ।
శర్మచానధిగచ్ఛంతంబుద్ధిమాన్ పరివర్జయేత్. 13

టీ॥ స్మృతితప్పుట- నోరెండుట- అనేక ఉపద్రవముల
తో గూడియుండుట- యీలక్షణములు గలరోగిని వైద్యుడు
విడువవలెను. ౮. యెవనికి సిరలు ఆకుపచ్చవర్ణమునుబొందుట

రోమహూపములు మూసికొని పోవుట అనగా చమటపట్టకుండు ట- పులుపురసమునం దధికముగా కోరిక గలుగుట- యీలక్ష ణములు గలుగునో వాడు పిత్తముచే మృతినొందును. ౫. యె వనికి కరపాదాదులు శోభాయుక్తము లై శరీరము షుష్కించుట బలము నశించుట, యీలక్షణములు గలుగునో వాడు రాజయ క్ష్మచే మృతినొందును. ౬. భుజశిరస్సులు తాపము నొందుట- వెక్కిళ్లు, రక్తవమనము, ఆనాహము, పార్శ్వములయందుశూల యీలక్షణములుగల శోషరోగి మృతినొందును. ౭. కేవలవాత వ్యాధి, అపస్మారము, కుష్ఠరోగము, శోఫ [పా॥ రక్తవ్యాధి,] ఉదరరోగము, గుల్మరోగము, మధుమేహము, క్షయరో గము, ౮. యీ రోగములు గలవారు క్షీణించిన బలమాంస ములుగలవారైనచో వారికి చికిత్స జేయగూడదు. ఇతరరోగ ములయందుగూడ బలమాంసములు క్షీణించినచో చికిత్స చేయరాదు. ౯. విరేచనముచే హరించబడిన ఆనాహరోగము గలవానికి దప్పి-తిరుగా కడుపుబ్బరంపుకలిగినచో వాడు ప్రేత తుల్యుడని యెరుంగవలెను. ౧౦. కంఠము ముఖము ఉరోభా గము ఇవియెండిపోవుటచే యెవడు పానార్థద్రవ్యమును ద్రాగుటకు శక్తిలేనివాడగునో వాడు జీవింపనేరడు (పా। ఉరో భాగము నిరోధింపబడుటవల్ల అని అధికార్థముగలదు. ౧౧. రోగికి హీనస్వరముగలుగుట, బలవర్ణములు నశించుట, అయు క్తమగు మార్గముచే రోగమువృద్ధి జెందుట, యీలక్షణములను జూచి వైద్యుడు మృత్యువును నిశ్చయించవలెను. ౧౨. ఊర్ధ్వ శ్వాస [ఎగఊపిరి] శరీరము చల్లబడుట, గజ్జలయందు శూల

బుట్టుట, యేయపచారమువల్లనైనను సుఖము నొందకుండుట
యీలక్షణములుగల రోగిని బుద్ధిమంతుడగు వైద్యుడు విడువ
వలెను. ౧౩.

మూ॥ అపస్వరంభాషమాణం ప్రాప్తంమరణమాత్మనః। శ్రోతా
రం చాప్యశబ్దస్యదూరతః పరివర్జయేత్. 14
యంనరం సహసారోగో దుర్బలం పరిముంచతి। సంశయ
ప్రాప్తమాత్రేయో జీవితంతస్యమన్యతే 15
అథ చేత్ జ్ఞాతయ స్తస్యయాచేరన్ ప్రణిపాతతః । రసే
నాద్యాదితి బ్రూయాత్ నాస్య కుర్యాద్విశోధనం 16
మాసేనచేన్నదృశ్యేత విశేష స్తస్యశోభనః। రసైశ్చా
న్యైర్బహువిధైః దుర్లభం తస్యజీవితం 17
నిష్ఠ్యూతంచ పురీషంచ రేతశ్చాంభసిమజ్జతి ! యస్యత
స్యాయుషః ప్రాప్తమంతమాహుర్మనీషిణః 18

టీ॥ చచ్చిపోవుచున్నాను చచ్చిపోవుచున్నాను అని
వికృతస్వరముతో పలుకుట, శబ్దమునువినెడి శక్తి నశించుట
యీ లక్షణములుగలవానిని దూరముగా విడువవలెను ౧౪.
బలహీనుడగు యేమనుజుని రోగము హఠాత్తుగా వదలునో
అట్టివాని జీవితము ఉండునా లేక నశించునా యనెడి సంశ
యము నొందునని ఆత్రేయుడు తలచుచున్నాడు ౧౫-అట్టి
సంశయప్రాప్తజీవితముగల రోగియొక్క బంధువులుసాష్టాంగ
నమస్కారపూర్వకముగా యాచించిరేని వైద్యుడు, రోగికిరస
సేవచేయించవలయునని చెప్పవలెను, గాని శోధనక్రియను జేయిం
చంజనదు. ౧౬. అట్టిరోగికిమాసకాలమువరకూ నానావిధము

లగుఆరససేవలచే శుభవిశేషమేమియూ గానరాకున్నచో జీవి
తము దుర్లభము అనగా వాడు జీవించడు "శ్రోత్రాఽరంచే"
త్యాదిరిష్టమును జెప్పినపిదప ("యాంనరం" ఇత్యాదిరిష్టమును
గూర్చి) "సంశయప్రాప్తమాత్రేయః" ఇత్యాదివచనముచే
యీరిష్టము ఆగాయతము గాన ఇచట మరణమునుగూర్చి ఆత్రే
యునకు సంశయముగలిగెనని కొందరు జెప్పుచున్నారు. అవిష
యములో; అరిష్టమునకు మరణావ్యభిచారిత్వము లేదనిఆచార్యు
డు (చరకుడు) ప్రయత్నపూర్వకముగా చెప్పియున్నాడు, మేము
గూడ దానిని ప్రతిపాదించియేయుంటిమి, ఇంతేగాక సశించిన
సర్వసంశయములుగల ఆత్రేయునకు సంశయముగూడ లేదు.
అందుచే, శిష్యజ్ఞానాభివృద్ధికొరకు ఆచార్యుడు సంశయమును
జూపిఅట్లనే నిర్ణయమునుగూడ జూపుచున్నాడు; యెట్లన:—
"దృష్ట్వా ప్రమేహం మధురం సపిచ్ఛం మధూపమం స్యాత్ ద్వివి
ధోవిచారః" (మధురరసము- పిచ్ఛిలము- తేనెతోతుల్యమగు
రంగు యీలక్షణములుగల ప్రమేహమునుజూచి నానాప్రకార
ములగు విచారము గలుగుచున్నది) ఇత్యాదివిషయములలో
సంశయమునుజూపి పిదపనిర్ణయమునుజూపినాడు. అట్లనే ఇచట
గూడా; బలహీనునకురోగమువిడుచుట విషయములో రిష్టము
వికల్పముగా సంభవించును; (యేమన:—) అన్ని విధములచేత
నూ సంతర్పణక్రియవలన వ్యాధినశించుట వికల్పముగాసంభవిం
చును, అనెడియీరెండువాక్యములచే సంశయముగలుగుచున్నది
[యెట్లన:— దుర్బలుడగురోగిని రోగమువిడుచుట రిష్టమనెడి
సిద్ధాంతవాక్యములో; రోగిదుర్బలుడుగాన దుర్బలునకు సంత
ర్పణక్రియయశక్యమగుటచే యట్టిక్రియవలన రోగమునశించుట

సంభవముగనుక అట్లనశించుట రిష్టముకాదు గావున సంతర్పణ క్రియ చేసినచో రిష్టము కలుగకుండునేమో యను నదిసంశయము, ఇట్లు సంశయమును బుట్టించి "అథచేత్ జ్ఞాతయః" ఇత్యాదిశ్లోకద్వయముచే సంశయమునుదీర్చుచున్నాడు. యెట్లన:— యే దుర్బలునకు మాసకాలమువరకూ మాంసరసాదులను సేవించిన నూపుష్టిమొదలగుశుభలక్షణములు కానరాకుండునో అట్టిదుర్బలునివ్యాధివిడిచిపెట్టుట రిష్టలక్షణమని సంశయమునుదీర్చుచున్నాడు] ఇందువల్లరిష్టమనెడిపక్షమున మరణమవశ్యముగా సంభవించును గనుకరిష్టమునకు మరణావ్యభిచారిత్వముసిద్ధమగుచున్నది ॥౧౭,౧౮॥ యెవనియొక్క, నిష్ఠ్యూతము అనగా ఉమ్మి-మలము రేతస్సు-అనునవిసీటియందుమునుగునో ఆట్టివాడు జీవించడు.౧౯

—♦నిష్ఠ్యూతరిష్టము- శంఖకవ్యాధిమొదలగువాటిని జెప్పుచున్నాడు ♦—

మూ. నిష్ఠ్యూతే యస్య దృశ్యంతే వర్ణా బహువిధాః పృథక్। తచ్చ సీదత్యపః ప్రాప్య న స జీవితుమర్హతి 19

పిత్తమూష్మానుగం యస్య శంఖౌ ప్రాప్య విమూర్ఛతి। స రోగశ్శంఖకో నామ త్రిరాత్రాద్ధంతి జీవితం 20

స ఫేనం రుధిరం యస్య ముహురాస్యాత్ ప్రముచ్యతే। శూలైశ్చ తుద్యతే కుక్షిః ప్రత్యాఖ్యేయస్స తాదృశః 21

బలమాంసక్షయస్తీవ్రో రోగవృద్ధిరరోచకః। యస్యాతురస్య లక్ష్యంతే త్రీన్ పక్షాన్ న స జీవతి 22

విజ్ఞానాని మనుష్యాణాం మరణే ప్రత్యుపస్థితే। భవంత్యేతా

విసంపశ్యేత్ అన్యాన్యేవంవిధానిచ 23
తానిసర్వాణిలక్ష్యంతే నతు సర్వాణిమానవం। విశంతి
వినశిష్యంతం తస్మాత్ బోధ్యానిసర్వతః 24

ఇతి ఇత్యగ్నివేశకృతే తంత్రెచరకప్రతిసంస్కృతెఇంద్రియస్థానే యస్యశ్యావనిమిత్తీ యేంద్రియంనామ నవమోధ్యాయః॥

టీ॥ యెవనియొక్క స్నిగ్ధచ్ఛాయము (ఉమ్మి) నానావర్ణములుగలిగి నీటియందు మునుగునో వాడుజీవింపనేరడు యీరిష్టమందుబహువిధవర్ణయోగముండుటచే పూర్వోక్తరిష్టముకంటెభిన్నమైనది ॥౧౯॥ పిత్తము ఊష్మతోగూడిశంఖములను [కణతలను వ్యాపించినచో ఆరోగమునకు శంఖకమని పేరు యిదిమూడురోజులలో మనుజుని జంపును. యీరోగము సూత్రస్థానములోచెప్పబడినది. అయిననూ మరణసూచకమగుటచే తిరుగా యిచటజెప్పబడినది॥౨౦॥ నుగుతోగూడినరక్తము మాటిమాటికి నోటనుండివచ్చుచుండుట- కుక్షియందుశూలచే పీడగలుగుట- యీలక్షణములుగల వానినివిడువవలెను ॥౨౧॥ బలము మాంసము యివినశించుట- తీవ్రముగారోగము వృద్ధినొందుట- అరోచకము- యీలక్షణములుగలవాడు మూడు పక్షములకాలముకంటె అధికముగాజీవించడు ॥౨౨॥ మనుజునకు మరణముసమీపించినపుడు నేత్రవికారాది విజ్ఞానములు అనగాలక్షణములుగలుగును; అప్పుడువీటినన్నిటియితర లక్షణములనున్నూ గమనించవలెను ॥౨౩॥ ఆలక్షణములన్నియూ

నశించెడి యొకే పురుషునాశ్రయించవు గావున నానాపురుషుల యందువాటిని గమనించవలెను ||౧౮||

ఇట్లు "వైద్యవల్లభ" రాణీ. వెంకటాచలపతిప్రసాద
శాస్త్రికృతమగు సపను యనెడిచరకేంద్రియ
స్థాన నవమోధ్యాయాంధ్రటీక ముగిసెను.

# ఇంద్రియస్థానం

## దశమాధ్యాయము

మూ॥ అథాతస్సద్యో మరణీయమింద్రియంవ్యాఖ్యాస్యామః 1
ఇతిహస్మాహ భగవానాత్రేయః 2
సద్యస్త్రిక్షతః ప్రాణాన్ లక్షణాని పృథక్ పృథక్
అగ్నివేశ! ప్రవక్ష్యామి సంస్పృష్టో యైర్నజీవతి 3
వాతాష్ఠీలాసుసంవృత్తాతిష్ఠంతీ దారుణాహృది । తృష్ణ
యాభిపరీతస్య సద్యోముష్ణాతిజీవితం 4
పిండికేశిధలీకృత్య జిహ్వాంకృత్య చనాసికాం। వాయు
శ్శరీరేవిచరన్ సద్యోముష్ణాతి జీవితం 5
భ్రూకాయస్యచ్యుతే స్థానాత్ అంతర్దాహశ్చదారుణః
తస్యహిక్కాకరోరోగః సద్యోముష్ణాతిజీవితం 6
క్షీణశోణిత మాంసస్య వాయురూర్ధ్వగతిశ్చరన్ ఉభే
మన్యే సమాయస్య సద్యోముష్ణాతిజీవితం 7

టీ॥ అనంతరమందు అనగా వ్యవహితమరణ ప్రతిపాదకారిష్ట కథనానంతరమందు ఆకారణమునుబట్టి ప్రత్యాసన్న మరణబోధకమగు సద్యోమరణీయేంద్రియమును జెప్పుచున్నారము. ఇచట సద్యశ్శబ్దమునకు కొందరు యేడురోజులనియు మరికొందరు మూడురోజులనియు అర్థమును జెప్పుచున్నారు. ౧.

ఇతిహాస్మృతి ఆగమశుద్ధిబోధక వాక్యము. ఓ అగ్నివేశుడా! అప్పుడే శరీరమును విడిచిపోవుచున్నవిగా నున్న ప్రాణములను ఓర్చుచున్నట్టి అనగా ప్రాణములు ప్రియములగుటచే వాటిని స్వయముగా నశింపజేసుకొనుట కిష్టములేక వాటిబాధనోర్చుచున్న వారువలెనే యున్నట్టి అనగా సావ సిద్ధముగానున్నట్టి రోగి యొక్క వేరువేరు లక్షణములను అనగా యేలక్షణములు కలిగినచో మనుజుడు జీవించనేరడో అట్టిలక్షణములను జెప్పుచున్నాను. 3. గుండ్రని యాకృతిగలిగి భయంకరముగానున్నట్టి వాతాష్ఠీలను (బొమ్మరాయివలె నాభికి అధోభాగము మొదలగు ప్రదేశములయందు బుట్టెడి గ్రంధివిశేషము) హృదయమునందు బుట్టుట- తీవ్రమగు దప్పిగలుగుట- యీ లక్షణములుగల రోగి వెంటనే మరణించును. 4. జంఘములను [పిక్కలను] శిధిలములుగా జేయుచూ, నాసికను వక్రముగా జేయుచూ శరీరమందు సంచరించెడి వాతము వెంటనే రోగిని జంపును. 5. యెవనికి కనుబొమ్మలు స్వస్థానమునుండిజారుట- తీవ్రమగు అంతస్తాపము- హిక్క (ఎక్కిళ్లు) యీ లక్షణములు గలుగునో వాడు వెంటనే మరణించును. 6. క్షీణించిన రక్తమాంసములు గలవానికి మన్యలను అయాసపెట్టుచూ (మన్యలను అధికగతిగలవాట్లనుగా జేయుచూ) ఊర్ధ్వగతిగలదై సంచరించెడి వాతము వెంటనే ప్రాణములను నశింపజేయును. 7.

మూ॥ గుదంనాభించాంతరేణ గృహ్ణాతి సహసానిలః। కృశస్య వంక్షణౌగృహ్ణాన్ సద్యోముష్ణాతి జీవితం 8

వితత్య పర్శుకాగ్రాణి గృహీత్వోరశ్చ మారుతః। స్తిమి

తస్యాయతాక్షస్య సద్యో ముష్ణాతి జీవితం 9
హృదయంచ గుదంచోభే గృహీత్వా మారుతో బలీ
దుర్బలస్య విశేషేణ సద్యో ముష్ణాతి జీవితం 10
వంక్షణంచ గుదంచోభే గృహీత్వా మారుతో బలీ। శ్వా
సంసంజనయన్ జంతోః సద్యో ముష్ణాతి జీవితం 11
నాభిం మూత్రం వస్తిశీర్షం పురీషం చాపి మారుతః
ప్రచ్ఛిన్నం జనయన్ శూలం సద్యో ముష్ణాతి జీవితం 12
భిద్యేతే వంక్షణౌ యస్య వాతశూలైస్సమంతతః। భిన్నం
పురీషం తృష్ణాంచ సద్యః ప్రాణాన్ జహాతిసః 13
ఆప్లుతం మారుతేనేహ శరీరం యస్య కేవలం। భిన్నంపురీ
షం తృష్ణాంచసద్యో ముష్ణాతి జీవితం 14
శరీరం శోషితం యస్య వాతశోషేనదేహినః। భిన్నంపు
రీషంతృష్ణాంచసద్యో జహ్యాత్ సజీవితం 15
ఆమాశయ (పా॥పక్వాశయ) సముత్థానా యస్యస్యాత్
పరికర్తికా। తృష్ణాగుదగ్రహశ్చోగ్రః సద్యోజహ్యాత్
సజీవితం 16

టీ॥ వాతము, క్షీణించినవానియొక్క గుదము - నాభి వీటి మధ్యభాగమునున్నూ, గజ్జలనున్నూ పీడించి ప్రాణములను హరించును. ౮. వాతము, రెప్పపాటులేకుండా చూచుచున్నట్టి రోగియొక్క ప్రక్కయెముకలు అగ్రములను వ్యాపించి ఉరోభాగమును పీడించి వెంటనే ప్రాణములను హరించును. ౯. బలాఢ్యమగు వాతము, దుర్బలుడగు రోగియొక్క గుదము - హృదయము వీటి నాక్రమించి పీడించి. వెంటనే ప్రాణములను

హరించును. ౧౦. బలవంతమగు వాతము, రోగియొక్క గుదము గజ్జలు వీటి నాక్రమించి శ్వాసను బుట్టించి వెంటనే ప్రాణములను హరించును. ౧౧. రోగియొక్క నాభి- మూత్రాశయము- వస్తిశీర్షము (అనగా మూత్రపుసంచియొక్క ఊర్ధ్వభాగము) మలము వీటిని వాత మాక్రమించి ప్రచ్ఛిన్నమగు శూలను [అనగా కత్తితో శరీరభాగమును నరుకుచున్నట్లు బాధను కలిగించెడి శూలను] బుట్టించి వెంటనే ప్రాణములను హరించును. ౧౨. ఎవనికి వాతశూలలచే గజ్జలు పగులగొట్టబడినట్లుండుట మలము కొద్ది కొద్దిగా వెడలుచుండుట -దప్పి- యీలక్షణములు గలవాడు వెంటనే మృతినొందును. ౧౩. శరీరమంతయూ కేవల వాతముచే కూడితుండుట- కొద్ది కొద్దిగా మలము వెడలుచుండుట- దప్పి యీ లక్షణములుగలవాడు వెంటనే మరణించును. ౧౪. శరీరమంతయూ వాతశోఫ వ్యాపించియుండుట కొద్ది కొద్దిగా మలము వెడలుట- దప్పి- యీ లక్షణములుగలవాడు వెంటనే మృతినొందును. ౧౫. ఆమాశయమందు (పా॥ పక్వాశయమందు) పరికర్తిక ,అనగా కత్తెరతో కత్తిరించినట్లుండెడి బాధ) కలుగుట - దప్పి- భయంకరమగు గుదగ్రహము అనగా గుదద్వారము నిరోధింపబడుట యిట్టి లక్షణములుగలవాడు వెంటనే మరణించును. ౧౬.

మూ॥ పక్వాశయమధిష్ఠాయ హత్వాసంజ్ఞాంచమారుతః। కంఠే
ఘుర్ఘురకంకృత్వా సద్యోహరతి జీవితం 17

దంతాః కర్దమదిగ్ధాభాఃముఖంచూర్ణక సన్నిభం। సిప్రా
యంతే చగాత్రాణిలింగం సద్యోమరిష్యతః 18

తృష్ణాశ్వాసశిరో రోగమోహ దౌర్బల్య కూజనైః।
స్పృష్టః ప్రాణాన్ జహాత్యాశు శకృద్భేదేనచాతురః 19
ఏతానిఖిలు లింగాని యస్సమ్యగవబుధ్యతే। నజీవితంచ
మర్త్యానాం మరణంచావబుధ్యతే 20

ఇత్యగ్ని వేశకృతే తంత్రేచరకప్రతి సంస్కృతే సద్యోమ
రణీయేంద్రియం నామ దశమోధ్యాయః॥

టీ॥ వాతము, పక్వాశయమునాశ్రయించి, సంజ్ఞనహ
రించి కంఠమునందు ఘుర్ఘురధ్వనిని గలిగించి, [ఈఘుర్ఘురధ్వని,
కంఠమునందు శ్వాసతోగూడిన కఫముజేరినప్పుడు బైలుదే
రును) వెంటనేరోగినిజంపును॥౧౭॥ దంతములు బురదతోగూ
డియున్నట్లు పాచిపట్టియుండుట- ముఖమునున్నమువలె తెల్లగా
పాలిపోవుట- శరీరావయవములు సిపాృనదివలె చమటలను
గ్రక్కుచుండుట (అనగా శరీరమునుండిచమట, నదీప్రవాహ
మువలె బయలువెడలుట; ఇచటచరకుడుసిపాృనదీ స్మరణజే
యుటచే, సామాన్యముగాలోకములో యేనదీతీరవాసులానదీ
స్మరణను తర్చువాడుకవచనములందుజేయుచుందురుగాన చర
కుడుసిప్రానదీప్రాంతీయుడని తర్కించవచ్చును, అయిననూయిత
రాధారములనుగూడ గమనించవలెను లేక; ధాతువులకనేకా
ర్థములున్నవిగాన "సిప్రాయంతే" అనగా శైథిల్యమును బొందు
చున్నవిఅనిగూడఅర్థముజెప్పవచ్చును) యీలక్షణములుగలవా
డువెంటనేమృతినొందును ॥౧౮॥ దప్పి- శ్వాస- శిరస్సునందు
పోటు- మోహము- బలహీనత- మూలుగుట- కొద్దికొద్దిగా

మలము వెడలుచుండుట — యీలక్షణములుగల రోగి వెంటనే మరణించును ||౧౯|| యీచెప్పినలక్షణములను యే వైద్యుడు లెస్సగా గుర్తించునో వాడు మనుజుల మృత్యువునున్నూ జీవితమునున్నూ తెలిసినవాడగును అనగా యీరిష్టలక్షణములు కనుపించినచో రోగి చచ్చుననియు లేనిచో రోగి జీవించుననియు తెలుసుకొనగలడు ||౨౦||

ఇట్లు "వైద్యవల్లభ" రాణీ వెంకటాచలపతి ప్రసాద
శాస్త్రికృతమగు "సుషమ" యనెడి చరకీయేంద్రియ
స్థాన దశమాధ్యాయాంధ్రటీక ముగిసెను ||

# ఇంద్రియస్థానము

## ఏకాదశాధ్యాయము.

మూ॥ అథాతోఽణుజ్యోతీయమింద్రియం వ్యాఖ్యాస్యామః 1
ఇతిహస్మాహ భగవానాత్రేయః 2
అణుజ్యోతిర నేకాగ్రోమశ్ఛాయోయస్మనాస్పదా। రతిం
నలభతే యాతిపరలోకం సమాంతరం 3

టీ॥ అనంతరమందు అనగా సద్యఃకాలనియతరిష్టమును జెప్పినపిదప కాలవిశేషనియతరిష్టబోధకమగు అణుజ్యోతీయమనెడి అధ్యాయమును వ్యాఖ్యానము జేయుచున్నారము. ఇచట అణుజ్యోతి అనుపదమునకు యథాక్రమతరోగము అనగా అల్పమగునిష్పారోగము అనిఅర్థముచెప్పరాదు, సంజ్ఞార్థమును అనుకరించవలెను, జ్యోతిస్సనగా జఠరాగ్నిఅని సంజ్ఞార్థము గనుక అణుజ్యోతిఃఅనగా మందాగ్ని, అట్టిఅగ్ని మొదలుగాగల వాటిని అధికరించి చెప్పినఅధ్యాయముగాన యీఅధ్యాయమునకు అణుజ్యోతీయమనుపేరు గలిగినది॥౧॥ ఇతిహాస్మేతి ఆగమశుద్ధిబోధకవాక్యము ॥౨॥ మందాగ్ని- వ్యాకులచిత్తము- చెడిపోయినశరీరకాంతి- మనోదౌర్బల్యము- యీలక్షణములు గలవాడు సుఖమునుబొందజాలక సంవత్సరమధ్యముననే మృతినొందును॥3॥

—॰ బల్యగ్రహణ, అరుంధత్యదర్శన, శోభోపచయాది రూపరిష్టములనుజెప్పుచున్నారు.

మూ॥ బలింబలిభుజోయస్య ప్రణీతంనోప భుంజతే। లోకాంతరగతః పిండం భుంక్తేసంవత్సరేణసః 4
సప్తర్షీణాం సమీపస్థాంయోన పశ్యత్యరుంధతీం। సంవత్సరాంతేజంతుస్ససంపశ్యతిమహత్తమః 5
వికృత్యావినిమిత్తంయః శోభాముపచయంధనం। ప్రాప్నోత్యతోవావిభ్రంశం సమాంతంనసజీవతి 6

టీ॥ యెవనిచేవిధిపూర్వకముగా యివ్వబడిన బలిని కాకులుతినకుండునో అట్టివాడు సంవత్సరములో మృతినొందును ౪. సప్తర్షిమండలమునకు సమీపమందున్న అరుంధతీనక్షత్రము యెవనికికానరాదో అట్టిరోగిసంవత్సరములోమహత్తమనస్సును అనగా మృతిరూపమగు గొప్పతమస్సును పొందును ॥౫॥. వికృతిచేతగాని అనగా ప్రసిద్ధములగుధనాగమనాది కారణము లేకుండాగాని, నిమిత్తములేకుండా అనగా ధనాగమనాదిసూచకమగు శరీరమందలి సాముద్రికలక్షణములు లేకుండాగాని, యేపురుషుడు, శరీరశోభను- శరీరవృద్ధిని- ధనమును- పొందునో లేకవీటికి వ్యత్యాసమును అనగా శరీరశోభనశించుట- శరీరముశుష్కించుట- ధనమునశించుట-వీటినిపొందునో అట్టివాడు సంవత్సరములోపలనే మృతినొందును. అనిమిత్తముగాగలిగెడి ధనాద్యుపచయమురిష్టజనకమని ప్రథమాధ్యాయమునందే జెప్పబడినది ॥౬॥

—భక్త్యాది నాశరూపరిష్టమును జెప్పుచున్నాడు.—

మూ॥ భక్తిశ్శీలం స్మృతిస్త్యాగో బుద్ధిర్బలమహేతుకం। షడేతాని నివర్తంతే షడ్భిర్మాసైర్మరిష్యతః 7

టీ॥ భక్తి- మంచిస్వభావము- జ్ఞాపకశక్తి- దాతృత్వము- సద్బుద్ధి- శరీరబలము- యీఆరున్ను నిర్నిమిత్తముగా యెవనికి నశించునో వాడు ఆరుమాసములలో మృతినొందును॥ భక్త్యాది నామనిర్దేశముచేతనే ఆరనేసంఖ్యఉపలబ్ధముగుచుండగా "షట్" అని వేరుగా చెప్పుటచే యీభక్త్యాదులారున్ను సమిష్టిగానాశమునుపొందినచో రిష్టముగునని తాత్పర్యము॥౭॥

—ధమనులు, వక్రరేఖలు, బంధుద్వేషము మొదలగువాటిని గూర్చినరిష్టమును జెప్పుచున్నాడు.—

మూ॥ ధమనీనాం పూర్వాణాంజాలమత్యర్థశోభనం। లలాటే దృశ్యతే యస్య షణ్మాసాన్నసజీవతి 8
లేఖాభిశ్చంద్రవక్రాభిర్లలాట ముపచీయతే। యస్యతస్యాయుషష్షడ్భిర్మాసైరంతం సమాదిశేత్ 9
శరీరకంపస్సంమోహోగతిర్వచనమేవచ। మత్తస్యేవోపలభ్యంతే యస్యమాసంనజీవతి 10
రేతోమూత్రపురీషాణి యస్యమజ్జంతిచాంభసి। సమాసాత్ స్వజనద్వేష్టామృత్యువారిణిమజ్జతి 11

టీ॥ పూర్వమందు లేనట్టి ధమనులయొక్క అతిసుందరమగు

జాలము (వల) యెవనిలలాటమందుకనబడునో వాడుఆరు మాసములతిక్రమింపకమును పేమరణించును ||౮|| యెవనిలలాటముబాలచంద్రునివలె వంకరయైనరేఖలచే వ్యాప్తముగునో వానికాయుష్యమారుమాసములతో సమాప్తమగునని చెప్పవలెను ||౯|| శరీరమువణకుట- వ్యామోహము- గమనము- వాక్కు- అనునవిమత్తుడగువానికివలెనే యెవనికిసంభవించునో వాడు మాసకాలములో మృతినొందును ||౧౦|| తనబంధువులతో ద్వేషించెడియేమనుజునియొక్క, రేతస్సు- మూత్రము- మలము- లనునవినీటియందు మునుగునో వాడుమాసకాలములో మృతినొందును|| "రేతః" ఇత్యాదిరిష్టము "నిష్ఠ్యూతంచపురీషంచ" ఇత్యాదిగ్రంథముచే (౮అ. ౧౮శ్లో.) చెప్పబడియేయున్నది. అయిననూయిచట సమాసమునందుంచుటచే రేతస్సు మొదలగువాటిసముదాయ మజ్జనము స్వజనద్వేషము కలిగినప్పుడుమారకమగునని భావము||౧౧||

—హస్తపాదాది శోషరిష్టమును జెప్పుచున్నాడు—

మూ|| హస్తపాదం ముఖంచోభే విశేషాద్యస్యశుష్యతః| శుష్యతేవావినాదాహాత్ సచమాసంనజీవతి 12

—నీలరాజీరూపరిష్టమును జెప్పుచున్నాడు—

మూ|| లలాటేమూర్ధ్నివస్తౌచనీలా యస్యప్రకాశతే| రాజీబాలేందుకుటిలాన సజీవితుమర్హతి 13

—♦ మసూరకారిష్టమును జెప్పుచున్నాడు.♦—

మూ॥ ప్రివాళగుటికాభాసా యస్యగాత్రే మసూరికాః। ఉత్ప ద్యాశు వినశ్యంతినచిరాత్సవినశ్యతి 14

—♦గ్రీవావమర్దాదిరిష్టమును జెప్పుచున్నాడు.♦—

మూ॥ గ్రీవావమర్దోబలం జిహ్వాశ్వయథురేవచ। బ్రిధ్నా స్యగళపాకశ్చ యస్యపక్వాంతమాదిశేత్ 15

—♦సంభ్రమాదిరూపరిష్టమును జెప్పుచున్నాడు.♦—

మూ॥ సంభ్రమోఽతి ప్రలాపోఽతి భేదోఽస్థ్నామతిదారుణః (పా॥ పర్వభేదశ్చదారుణః)। కాలపాకపరీతస్య త్రయ మేతత్ప్రవర్తతే 16

—♦ప్రమోహ- కేశలుంచనాదిరూపరిష్టమును జెప్పుచున్నాడు ♦—

మూ॥ ప్రముహ్యలుంచయేత్ (పా॥ ప్రముహ్యాన్ సంచయేత్) కేశాన్ పరిగృహ్ణాత్యతీవచ। నరస్స్వస్థవదాహారమబలః కాలచోదితః 17

టీ॥ హస్తపాదములు- ముఖము అనుయీరెండున్నూ శోషించుట- లేక హస్తపాదములుగాని ముఖముగాని తాపము లేకుండా శోషించుట- ఇట్టిలక్షణములుగలవాడు మాసకాలము

లోగామతినొందును "ఇచట" ఉ బే|| అను వచనము ముఖము
నుండి హస్తాదులకు వ్యాపించెడిశోఫను సూచించుచున్నది
||౧౨|| ఎవనికి, లలాటమందు- శిరస్సునందు- పొత్తికడుపునం
దు- బాలచంద్రునివలె వక్రముగను నీలవర్ణముగను యుండెడి
రేఖబుట్టునో అట్టివాడు మృతినొందును||౧౩|| యెవనిదేహమందు
పగడపుగుటికలవలె మశూచికపుపొక్కులుబుట్టి త్వరలోనే
నశించునో అట్టివాడు త్వరలోనే మృతినొందును||౧౪||బలీయమగు
కంఠమందలిపీడ, నాలుకయందువాపు, గుదము, ముఖము, గొంతు
వీటియొక్క పాకము. యీలక్షణములుగలవాడు మృతినొందునని
చెప్పవలెను||౧౫|| అతిసంభ్రమము-అతిప్రలాపము- యెముకలు
విరిగినట్లు భయంకరమగుపీడ (పా|| భయంకరమగుపర్వభేదము)
యీమూడున్ను చావసిద్ధముగా నున్నవానికి సంభవించును
||౧౬|| మోహమునొందుట-తలవెంట్రుకలను త్రెంపుకొనుట-ర
(పా|| తలవెంట్రుకలనుపోగుజేసుకొనుట) స్వస్థునివలెఆహార
మును తినుట- అట్లుతినినను బలహీనుడుగానుండుట- యీలక్ష,
ణములుగలవాడుమరణించును ||౧౭||

— దృష్టిః పయకరిష్టమును జెప్పుచున్నాడు. —

మూ|| సమీపేచక్షుషోః కృత్వామృగయేత్వాంగుళీకరం| స్వ
యతే పిచకాలాంధ ఊర్ధ్వగానిమిషేక్షణః 18
శయనాదాసనాదంగాత్ కాష్ఠాత్కుడ్యాదథాపివా
అసన్మృగయతేకించిత్ సముహ్యన్ కాలచోదితః 19

టీ|| రెప్పపాటులేని ఊర్ధ్వదృష్టిగలరోగి, ఉంగరముతో

కూడిన చేతిని తననేత్రములకు సమీపమున నుంచుకొని చూచు చుగూడా మృత్యువుచే అంధుడగుటవలన గానిపింపగానరాక వెదక నారంభించును. దానినెట్టెట్టులో గమనింపజేసినచో ఆశ్చర్య మునొందును. అనగా యిట్టిలక్షణములుగలవాడు మరణించునని భావము ॥౧౮॥ శయనము- ఆసనము-శరీరము- కఱ్ఱ-గోడ- యీమొదలగువాటివల్ల అనగా వాటియందు, ఏదోయొక లేనిపదార్థమును మృత్యువుచే మోహమునజెందినరోగి వెతుక నారంభించును, అనగా అట్లు వెదకెడిరోగి మరణించునని భావము ॥౧౯॥

—అనిమిత్తహాస్య- శీతపాదాదిరూపారిష్టమును
జెప్పుచున్నాడు—

మూ॥ అహాస్యహాసీసంముహ్యన్ ప్రలేఢిదశనచ్ఛదౌ। శీతపా
దకరోచ్ఛ్వాసో యోనరోన సజీవతి 20

—దృగ్భ్రమరూపారిష్టమును జెప్పుచున్నాడు.—

మూ॥ ఆహ్వయంతంసమీపస్థం స్వజనంజనమేవవా। నమహా
మోహావృతమనాః పశ్యన్నపినపశ్యతి 21

—ఇంద్రియార్థాయోగాది రూపారిష్టమును జెప్పు
చున్నాడు—

మూ॥ అయోగమతియోగం వా శరీరే మతిమాన్ భిషక్ ఖాదీ
నాంయుగపద్దృష్ట్వా భేషజంనావచారయేత్ 22

టీ॥ నవ్వుటకుతగినంతకారణములేక యేనవ్వుట, మోహ

మునొందుట, పెదవులనుమాటిమాటికి నాకుచుండుట, పాదములు-హస్తములు-నిశ్వాసవాయువులు- యిచల్లగానుండుట, యీలక్షణములుగలవాడు మరణించును. ౨౦. మహామోముచే అనగా మరణకాలమందు బుట్టెడిమోహముచే ఆవరింపబడినమనస్సుగలరోగి, సమీపమందున్న బంధుజనమునుగాని జనసామాన్యమునుగాని దూరమందున్న వానిని తెలిసికొనును. కండ్లతోచూచుచున్న వస్తువును గ్రహించలేకుండును, అనగా యిట్టిలక్షణములుగలవాడు మరణించుననిభావము. ౨౧. రోగిశరీరమందు ఖాదికార్యములగు శ్రోత్రాదీంద్రియములు లోకవ్యవహారముగా అయోగమును (గ్రహించతగినవిషయమును గ్రహించలేకుండుట) గానిఅతియోగమునుగానిబొందినచో అట్టిరోగికివైద్యుడుచికిత్సజేయగూడదు అనగా ఆరోగిమరణించుననిభావము ౨౨॥

—♦రోగప్రవృద్ధి-మనోబలక్షయాదిరూపరిష్టమును
జెప్పుచున్నాడు.♦—

మూ॥ అతిప్రవృద్ధ్యారోగాణాంమనసశ్చ బలక్షయాత్। వాస
మత్స్యజతిక్షిప్రంశరీరీదేహసంజ్ఞకం 23

—♦ వర్ణ-స్వర-అగ్నినాశాదిరూప రిష్టమును
జెప్పుచున్నాడు.♦—

మూ॥ వర్ణస్వరావగ్నిబలంవాగింద్రియంమనోబలం। హ్రీయతే
సుక్షయేనిద్రానిత్యాభవతివా నవా 24

టీ॥ రోగములు మిక్కుటముగా వృద్ధిజెందుటచేతను న్నూమనోబలమున్నూ చకారముచేశరీరబలమున్నూ నశించుట

చేతనున్నా జీవాత్మ తనకు గృహమువలె వాసయోగ్యముగా నున్న శరీరమును అతిత్వరగా విడిచిపెట్టును॥౨౩॥ ప్రాణములు నశించుసమయమున, శరీరకాంతి- కంఠస్వరము- జఠరాగ్ని బలము- వాగ్బలము- ఇంద్రియబలము- మనోబలము-యినశించును, నిద్రనిత్యముగాసంభవించును, లేక బొత్తిగానిద్రపట్టకుండును॥౨౪॥

—♦ భిషగ్భేషజాదిద్వేషరూపరిష్టమునుజెప్పుచున్నాడు. ♦—

మూ॥ భిషగ్భేషజపానాన్న గురుమిత్రద్విషశ్చయే। వశగాస్స్యుస్సర్వే తేబోద్ధవ్యాస్సమవర్తినః 25

—♦ భిషగాదిద్వేష్టల రోగమసాధ్యమనియూ వారి అన్నాదులనుగ్రహించువారికిగూడ రిష్టముగలుగునని యూజెప్పుచున్నాడు.♦—

మూ॥ ఏతేషురోగః క్రమతే భేషజంప్రతిహన్యతే। నైషామన్నాని భుంజీతనచోదకమపిస్పృశేత్ ॥26॥

టీ॥ వైద్యుడు- ఔషధము- పానయోగ్యద్రవ్యము- అన్నము గురువులు- స్నేహితులు-వీటిని ద్వేషించినవారుయమునకువశవర్తులగుదురు అనగా మృతినొందుదురు॥ కొందరు సమవర్తిశబ్దముచే కాలమృత్యువును జెప్పుచున్నారు;చకారముచే చెప్పిన- చెప్పబోయ్యేడి- సర్వారిష్టములనుగ్రహించుచున్నారు; అందుచే సర్వారిష్టములు కాలమృత్యువునకు నంభ

వించుచనిరిష్టమును వర్ణించుచున్నారు ॥ ౨౫ ॥ యీ వైద్యాదులను ద్వేషించినవారియందుయీ ద్వేషముగలిగినవెంటనే రోగము ప్రారంభమగును, వీరియందు బాగుగా ప్రయోగింపబడినఔషధము కూడా పనిజేయజాలదు. వీరిఅన్నమును పరిగ్రహించకూడదు నీటినిగూడా త్రాగకూడదు, అట్లు చేసినచో చేసినవారికిగూడ తరచుగారిష్టములు సంభవించును ౨౬ ॥

—♦ ఆయుస్సద్భావప్రాముఖ్యతనుజెప్పుచున్నాడు, ♦—

మూ॥ పాదాస్సమేతాశ్చత్వారస్సంపన్నాస్సాధకైర్గుణైః ।
వ్యర్థాగతాయుషో, ద్రవ్యంవినానాస్తి గుణోదయః 27

టీ॥ చికిత్సయొక్క నాలుగు పాదములున్నూ ప్రశస్తావదాతత్వాది పదహారుగుణములతో కూడుకొన్నవైననూ గతాయుష్కునియందు నిరర్థకములగును, యిందులకు కారణమేమన:— కారణాభావమందు కార్యాభావముండునుగాన, కార్యభూతమగు ఆరోగ్యమనెడి గుణముయొక్క ప్రాదుర్భావము కారణభూతమగుఆయుష్యమనెడి ద్రవ్యములేకుండినచో కలుగనేరదు, అట్టి ఆయుష్యము యీ గతాయుష్కునకు లేమిగనుక వీనియందు చికిత్సఫలించనేరదు ॥ ౨౭ ॥

—♦ ఆయుర్జ్ఞానఫలమును జెప్పుచున్నాడు. ♦—

మూ॥ పరీక్ష్యమాయుష్షిషజానీరుజస్యాతురస్యచ। ఆయుర్జ్ఞానఫలంకృత్స్నమాయుర్వేదేహ్యనువర్తతే 28

టీ॥ ఆరోగ్యవంతునకున్నూ రోగికిన్నీ వైద్యుడు ఆయుష్యమును పరీక్షించవలెను. అట్లు పరీక్షించుటవల్లగలిగిన ఆయుర్జ్ఞానమునకు ఫలభూతమగు సర్వాయుష్యమును పురుషుడు పొందుచున్నాడు, యెట్లన:—ఆయుర్జ్ఞానమనగా, వీడుగతాయుష్కుడు. వీడుఅగతాయుష్కుడు- అనెడిజ్ఞానము, అట్టిజ్ఞానమువల్ల అగతాయుష్కునకు చికిత్సను జేసినచో వానిఆయుష్య మురక్షింపబడుట మూలమునవాడు సర్వాయుష్యమును బొందుచున్నాడు, గనుక ఆయుర్జ్ఞానమునకు ఆయుష్యము ఫలమనిచెప్పెడిమాట సంగతముగానున్నది ॥ ౨౮॥

—♦ అరిష్టలక్షణమును జెప్పుచున్నాడు. ♦—

మూ॥ క్రియాపథమతిక్రాంతాః కేవలం దేహమాశ్రితాః। చిహ్నం
కుర్వంతితద్దోషాయదరిష్టంనిరుచ్యతే 29

ఇత్యగ్నివేశకృతే తంత్రేచరకప్రతిసంస్కృతే అణుజ్యోతీయేంద్రియంనామ ఏకాదశోధ్యాయః॥

టీ॥ చికిత్సామార్గము నతిక్రమించినట్టిన్నీ అనగా చికిత్సకుసాధ్యముకానట్టిన్నీ కేవలము దేహమునాశ్రయించినట్టి వాతాదిదోషములు, యేలక్షణమునుబుట్టించునో అట్టిలక్షణము అరిష్టమనిజెప్పబడుచున్నది॥ ఇయ్యాదిదూతాది గతరిష్టమునకు లక్షణము కాజాలదు, కానిశరీరరిష్టలక్షణమగుచున్నది. అందుచేలక్షణమునకువ్యాప్తిని అనగా సాహచర్యనియమమును చెప్పవలెను లక్షణమ

నగా లింగము, అదిసర్వరిష్టములకున్నూ వ్యాపకముగా అనగా నియతముగానున్నది. యెట్లన:— "అంతర్గతస్యలింగం" ఇతి (అవ్యక్తముగ రిష్టమునకు లింగమనగా సాధ్యసాధక హేతువు యేదకలదో) అది "ఇంద్రియము" అనెడిపదముచే జెప్పబడినది ఇంద్రియపదమునకు ప్రథమాధ్యాయారంభమున వ్యాఖ్య చేయ బడెను. (యింతవరకు చెప్పిన వాక్యముల భావమేమన:— యెచ్చ టెచ్చటలింగము అనగా యింద్రియము లేకలక్షణముంనునో అచటచ్చట రిష్టమున్నదిఅనెడి వ్యాప్తి అనగా సాహచర్యనియ మముగలుగుచున్నది. యీవ్యాప్తిజ్ఞానముచే దూతాదిగతరిష్ట ములు- శరీరరిష్టములుగూడ సాధ్యములగుచున్నవి. ఆసందర్భ మున మూలమందలి "కేవలం దేహం" అనువచనమునకు లింగ శరీరమున్నూ "దోషాం" అనుపదమునకు అధర్మాదులున్నూ ఉపలక్షకములగుచున్నవి. అందుచే దైవకృతములగు దూతాది గతరిష్టములు పై జెప్పిన వ్యాప్తిజ్ఞానముచే సాధ్యములగుననిభావము ఓయి! రిష్టమునునదినిర్నిమిత్తముగా బుట్టునని ఇదివరలో జెప్పి ఇప్పు డిచట దోషమువల్లబుట్టునని జెప్పుట విరోధముకాదాయను శంక గలుగవచ్చును, అయితే, నిర్నిమిత్తపదమునకు అవిజ్ఞాతనిమిత్తమని యర్థము జెప్పినచో కారణముండియూ లేనట్లు భాసించు చున్నదే గాని వాస్తవమున కారణము లేకపోలేదని అర్థముగమనించును. అందువల్ల విరోధపరిహారముగుచున్నది॥ ౨౮॥

ఇట్లు "వైద్యవల్లభ" రాణీ వెంకటాచలపతిప్రసాద శాస్త్రికృతమగు "సుషమ" యనెడి చరకీయేంద్రి యస్థానైకాదశాధ్యాయాంధ్రటీక ముగిసెను.

# ఇంద్రియస్థానము

## ద్వాదశాధ్యాయము.

మూ॥ అథాతో గోమయచూర్ణీయ మింద్రియం వ్యాఖ్యాస్యామః 1

ఇతిహస్మాహ భగవానాత్రేయః 2

—♦గోమయచూర్ణాభ చూర్ణవిషయకరిష్టమును జెప్పుచున్నాడు♦—

మూ॥ యస్యగోమయచూర్ణాభం చూర్ణం మూర్ధనిజాయతే సస్నేహం భ్రశ్యతే చైవమాసాంతంతస్యజీవితం 3

—♦విక్రుతిధావనరూపరిష్టమును జెప్పుచున్నాడు.♦—

మూ॥ నిక్షన్నివయః పాదాచ్చ్యుతాంసః పరిధావతి। విక్రుత్యా నసలోకేఽస్మిన్ చిరంవసతిమానవః 4

—♦ప్రాగురశ్శోషరూపరిష్టమును జెప్పుచున్నాడు.♦—

మూ॥ యస్యస్నాతానులిప్తస్యపూర్వం శుష్యత్యురోభృశం ఆర్ద్రేషుసర్వగాత్రేషుసోఽర్ధమాసంనజీవతి 5

టీ॥ అనంతరమందు అనగా అణుజ్యోతీయేంద్రియమును

ప్పినపిదప పారిశేష్యముగుటచే అనగా మిగిలినదగుటచే గోమయ
చూర్ణీయమును జెప్పుచున్నారము (గోమయచూర్ణమువంటి
శిరస్సునందలిచూర్ణమును పురస్కరించుకుని యీఅధ్యాయము
చెప్పబడినదిగాన దీనికిగోమయచూర్ణీయమను పేరుగలిగెను॥౧॥
ఇతిహాస్మేతిఆగమశుద్ధిబోధకవాక్యము॥౨॥ యెవనికిశిరస్సునం
దుగోమయచూర్ణమువంటి చూర్ణము (చుండు) చమురుతో
గూడినదిగా బుట్టిరాలుచుండునో వాడుమాసకాలములోమృతి
నొందును॥3॥ యెవడుజారినభుజశిరస్సులుగలవాడై పాదములు
పరస్పరము ఒరిపిడిచేయునట్లువికారముగా పరుగెత్తునో అట్టివా
డుయీలోకమునచిరకాలము బ్రతుకనేరడు అనగా మరణించు
ననిభావము॥ వికృత్యాఅని చెప్పుటచే పాదాద్యవఘర్షణాదు
లను నిషేధించుచున్నాడు॥౪॥ స్నానముచేసి శరీరమంతకూ
గంధముపూసికొనినయేమనుజునకు ఇతరశరీరభాగములు చమ్మ
గానున్ననూ వక్షస్థలముముందుగనే ఖుక్కటముగాయెండిపోవు
నోఅట్టివాడుపదిహేనురోజులుకూడాజీవించుటదుర్లభము॥ 'పూ
ర్వమురశ్శుష్యతి" అనువచనముచేతనే మిగిలినశరీరభాగముచమ్మ
గానుండునని తెలియుచుండగా తిరుగా "ఆర్ద్రేషుసర్వగాత్రేషు"
అనిచెప్పుటవల్లమిగిలినశరీరభాగమందలి ఆర్ద్రభావము విశేషము
గానున్నట్లుసూచింపబడుచున్నది॥౫॥

—•ఔషధవిషయకరిష్టమును జెప్పుచున్నాడు.•—

మూ॥ యముద్దిశ్యాతురంవైద్యః సంవర్తయితుమౌషధం
(పా॥సంపాదయితుమౌషధం)॥ యతమానో నశక్నోతి

దుర్లభం తస్య జీవితం 6

ప్రజ్ఞాతం బహుశః సిద్ధం విధివచ్చావచారితం।

నసిధ్యత్యౌషధం యస్య నాస్తి తస్య చికిత్సితం 7

—◆ఆహారవిషయకరిష్టమును జెప్పుచున్నాడు.◆—

మూ॥ ఆహారముపయుంజానో భిషజా సూపకల్పితం। యః ఫలం

తస్య నాప్నోతి దుర్లభం తస్య జీవితం 8

టీ॥ యేరోగనిగూర్చి వైద్యుడు ఔషధమును సాధించుటకు(పా। సంపాదించుటకు) తగుయత్నముచేసియు నిష్ఫలప్రయత్నుడగునో అట్టిరోగి బ్రతుకుట దుర్లభము అనగా మరణించును।౬॥ శాస్త్రముచేత తెలుసుకోబడినట్టిన్ని బహుప్రకారములుగా సిద్ధమైనట్టిన్ని అనగా స్వరూపస్వభావములచే తెలుసుకోబడినట్టిన్ని యథాశాస్త్రముగా ఉపయోగపరచబడినట్టి ఔషధము యేరోగికి రోగమును బోగొట్టజాలదో అట్టిరోగికి చికిత్సయే లేదు అనగా వాడుమరణించునని భావము ॥౭॥ యేరోగి, వైద్యుడుచెప్పినట్లుగా పథ్యకరమగు ఆహారమును సేవించుచుండియు దానిఫలమును అనగా అరోగ్యమును పొందడో అట్టివాడుజీవించుటదుర్లభము అనగా మరణించును. యీశ్లోకము రోగివిషయమగుటచే "షట్పంచగుణసంపన్నం" ఇత్యాదిస్వస్థవిషయకవచనమునకు పునరుక్తదోషముపట్టజాలదు ॥౮॥

—◆దూతాధికారమును జెప్పుచున్నాడు.◆—

మూ॥ దూతాధికారే వక్ష్యామో లక్షణాని ముమూర్షతాం।

యానిదృష్ట్వా భిషక్ప్రాజ్ఞః ప్రత్యాఖ్యాయాదసంశయం 9

ముక్తకేశే థవానగ్నే రుదతి(పా॥ వ్యజతి) అపవిత్రే థవా। భిషగాఖ్యాగతం దృష్ట్వాదూతంమరణమాదిశేత్ 10

సుప్తేభిషజియే దూతాఃఛిందత్యపిచభిందతి। ఆగచ్ఛంతిభిషక్ తేషాం నభర్తారమనువ్రజేత్ 11

జుహ్వత్యగ్నింతథాపిండం పితృభ్యోనిర్వపత్యపి। వైద్యే దూతాశ్చఆయాంతి తేఘ్నంతిప్రజిఘాంసవః 12

టీ॥ ప్రాజ్ఞుడగు వైద్యుడు యేలక్షణములనుజూచి రోగిని సంశయములేకుండా ప్రత్యాఖ్యానము జేయునో అనగా రోగి బ్రతుకడనినిస్సంశయముగా జెప్పునో అట్టిముమూర్షులక్షణముల నుయీదూతాధ్యాయములో జెప్పుచున్నారము ॥౯॥ వైద్యుడు; తలవిరబోసుకొనినపుడుగాని- దిసమొలగా యున్నపుడు గాని- యేడ్చుచున్నపుడుగాని- (పా॥ శ్రమపడివిశ్రాంతితీసుకొనినసమయమునగాని) అపవిత్రుడుగానున్నపుడుగాని వచ్చిన దూతనుజూచిరోగికిమరణముకలుగుననినిశ్చయించవలెను ॥౧౦॥ వైద్యుడు; నిద్రబోవునప్పుడుగాని- దేనినైనా నరకునపుడుగాని లేక బద్దలుకొట్టునపుడుగాని- దూతలువచ్చినయెడల వైద్యుడు రోగికడకుబోవ జనదు అనగా రోగిమరణించుననిభావము॥౧౧॥ వైద్యుడు; అగ్నియందుహోమము చేయునపుడుగాని పితృదేవతలకుపిండములనిచ్చునపుడుగాని-యేదూతలువచ్చెదరో ఆదూతలుఘాతకులువలెనేరోగినిజంపెదరు అనగాఅట్టిసమయములలో దూతలువచ్చినచోరోగిమరణించుననిభావముదూతలురోగికిఘాతకులుకానేరరు, తమశక్తిచేతరోగినిచంపనేరరు,అయితేఅట్లు చెప్ప

టయెందుకనగా:—దూతలురోగియొక్క హితమునేకోరుచుందురు అయిననూ రోగియెట్లునశించునో అప్రీకారము రోగియొక్క దైవముచేతనే ప్రేరితులైవచ్చినట్టి ఆదూతలు ఘాతకులువలె (రోగిమరణమునకు సూచకులగుటమూలమున) రోగినిజంపుచున్నారు. అందుచే "ఘ్నంతిప్రజిఘాంసవః" అని అపాత్రదృష్ట్యా చెప్పబడినది! గనుక "ప్రజిఘాంసవఇవ" అనిఇవశబ్దము అవ్యక్తముగానున్నదని గ్రహించవలెను॥౧౨॥

మూ॥ కథయత్యప్రశస్తానిచింత యత్యథవాపునః। వైద్యేదూతా మనుష్యాణామాగచ్ఛంతిముమూర్షతాం 13
మృతదగ్ధవినష్టాని భజతివ్యాహరత్యపి। అప్రశస్తానిచాన్యానివైద్యేదూతాముమూర్షతాం 14
వికారసామాన్యగుణేదేశేకాలేథవాభిషక్। దూతమభ్యాగతంద్రృష్ట్వానాతురంతముపాదశేత్ 15

టీ॥ వైద్యుడుఅమంగళవచనములను చెప్పుచుండగా గాని లేక ధ్యానించుచుండగాగాని దూతలువచ్చినచో రోగిమృతినొందును ॥౧౩॥ మరణించెను, కాలిపోయెను, నశించెను,, యీమొదలగుఅమంగళవచనములను వైద్యుడు పలుకుచుండగాగాని అమంగళక్రియలుచేయుచుండగాగాని దూతలువచ్చినచో రోగిమరణించును ॥౧౪॥ వైద్యుడురోగసమాన దేశముందుండగాగాని (అనగార క్తపిత్తరోగమనిదూత తెలుపవచ్చిన సమయములో వైద్యుడు అగ్నిసమీపమునందుండుట) లేకరోగతుల్యకాలము (అనగా రక్తపిత్తరోగమును తెలుపుటకు దూత వైద్యునికడకు వచ్చినకాలము మధ్యాహ్నమగుట] అట్టికాలమందుగాని దూత

లు వైద్యునికడకు వచ్చిరేని యారోగినుద్దేశించి దూతలువచ్చి రో ఆరోగికిచికిత్స జేయగూడదు, అనగా ఆరోగిమృతినొందునని భావము ||౧౫||

—♦దూతలనాశ్రయించిన దోషములను జెప్పుచున్నారు.♦—

మూ॥ దీనభీతద్రుతత్రస్తాం మలినామసతీం స్త్రియం। త్రీన్ వ్యాకృతాంశ్చ షండాంశ్చ దూతాన్ విద్యాన్ముమూర్షతాం 16
అంగవ్యసనినం దూతం లింగినం వ్యాధితం తథా। సంప్రేక్ష్య చోగ్రకర్మాణం న వైద్యో గంతుమర్హతి 17
ఆతురార్థమనుప్రాప్తం ఖరోష్ట్రరథవాహనః। దూతం దృష్ట్వా భిషగ్విద్యాత్ ఆతురస్య పరాభవం 18
పలాలబుసహస్తా (పా॥ మాంసా) స్థికేశలోమనఖద్విజాన్॥ మార్జనీంముసలంశూర్పం ఉపానచ్చర్మలిచ్యుతాః 19

తృణకాష్ఠతుషాంగారం స్పృశంతో లోష్టమశ్మ చ। తత్పూర్వదర్శనేదూతా వ్యాహరంతి ముమూర్షతాం 20
యస్మింశ్చదూతే బ్రువతి వాక్యమాతుర సంశ్రయం। పశ్యేన్నిమిత్తమశుభం తం చ నానువ్రజేద్భిషక్ 21
తథా వ్యసనినం ప్రేతం ప్రేతాలంకారమేవ వా। భిన్నం దగ్ధం వినష్టం వా తద్వాదీని వచాంసి వా 22
రసో వా కటుకస్తీవ్రో గంధో వా కౌణపో మహాన్। స్పర్శో వా విపులః క్రూరో యద్వాన్యదశుభం భవేత్ 23
తత్పూర్వమభితో వాక్యం వాక్యకాలేఽథవా పునః దూతానాం వ్యాహృతం శ్రుత్వా ధీరో మరణమాదిశేత్ 24

టీ॥ దైన్యము- భయము- తొందర- బెదరుట, మాలిన్యము, అమాంగళ్యము, యీలక్షణములుగలిగి దూతగావచ్చిన స్త్రీయున్నూ, మూడుసంఖ్యగలదూతలున్నూ అనగా ముగ్గురుదూతలున్నూ, వికారాకృతిగల దూతలున్నూ, నపుంసకదూతలున్నూ, వీరలు చావసిద్ధముగానున్న రోగియొక్క దూతలని గ్రహించవలెను అనగా యిట్టిదూతలనుబట్టి రోగిమరణించునని తెలియవలెను ॥౧౬॥ అంగవైకల్యముగలవాడు, పాషండుడు, వ్యాధిగ్రస్తుడు, మారణక్రియమొదలగు అకార్యములను జేయువాడు, యిట్టిలక్షణములుగల దూతనుజూచి వైద్యుడురోగికడకు బోవంజనదు॥౧౭॥ గాడిదె- ఒంటె- వీటినెక్కివచ్చినదూతనుజూచి వైద్యుడురోగియొక్క పరాభవమును తెలుసుకొనవలెనుఅనగా రోగిజీవించడని యెరుంగవలెను॥౧౮॥ పూరికర్ర- ఊక- సీసము(పా॥ మాంసము)ఎముకలు- తలవెంట్రుకలు- రోమములు గోళ్లు- దంతములు- చీపురుకట్ట- రోకలి- చాట- చెప్పులుజోడు- చర్మము- చేతినుండిజారినద్రవ్యము గడ్డిపరక- కర్ర- పొట్టు- నిప్పులు- మట్టిపెల్లు- రాయి- యీద్రవ్యములను దూతలువైద్యుని ప్రథమదర్శనమందు తాకుచూ రోగినిగూర్చి యేదేనిచెప్పిరేని ఆరోగిమరణించును ॥౧౯- ౨౦॥ దూతరోగినుద్దేశించి వాక్యమునుజెప్పుచుండగా వైద్యుడుదుశ్శకునమును

భావము "సుహృదః అని చెప్పుటచే శత్రువులచే ద్వేషమువల్ల చేయబడిన ప్రీతికృత్యములు రిష్టములు కాజాలవని సూచింపబడినది" ||3౬|| ఏరోగియింట, అన్నము (యీపదము క్షీరాదులకుకూడ ఉపలక్షకము) నాశమును బొందునో - జ్వాలను చల్లార్చుటకు తగిన గాలిలేని స్థలమందు ఇంధనములతో గూడియుండియూ అగ్ని చల్లారునో అట్టిరోగికి చికిత్సలేదు. అనగా రోగి మరణించునని భావము ||3౭|| ఏరోగియింట, మూకుడు_గిన్నె - మొదలగుపాత్రలు మిక్కుటముగా బ్రద్దలగుట - పడిపోవుట - సంభవించునో వాడు జీవించనేరడు ||3౮||

— ఇంతవరకూ 12 అధ్యాయములలో జెప్పిన విషయమును సంగ్రహముగా సుబోధకొరకు చెప్పుచున్నాడు. —

మూ॥ యద్ద్వాదశభిరధ్యాయైర్వ్యాసతః పరికీర్తితం । ముమూర్షతాం మనుష్యాణాం లక్షణం జీవితాంతకృత్. 3౯
తత్సమాసేన వక్ష్యామః పర్యాయాన్తరమాశ్రితం। పర్యాయవచనం హ్యర్థవిజ్ఞానాయోపపద్యతే. 40
ఇత్యర్థం పునరేవేయం వివక్షా నో విధీయతే । తస్మిన్నేవాధికారే యత్ పూర్వమేవాభిశబ్దితం. 41

టీ. చావసిద్ధముగానున్న మనుజులయొక్క ప్రాణనాశకములగు యేలక్షణజాతము 12 అధ్యాయములలో విపులముగా చెప్పబడినదో ||3౯|| దానిని పర్యాయపదములతో సంక్షేపముగా జెప్పుచున్నాము. ఒకమారుచెప్పినదానికి పర్యాయములను

చెప్పట; శబ్దమందలి అనేకార్థబోధక సామర్థ్యమునుబట్టి మొద
ట చెప్పిన వాక్యములందు గలిగిన సందేహమిథ్యాజ్ఞానాదులు
నశించి అర్థవిజ్ఞానము కలుగుట కొరకేయని తెలియవలెను,
(ఇందువల్ల పునరుక్తదోషములేదని యెరుంగవలెను.) ౪౦ ఇం
దునిమిత్తమౌ ఆలక్షణజాత విషయక అధికారమందు ప్రథమము
న యేవిషయము (మాంచే) చెప్పబడినదో దానినిగూర్చియే
తిరుగా యీ మావివక్ష, చేయుబడుచున్నది. అనగా దానిని
తిరుగాచెప్పుచున్నారని భావము. ౪౧

మూ॥ వసతాంచరమంకాలం శరీరేషు శరీరిణాం। అభ్యాగ్రా
ణాం వినాశాయ దేహేభ్యః పరివివత్సతాం 42
ఇష్టాం స్తితిక్షతాం ప్రాణాన్ కాంతంవాసంజహాసతాం।
తంత్రయంతేరిషు భిన్నేషుత మోఽంత్యం పరివివక్షతాం
వినాశాయే హరూపాణి యాన్యవస్థాంతరాణిచ। భవం
తితానివక్ష్యామి యథోద్దేశం యథాగమం. 44
ప్రాణాస్సముపతప్యంతే విజ్ఞానము పరుధ్యతే। వమంతి
బలమంగాని చేష్టా వ్యుపరమంతిచ 45
ఇంద్రియాణివినశ్యంతి ఖిలీభవతిచేతనా। ఔత్సుక్యంభజ
తెసత్వంచే తోభీరావిశత్యపి 46
స్మృతిస్త్యజతిమేధాచహ్రీశ్రియౌ చాపసర్పతః। ఉపప్లు
వం తెపాప్మానః ఓజస్తేజశ్చనశ్యతి 47
శీలంవ్యావర్తతేఽ త్యర్థంభక్తిశ్చపరివర్తతే వికిృయంతె
ప్రతిఛాయాశ్ఛా యాశ్చవికృతింప్రతి 48

చెట్లందురు)-ధ్వజస్తంభములు - జండాలు- ఫూర్ణకుంభములు (పా॥ ధూళులు) ఇవిపడుట - మరణవార్త, అనిష్టవార్త, ఇవి వినవచ్చుట-తనశరీరమందు దుమ్ము, ధూళి ఇవిపడుట ॥౨౮॥ పిల్లి, కుక్క, సర్పము ఇవితన మార్గమున కడ్డముగాబోవుట-క్రూరములగు మృగములు, పక్షులు (అనగా నక్కలు, గద్దలు మొదలగునవి) వీటికూతలు వినబడుట - తాను దీప్తదిక్కుగా బోవుట (దీప్తదిక్కు అనగా సూర్యుడున్న దిక్కు లేక దక్షిణ దిక్కు) ॥౨౯॥ మంచము మొదలగు శయనములు, పీటమొదలగు ఆసనములు, రథములు యివి శూన్యములుగా గనబడుట యీ చెప్పినవన్నియు అమంగళకరములగు ఉత్పాతములు॥30॥ ఇట్టిఉత్పాతములు మార్గమున కనపించినను లేక రోగియింట సంభవించినట్లు విన్నను వైద్యుడు రోగివద్దకుబోవంజనదు॥3౧॥ వైద్యులచే నిందింపబడినట్టిన్ని వైద్యుడు రోగియింటికి బోవుసమయమున గలుగునట్టి ఉత్పాతగణము నిట్లు చెప్పితిని; ఇటుపిమ్మట యీ చెప్పబోయెడి, చావసిద్ధముగానున్న రోగియొక్క ఇంటి అవస్థను తెలుసుకొనవలెను ॥3౨॥

—♦ చావసిద్ధముగానున్న రోగియొక్క గృహావస్థను జెప్పుచున్నాడు. ♦—

మూ॥ ప్రవేశేపూర్ణకుంభాగ్ని మృద్బీజఫల సర్పిషాం । వృషబ్రాహ్మణ రత్నాన్న దేవతానాం వినిర్గతిం 33
అగ్నిపూర్ణాని పాత్రాణిభిన్నాని విశిఖానిచ (పా॥ విశికానిచ) । భిషఙ్మమూర్ఛితాంవేశ్మప్రవిశన్నేవపశ్యతి34

ఛిన్నభిన్నాన దగ్ధానిభగ్నానిమృదితానిచ। దుర్బలాని
చసేవంతేము మూర్ఘోర్వైశ్మికాజనాః 35
శయనం వసనంయానం నమన్యంవాఽపి పరిచ్ఛదం। ప్రేతవ
ద్యస్య కుర్వంతిసుహృదః ప్రేతఏవసః 36
అన్నంవ్యాపద్యతే త్యర్థం జ్యోతిశ్చైవోపశామ్యతి।
నివాతే సేంధనం యస్యతస్యనాస్తి చికిత్సితం 37
ఆతురస్యగృహేయస్య భిద్యంతేవాపతంతివా। అతిమా
త్రమమత్రాణి దుర్లభంతస్యజీవితం 38

టీ॥ వైద్యుడు రోగియింట ప్రవేశించునపుడు, పూర్ణ కుంభములు - అగ్ని - మన్ను - బీజములు (విత్తులు) - ఫలములు - నెయ్యి - వృషభము - బ్రాహ్మణులు- రత్నములు- అన్నము - దేవతలు - యివి రోగియింటనుండి బైటకుపోవుచుండుట ॥33॥ వైద్యుడు రోగియింట ప్రవేశించినతోడనే, అగ్నితోనింపబడిన పాత్రలు - బద్ధలైన లేక ముక్కలైన (పా॥ శూన్యములైన) పాత్రలు - యివి కనబడుట యీలక్షణములనుబట్టి రోగి మరణించునని తెలియవలెను ॥34॥ రోగియింటనున్న పరిజనము, భిన్నమైన - బ్రద్దలైన - దగ్ధమైన- విరిగిపోయిన - నలిగిపోయిన - జీర్ణమైన - యిట్టిలక్షణములుగల పదార్థములను సేవించుటనుబట్టి రోగి మరణించునని యెరుంగవలయును ॥35॥ మంచము - వస్త్రము - యానము - ఇతరఉపకరణములు - యీ మొదలగువాటిని రోగియొక్క స్నేహితులు ప్రేతకుచేసినట్లు యేరోగికి చేయుదురో అట్టిరోగి ప్రేతమే యని యెరుంగవలెను. అనగా రోగి మరణించునని

జూచినచో రోగివద్దకుబోవంజనదు ॥౨౧॥ ఆదుశ్శకునములెవ్వి యనిన:—దుఃఖముతో కూడినవాడు- శవము- శవమునకలంకరించెడి అలంకారము- బద్దలైన లేక కాలిన లేక నశించిన పదార్థము- వీటినిచూచుట, ఇట్టిద్రవ్యములను బోధించెడిమాటలనువినుట, కారమైనట్టిన్ని ఇంద్రియములకు ద్వేజకమైనట్టి రసము నాస్వాదించుట, సహించరాని శవగంధము నాఘ్రాణించుట, తీవ్రమైనట్టిన్ని ఇంద్రియోద్వేజకమైనట్టి స్పర్శము ననుభవించుట. ఇంకనూ, యిట్టికూరమైన శకునములుగలుగుట, ఇవన్నియూ దుశ్శకునములనంబడును. యీదుశ్శకునములు, రోగినిగూర్చి దూతచెప్పెడివాక్యమునకు ముందుగాగాని పూర్వాపరములయందుగాని. వాక్యసమకాలమందుగాని కనుపించినచో అట్టివాక్యమును విని బుద్ధిమంతుడగువైద్యుడు రోగికిమరణమును నిర్దేశించవలెను ౨౨-౨౪

—♦ పథ్యము-రోగులు, వీటిఉత్పాతములను జెప్పుచున్నాడు ♦—

మూ॥ ఇతిదూతాధికారోఽయముక్తః కృత్స్నముమూర్తితాం । పథ్యాతురకులానాంచ వక్ష్యామ్యాత్పాతికం
పునః 25
అవక్షుతమధోత్కృష్టం స్ఖలనం పతనంతథా । ఆక్రోశ
స్సం ప్రహారోవా ప్రతిషేధోవి గర్హణం 26
వస్త్రోష్ణీషోత్తరాసంగఛత్రోపానద్యుగాశ్రయం । వ్య
సనా దర్శనం చాపి మృతవ్యసనినాంతథా 27
చైత్యధ్వజ పతాకానాం పూర్ణానాం ప్రాః చూర్ణా

నాం) పతనానిచ । హతానిష్ట ప్రవాదాంశ్చభూషణాం
భస్మపాంశుభిః  28
పథిచ్ఛేదోబిడాలేన శునాసర్పేణవాపునః । మృగద్విజా
నాం క్రూరాణాం గిరోదీప్తాందిశం ప్రతి  29
శయనాసనయానానాముత్తానానాం ప్రదర్శనం। ఇత్యే
తాన్య ప్రశస్తాని సర్వాణ్యాహుర్మనీషిణః  30
ఏతాఃపథి వైద్యేన పశ్యతా ౽ తురవేశ్మని । శృణ్వ
తాచనగంత వ్యంతదాగారం విపశ్చితా  31
ఇత్యౌత్పాతిక మాఖ్యాతం పథివైద్య విగర్హితం। ఇమా
మపిచబుధ్యేత గృహావస్థాం ముమూర్షతాం  32

టీ॥ ఇట్లు చావసిద్ధముగానున్న రోగులయొక్క దూతల నుద్దేశించి చెప్పతగిన విషయమును చెప్పితిని; ఇటుపిమ్మట, పథ్యము-రోగికుటుంబము వీటినిగూర్చిన ఔత్పాతికమును అన గారిష్టసూచక నిమిత్తములనుగూర్చి చెప్పతగిన గ్రంథమును జెప్పుచున్నాను ॥౨౭॥ తుమ్ము - భయముజెంది యేడ్చుట - తొట్రుపాటుపడుట - క్రిందబడుట - తిట్లుతిట్టుట - దెబ్బలాడుకొనుట - వెళ్ళవద్దు, చేయవద్దు యీ మొదలుగాగల నిషేధవాక్యము - వినబడుచుట ॥౨౮॥ వస్త్రము, తలపాగా, ఉత్తరీయము, గొడుగు, చెప్పులజోడు వీటి నాశ్రయించిన వ్యసనములనగా చిరిగిపోవుట కాలిపోవుట మొదలగునది - శవమును చూచుట-నికలాంగులను లేకకలహించువారలనుజూచుట॥౨౯ చైత్యవృక్షములు (అనగా గ్రామోపకంఠమందు గ్రామస్థులు కూర్చుండుటకు పాతబడిన వృక్షసామాన్యములు వీటినేచ్చ

శుక్రంప్రచ్యవతేస్థానాదున్మార్గంభజతేనిఃక్షయంమాం
సాసగచ్ఛంతి గచ్ఛత్యసృగుపక్షయం 49

ఊష్మాణః ప్రళయంయాంతి విశ్లేషంయాంతి సంధయః
గంధావికృతితాంయాం తిభేదంవర్ణస్వరౌతథా 50

వైవర్ణ్యం భజతేకాయః కాయశ్ఛిద్రం విశుష్యతి ధూమ
స్సంజాయితే మూర్ధ్ని దారుణాఖ్యశ్చచూర్ణకః 51

సతతస్పందనా దేశాశ్శరీరేయే భిలక్షితాః తే స్తంభాను
గతాస్సర్వేనచలంతికథంచన 52

గుణాశ్శరీర దేశానాం శీతోష్ణమృదుదారుణాః విపర్యా
సేనవర్తంతే స్థానేష్వన్యేషు తద్విధాః 53

నఖేషుజాయతే పుష్పం పంకోదంతేషుజాయతే జటా
పక్ష్మసుజాయంతే సీమంతాశ్చాపి మూర్ధని 54

భేషజానినసంవృత్తిం ప్రాప్నువంతి యథారుచి యాని
చాప్యుపపద్యంతే తేషాంవీర్యం నసిధ్యతి 55

నానాప్రకృతయః క్రూరాః క్రియాశ్చవి విధాశ్రయాః
క్షిప్రం సమభివర్తంతే ప్రతిహత్యబలౌజసీ 56

శబ్దస్స్పర్శో రసోరూపం గంధశ్చేష్టావిచింతితం ఉత్ప
ద్యంతే శుభాన్యేవ ప్రతికర్మ ప్రవృత్తిషు 57

దృశ్యంతే దారుణాస్స్వప్నా దౌరాత్మ్యముపజాయతే
ప్రేష్యాః ప్రతీపతాంయాంతి ప్రేతాకృతి రుదీర్యతే 58

ప్రకృతిర్హీయతే త్వర్థం వికృతిశ్చాభివర్ధతే కృత్స్న
మౌత్పాతికం ఘోరమరిష్ట ముపలక్ష్యతే 59

ఇత్యేతాని మనుష్యాణాం భవంతి వినశిష్యతాం లక్ష
ణాని యథోద్దేశం యాన్యుక్తాని యథాగమం 60

టీ॥ విశేషకముచే ప్రతిజ్ఞ చేయుచున్నారు (విశేషక మనగా శ్లోకత్రయాన్వయము) దేహములయందు చరమకాలమున వసించుచున్నట్టిన్ని అనగా పక్వదశను పొందినట్టిన్ని దేహనాశముకొరకు శరీరములనుండి లేచిపోవుటకు సిద్ధముగానువ్నట్టిన్ని అట్లనే శరీరములనుండి ప్రయాణప్రయత్నములు చేయుచున్నట్టిన్ని॥౮_౨॥మిక్కిలి ప్రియములుగానుండి దేహమును వదలిపోవుటకు సిద్ధముగానున్న ప్రాణముల బాధను ఓర్చుచున్నట్టిన్ని (10 అధ్యాయము 3 శ్లోకము చూడుడు) ప్రియమైన తనదేహమును వదులుటయం దిచ్ఛగలిగినట్టిన్ని తంత్రి మనగా శరీరము అందలి యంత్రములు అనగా సిరాస్నాయ్వాదులు అవి వైకల్యమును బొందుచుండగా అంత్యేతమస్సును అనగా మరణమునుపొందనుద్యుక్తులైనట్టి॥౪౩॥శరీరులయొక్క నాశముకొరకు సంభవించెడి ప్రాణసముపతాపాది రూపములనున్నూ ఇంకా ఇతరములగు అవస్థలనున్నూ ఉద్దేశము శాస్త్రము వీటి ననుసరించి చెప్పుచున్నాను ఇచట "కాంతం వాసం" అని చెప్పుటచే సమస్తప్రాణులకూ సర్వావస్థలయందున్నూ శరీరము ప్రియమైనదిగా నున్నదని తెలియబడుచున్నది, శరీరరూపమగు నివాసస్థానముగాని జీవితముగాని తనకు ప్రియమైనదైదె కర్మచే బలవంతముగా తననుండి విడిపించ బడినదైననూ ఇచట ఔపచారికముగాగాని "ఇవ" శబ్దలోపమున్న [illegible] "[illegible]" "[illegible]" అని

ఱ్ఖా మొదలగు శబ్దములు స్వతంత్రము గా అనగా కర్మయందు కర్తృత్వముంచక జీవునియందే కర్తృత్వమును తెలుపునవిగా ప్రయోగింపబడినవి (అనగా జీవునిచే చేయబడిన దైవమనెడి కర్మచే శరీరము నశించుచున్నదిగాని జీవుడు శరీరము తనకు ప్రియమైనదగుటచే తాను స్వయముగా దానిని నశింప చేసు కొనడని భావము) ౭౭ ప్రతిజ్ఞానుసారము లక్షణములను జెప్పు చున్నాడు:— ప్రాణములుఅత్యంతము ఉపతాపమును బొందుట బలాకౌశల్యము నశించుటఅవయవముల బలము పోవుట శరీర వ్యాపారములు శాంతి బొందుట ॥౭౫॥

జ్ఞానేంద్రియములు నశించుట బుద్ధికుంఠితమగుట అనగా తప్పుత్రోవలను గ్రహించుట మనస్సు ఔత్కంఠ్యము ను బొందుట చిత్తమునందు భయము ప్రవేశించుట।౭౬। స్మృతి అనగా వ్యతీతవిషయంగు బుద్ధి మేధయనగా ధారణా శక్తిగల బుద్ధి, లజ్జ, కాంతి, ఇవి నశించుట కుపాది పాపజనిత రోగములు, అధర్మవ్యాపారములు. శరీరము నావహించి బాధించుట ఓజస్సు, తేజస్సు, ఇవి నశించుట ।౭౭। మంచి స్వభావము, భక్తి ఇవి మళ్లిపోవుట తనశరీర ప్రతిబింబము లు వికారమునబొందుట తన సంబంధమైన పాంచభౌతికచ్ఛాయ లుగూడా ప్రత్యేకముగా వికారమునుబొందుట .౭౮. రేతస్సు స్వస్థానమునుండి జారిపోవుట వాతము ప్రకోపించుట శరీర మాంసములు, రక్తము, ఇవి నశించుట .౭౯. శరీరమందలి త్రయోదశాగ్ను లంతర్ధానము నొందుట సర్వసంధులు విడి పోయినట్లుండుట శరీరమందు వికారగంధములు బుట్టుట శరీర

వర్ణము, కంఠధ్వని, ఇవి భేదమును బొందుట .౨౦. శరీరము వివర్ణభావము నొందుట శరీరమందలి రంధ్రములు అనగా నవ రంధ్రములు యెండిపోవుట శిరస్సునుండి స్వభావసిద్ధముగ ఆవిరి వెడలక విశేషముగా ధూమము పైకి వెడలుట "యస్యగో మయ చూర్ణాభం" ఇత్యాది గ్రంథముచే చెప్పబడిన దారుణ మనెడి (అనగా చుండుఅనెడి) పేరుగల చూర్ణకవ్యాధి శిర స్సున బుట్టుట .౨౧. శరీరమందెల్లప్పుడున్నూ కదలుచుండెడి భాగములయ్యూ స్తంభించి యేవిధముగనూ కదలకయుం డుట .౨౨. శరీరముయొక్క వేరువేరు భాగములయందుండెడి శీత ఉష్ణ; స్నిగ్ధ, దారుణ, గుణములు వ్యత్యాసముగానుండుట అనగా శీతముగానుండెడి శరీరభాగము ఉష్ణముగాను ఉష్ణభాగ ము శీతముగానుండుట, ఇత్యాది వ్యత్యాసము గలుగుట ఇతర శరీరభాగములయందుకూడ ఇదేరీతిని స్నేహాది గుణములు వ్యత్యాసము నొందుట .౨౩. నఖములయందు పుష్పముపుట్టుట దంతములయందు పంకము (పాచి] పుట్టుట కంటిరెప్ప వెంట్రు కలు జటలుగట్టుట శిరస్సునందు సీమంతములు [పాపిటలు] పుట్టుట .౨౪. రోగికొరకు చేయబడెడిఔషధములు సిద్ధమగు నపుడుపుండవలసిన రుచినిపొందకయుండుట- ఒక వేళయుండవల సిన రుచినిపొందిననూ రోగహరణ సామర్థ్యము నొందకయుం డుట. ౨౫. పరస్పరవిరుద్ధ స్వభావములు గలిగినట్టి ప్రతిక్రియ లున్నూ అనగా చికిత్సలున్నూ నానావిధౌషధములున్నూ రోగి యొక్క బలమును ఓజస్సును శీఘ్రముగానశింపజేసి కూర్పకములు గుట అనగా ప్రాణములను తీయునవిగాయగుట ౨౬. చికిత్స ల

జేయబూనిన సమయములయందు శబ్దము స్పర్శము రసము రూపము గంధము చేష్ట ఆలోచన ఇవన్నియు అమంగళప్రదములుగనే పుట్టుచుండుట ౫౭ రోగికి భయంకరములగు స్వప్నములు గలుగుట- దౌర్జన్యము బుట్టుట రోగియొక్క పరిచారకులు రోగికివ్యతిరేకముగా ప్రవర్తించుట రోగికి ప్రేతకళసంభవించుట॥౫౮-౯॥ స్వభావముఅనగా స్వభావసిద్ధ లక్షణములు మిక్కుటముగా నశించిపోవుట, వికృతిఅనగా వికారములు మిక్కిలిగావృద్ధినొందుట, ఔత్పాతికమైనట్టి అనగా ఆకస్మికముగాబుట్టినట్టి భయంకరమైనసమస్తరిష్టములు రోగియందు కనబడుట ౫౯ ఉద్దేశము శాస్త్రము వీటిననుసరించి పైజెప్పినయాలక్షణములు చావు సిద్ధముగానున్న మనుజులకు సంభవించును. ౬౦

— తెలిసినరిష్టమును యెంతవరకు వెల్లడి చేయతగునో దానిని చెప్పుచున్నాడు. —

మూ॥ మరణాయేహ రూపాణి పశ్యతాపి భిషగ్విదా। అపృష్టేన
న వక్తవ్యంమరణం ప్రత్యుపస్థితం 61
పృష్టేనాపి న వక్తవ్యం తత్ర యత్రోపఘాతకం। ఆతురస్య
భవేద్దుఃఖ మథవాన్యస్య కస్యచిత్ 62
అబ్రువన్మరణంతస్య నైనమిచ్ఛేచ్చికిత్సితుం। యస్య
పశ్యేద్వినాశాయ లింగాని కుశలో భిషక్ 63

టీ॥ విద్వాంసుడగు వైద్యుడు మరణబోధకములగు లక్షణములనుజూచి యితరులు తన్నడుగకుండా సమీపించిన మరణ

మునుజెప్పకూడదు ॥౬౧॥ అడిగినను యెచట నీమాటను జెప్పి
నచో రోగికి హానికలుగుట గాని యితరులకు దుఃఖముగలుగుట
గానిసంభవించునో అచటజెప్పకూడదు ॥౬౨॥ నేర్పరుడగు వై
ద్యుడు యెవనియొక్క మరణలక్షణములను జూచునో అట్టిరోగి
కిమరణముగలుగునని చెప్పకుండుటయేగాక చికిత్సనుగూడచే
యనొల్లగూడదు ॥౬౩॥

—• మరణమునూవలెనే ఆరోగ్యమునగూడజెప్పరా
దాయను శంకకు సమాధాన మిచ్చుచున్నాడు, •—

మూ॥ లింగేభ్యో మరణాఖ్యేభ్యో విపరీతానిపశ్యతా। లింగా
న్యారోగ్యమాగంతు వక్తవ్యంభిషజాధ్రువం 64
దూతైరార్తాప్తికై ర్భావైఃపథ్యాతురకులాశ్రయైః। ఆ
తురాచార శీలేష్టద్రవ్య సంపత్తిలక్షణైః 65

టీ॥ మరణబోధక లింగములకంటె విరుద్ధములగుఅనగా
శుభసూచకములగు లింగములనజూచినవైద్యుడు, దూతలచేత
నున్నూ, మార్గమందలి ఆకస్మికశుభసూచకభావములచేతను
న్నూరోగికులము నాశ్రయించిన భావములచేతనన్నూ,రోగియొ
క్క ఆచారము - శీలము- ఇష్టద్రవ్యసంపత్తి- అనెడిలక్షణ
ములచేతనన్నూ, అనగా వీటినన్నిటినీ బాగుగ ఆలో
చించిరోగికి కలుగబోయెడి ఆరోగ్యమును నిశ్చయముగాజెప్పవ
లెను ॥౬౪-౬౫॥

—• శుభదూతలక్షణమును జెప్పుచున్నాడు, •—

మూ॥ స్వాచారంహృష్టమవ్యంగం యశస్వం శుక్లవాససం।
అముండ మజటం దూతం జాతివేషక్రియాసమం 66
అనుష్ట్రఖరయానస్థ మసంధ్యాస్వగ్రహేషుచ। అదారు
ణేషునక్షత్రేష్వనుగ్రేషుధ్రువేషుచ 67
వినా చతుర్థీంనవమీంవినారిక్తాంచతుర్దశీం। మధ్యాహ్నం
చార్ధరాత్రంచ భూకంపంరాహుదర్శనం 68
వినాదేశమశస్తంచ శస్త్రాత్సాలికక్షణం। దూతంప్రశస్త
మవ్యగ్రం నిర్దిశేదాగతంభిషక్ 69

టీ॥ సదాచారముగలిగినట్టిన్నీ సంతుష్టాంతఃకరణుడైనట్టిన్నీ వికలాంగుడుగానట్టిన్నీ యశశ్శాలియైనట్టిన్నీ తెల్లని వస్త్రమును ధరించినట్టిన్నీ ముండితుడుగానట్టి అనగా శిఖాయుక్తుడైనట్టిన్నీ జటలులేనట్టిన్నీ రోగికిసమానమగు జాతి- వేషము- వ్యాపారము- ఇవిగలిగినట్టిన్నీ ॥౬౬॥ ఒంటె- గాడిద- యివివాహనములుగాలేనట్టిన్నీ; సంధ్యాకాలములుకానట్టి కాలములయందు, క్రూరగ్రహములులేనట్టి లగ్నములయందు, అదారుణనక్షత్రములయందు అనగామూల- ఆర్ద్ర- జ్యేష్ఠ- ఆశ్లేష- వీటికంటె భిన్నములగు నక్షత్రములయందు అనుగ్రనక్షత్రములయందు అనగాపూర్వఫల్గుని- పూర్వాషాఢ పూర్వాభాద్రపద- భరణి- మఖ- వీటికంటె భిన్నములగు నక్షత్రములయందు, ధృవనక్షత్రములయందు అనగాఉత్తరఫల్గుని- ఉత్తరాషాఢ- ఉత్తరాభాద్ర రోహిణి- యీనక్షత్రములయందు ॥౬౭॥ చవితి- నవమి- చతుర్దశి- అనెడిరిక్తతిథులకంటె భిన్నములగు తిథులయందు, మధ్యాహ్నము- అర్ధరాత్రి- భూ

కం: సమయము- గ్రహణసమయము- యీకాలములకంటె భిన్న కాలములయందు వచ్చినట్టిన్ని ॥౬౮॥ మంగళప్రదనుగ దేశమునకువచ్చినట్టిన్ని, మంగళప్రదములగు ఆకస్మికలక్షణముల గలిగినట్టిన్ని అనగా శుభశకునములు గలిగినట్టిన్ని, స్వచ్ఛమగు మనస్సుగలిగినట్టిన్ని, యిట్టిలక్షణములుగలిగితనసమీపమునకువచ్చినట్టి దూతను ప్రశస్తమైన దూతగా యెరుంగవలెను ॥౬౯॥ (దూతాగమన విషయకనక్షత్ర) శుభాశుభకథన ప్రసంగమచే సూచింపబడినట్టిన్ని ఇతరస్థలములయందు జెప్పబడిన నక్షత్రనిమిత్తమువల్ల బుట్టినట్టి రిష్టారిష్టమిచట పరామృశింపబడుచున్నది యీవిషయమును వాగ్భటాచార్యుడు వృద్ధవాగ్భటమందు నిదానస్థానమున జెప్పియేయున్నాడు, అయిననూ యీవిషయము నియతముగా శుభాశుభసూచకమగుటచే యీరిష్టప్రకరణమందు చెప్పతగినదిగాన అవృద్ధవాగ్భటమునండి క్రోడీకరించు

1

చున్నారము:— ఆధానజన్మనిధన ప్రత్యరాఖ్యవిపత్కరే। నక్షత్రేవ్యాధిరుత్పన్నః క్లేశాయమరణాయవా ॥౧॥ జ్వరస్తు జాషడ్రాత్రాదశ్వినీషునివర్తతే। భరణీషుచ పంచాహాత్సప్తాహాత్కృత్తికాసుచ ॥౨॥ త్రిసప్తరాత్రాదథవా రోహిణ్యామరాత్రతః। ఏకాదశాద్వాదివసాత్ మృగే షణ్ణవరాత్రయోః ॥౩॥ చాహాన్మృత్యురార్ద్రాయాం త్రిపక్షే సంశయోథవా। పునర్వసౌప్రవృత్తస్తుజ్వరోऽపైత్రిత్రయోదశాత్ ॥౪॥ దివసాత్సవింశాహాత్ ద్వ్యహాత్సప్తాహతోథవా। పుష్యాశ్లేషాసుమరణం చిరేణాపిమఘాసుతు ॥౫॥ అవశ్యంస్వాస్థ్యమాప్నోతిద్వాద

హన్యాచ్చేన్మృతః। [2] ఫాల్గున్యోః పూర్వయో [3] ర్మృత్యురన్యయోస్తు ది
నేఽష్టమే ॥౬॥ నవమే ద్వ్యేకవింశే వా జ్వరస్స్యాన్మృత్యవే చ్ఛతి।
హస్తే హ్నిసప్తమే శాంతిశ్చిత్రాయామష్టమే భవా ॥౭॥ పు
నశ్చిత్రాగమే స్యాత్తా దశాహాదథ వా త్రిభిః। పక్షైర్మృత్యుం విశా
ఖాసు ద్వావింశే హాని నిర్దిశేత్ ॥౮॥ నవమే హ్ని న చేచ్ఛాం
తి [4] ర్మైత్రే మృత్యుస్తతః పరం। జ్యేష్ఠాయాం పంచమే మృత్యుర్మూ
లేవా ద్వాదశాత్సుఖం ॥౯॥ స్యాత్పంచదశాహాన్మూలే చేన త్రి
స్సప్తాహే భవాగతే। పూర్వాషాఢాసు నవమే తత్తో న్యాసు తు
మాసతః ॥౧౦॥ అష్టాభిరథ వా మాసైర్నవభిర్వా భవేచ్ఛివం।
జ్వరస్తు శ్రవణాయాతి శాంతిమేకాదశాహతః ॥౧౧॥ ఆజ్యేష్ఠాహద్ధ
నిష్ఠాసు ద్వాదశా [5] ద్వారుణేషు తు। షడహాద్ద్వాదశాహా వామృ
త్యు [6] ర్భద్రపదాసు తు ॥౧౨॥ [7] ఉత్తరాసు ద్విసప్తాహాత్త్రిశమోరే
వతీషు చ। చతూరాత్రే త్రిరాత్రే వాక్షమమిత్యాహ హారితః [8]
॥౧౩॥

1 ఆధాన, జన్మ, నిధన, ప్రత్యరాఖ్య, విపత్కరనక్షత్ర
ములసగా క్రమముగా జన్మనక్షత్రమునకు పదియవది, జన్మన
క్షత్రము, జన్మనక్షత్రమునకు యేడవది, అయిదవది, మూడవదియ
గునక్షత్రములు॥ 2 పూర్వఫల్గుని॥ 3 ఉత్తరఫల్గుని॥ 4 అనూరాధ॥ 5 శత
షము॥ 6 పూర్వాభాద్రపద॥ 7 ఉత్తరాభాద్రపద॥ 8 "ఆధానజ
న్మనిధనే [illegible] "జన్మగ్రహజ్ఞాత
ఇత్యాదిగ్రంథము సామాన్యశాస్త్రము. సామాన్యశాస్త్రము

విశేషశాస్త్రముచే బాధింపబడునుగాన యీసామాన్యశాస్త్రము ననుసరించిశుభకరములగు నక్షత్రములు విశేషశాస్త్రప్రకారము అశుభకరములయ్యేనేని అశుభము నేయిచ్చునని గ్రహించవలెను. మిగిలినది సుగమమగుటచే అర్థమువ్రాయలేదు

—* మార్గాదులయందలి శుభశకునములను జెప్పుచున్నాడు*—

మూ॥ దధ్యక్షతద్విజాతీనాం వృషభాణాం నృపస్యచ। రత్నా
నాంపూర్ణకుంభానాంసితస్యతు రగస్యచ 70
సురధ్వజపతాకానాం ఫలానాంయావకస్యచ। కన్యాపుం
వర్ధమానానాం బద్ధస్యైక పశోస్తథా 71
వృధివ్యాఉద్ధృతా యాశ్చ వహ్నేః ప్రోజ్వలితస్యచ
మోదకానాం సుమనసాంశుక్లానాం చందన స్యచ 72
మనోజ్ఞస్యాన్న పానస్యస్య పూర్ణస్య శకటస్యచ నృభిర్థే
న్వాస్సవత్సాయా బడబాయాస్త్రీ యాస్తథా 73
జీవంజీవకసిద్ధార్థ సారసప్రియవాదినాం హంసానాం
శతపత్రాణాం చాషాణాం శిఖనాంతథా 74
మత్స్యాజద్విజశంఖానాం ప్రియంగూనాం ఘృతస్య
చ। రోచిష్మ్యర్శసిద్ధానాం రోచనాయాశ్చదర్శనం 75
గంధస్సురభివర్ణశ్చ సుశుక్లోమధురోరసః మృగపక్షిమ
నుష్యాణాం ప్రశస్తాశ్చ గిరశ్శుభాః 76
ఛత్రధ్వజ పతాకానాము త్క్షేపణమభిష్టుతిః భేరీమృ
దంగశంఖానాం శబ్దాఃపుణ్యాహనిస్వనాః 77
వేదాధ్యయన శబ్దాశ్చసుఖోవాయుః ప్రదక్షిణః పథి వే

శ్మ ప్రవేశేతు విద్యాదారోగ్యలక్షణం 78

టీ. ఇరుగు- అక్షతలు- బ్రాహ్మణక్షత్రవైశ్యులు- అబో తులు మహారాజు రత్నములు పూర్ణకుంభములు తెల్లగుఱ్ఱము ఇంద్రధ్వజము పతాకములు అనగాజండాలు ఫలములు ఎత్తుక తొడలపై కూర్చుండ బెట్టుకొనిన ఆడుపిల్లలు మగపిల్లలుగల వారు (శ్లో ॥ వర్ధమానములు అనగామూకళ్ళు అని చెప్పుచు న్నారు అప్పుడు కన్యకలు మగపిల్లలు అలంకరింపబడిన మూకు ళ్ళుఅనిఅర్థము ) కట్టబడిన శ్వేతమైనపశువు ఎగత్రవ్వియెత్తబడిన భూమి మండుచున్ననిప్పు మోదకములు అనగాలడ్డుకములు తెల్లనిపుష్పములు మంచిగంధము ౭౨ మనోహరమైన అన్నము పానీయము మనుష్యులచేనిండిన శకటముఅనగా బండి వత్సతో గూడినఆవులఆడుగుర్రము స్త్రీ ౭౩ జీవంజీవకమనెడిపక్షి (చకోర పక్షి) తెల్లావాలు సారసపక్షి చాతకపక్షి హంసలు పద్మములు పాలపక్షులు నెమళ్ళు ఎర మత్స్యములు మేకలు చిలుకమొదల గు శుభకరములగు పక్షులు శంఖములు గోగ్రీలు నెయ్యి తేజోని ష్టమగు బంగారముమొదలగు ద్రవ్యములు అద్దము సిద్ధపురు షులు గోరోచనము యీచెప్పినదధ్యాది పదార్థములు కనబడు ట ౭౪ పరిమళగంధము శోభాయుక్తమగు తెలుపువర్ణము మధు రరసము మృగములు పక్షులు మనుష్యులు వీరియొక్క శ్రోత్రసు ఖావహములైనట్టిన్ని మంగళప్రదములైనట్టి వాక్కులు ఇకిసం భవించుట ౭౬ గొడుగు ధ్వజము పతాకములు అనగా చిన్నజం డాలు వీటినియెత్తుట స్తుతివచనములు వినబడుట భేరి మద్దిల శంఖము వీటిధ్వనులు వినవచ్చుట పుణ్యాహవాచనమంత్రములు

వినబడుట ౭౭ వేదపాఠము చేయుచున్నట్టి ధ్వనులువిన వచ్చుట- కుడివైపునుండితిరిగెడి సుఖకరమగు వాయువువీచుట- యీ మొదలగుశుభశకునములు, మార్గమందున్నూ, రోగియొక్క యింటవైద్యుడుప్రవేశించు సమయమందున్నూ సంభవించినచో రోగికి ఆరోగ్యముకలుగును ౭౮

— రోగి, రోగియొక్క పరిచారజనము కుండవలసిన లక్షణములను జెప్పుచున్నాడు. —

మూ॥ మంగళాచార సంపన్నస్సాతురో వైద్యకోజనః। శ్రద్ధ
ధానో నకూలశ్చప్రభూత ద్రవ్యసంగ్రహః ౭౯
ధనైశ్వర్యసుఖావాప్తిరిష్ట లంభస్సుఖేనచ। ద్రవ్యా
ణాంతత్ప్రయోగ్యానాంయోజనాసిద్ధిరేవచ ౮౦

టీ॥ రోగియు, వానిపరిచారజనమున్నూ మంగళకరమగు ఆచారము కలవారగానుండుట- వైద్యునియందుశ్రద్ధ, అనుకూలత, గలవారగానుండుట రోగిసమృద్ధమగు ధనముగలవాడుగానుండుట- ౭౯ ధనము, ఐశ్వర్యము, సుఖము, ఇవిగలుగుట- కోరినపదార్థము సుఖముగా దొరకుట- రోగికిఉపయుక్తములగుద్రవ్యములు చక్కగా ఉపయోగింపబడి కార్యసిద్ధినిచ్చుట- యీలక్షణములు రోగియొక్క ఆరోగ్యమును సూచించును ౮౦

— సుస్వప్నములను జెప్పుచున్నాడు. —

మూ॥ గృహప్రాసాదశైలానాం నాగానామ్వృషభస్యచ। హయా

నాంపురుషాణాంచ స్వప్నే సమధిరోహణం 81
సోమార్కాగ్నిద్విజాతీనాంగవాం నృపాణాంపయస్వినాం
అన్నవానాం పరితరణంవృద్ధిస్సంబాధనిస్సృతిః 82
స్వప్నేదేవైస్సపితృభిః ప్రసన్నైశ్చాభిభాషణం। దర్శనం
శుక్లవస్త్రాణాం హ్రదస్యవిమలస్యచ 83
మాంసమత్స్యవిషామేధ్యఛత్రాదర్శపరిగ్రహః। స్వప్నే
సుమనసాంచైవశుక్లానాందర్శనంశుభం 84
అశ్వగోరథయానంచయానం పూర్వోత్తరేణచ। రోద
నంపతితోత్థానంద్విషతాంచావమర్దనం 85

టీ॥ఇళ్లు- మేడలు- పర్వతములు- యేనుగులు- ఆబో
తులు- గుర్రములు- మనుష్యులు- వీరినెక్కినట్లుకలగనుటరా౧
చంద్రుడు- సూర్యుడు- అగ్ని బ్రాహ్మణులు- పాలిచ్చెడిఆవు
లు- పవిత్రులగుజనులు- వీరలనుజూచుట- సముద్రములనుదా
టుట- తానుపెంపొందుట- సంకటములనుదాటుట ౮౨ స్వ
ప్నమందు ప్రసన్నులగుదేవతలతోను పితృదేవతలతోను మా
ట్లాడుట- తెల్లవస్త్రములను, నిర్మలమగు మడుగునుచూచుట
॥౮3॥ స్వప్నమందు, మాంసము, చేపలు, విషము, అమేధ్య
ము, గొడుగు, అద్దము, వీటినిపరిగ్రహించుట- తెల్లనిపుష్పము
లనుచూచుట- ఇవిమంగళప్రదములు ॥౮౪॥ స్వప్నమందు;
గుర్రములు, గొవులు, రథములు, వీటినెక్కిప్రయాణముజేయు
ట- తూర్పుగాను, ఉత్తరముగానుబోవుట- యేడ్చుట- పడిలే
చుట-శత్రువులనుసంహరించుట-ఇవన్నియుశుభకరములు। ౮౫.

—ఆరోగ్యసూచకలక్షణమునున్నూ ఆరోగ్యఫలమునున్నూ జెప్పుచున్నాడు.—

మూ॥ సత్వలక్షణసంయోగో భక్తిర్వైద్యద్విజాతిషు। సాధ్యత్వం
నచనిర్వేద స్తదారోగ్యస్యలక్షణం ౮౬
ఆరోగ్యాద్బలమాయుశ్చ సుఖంచలభతేమహత్। ఇష్టాం
శ్చాప్యపరాన్ భావాన్ పురుషశ్శుభలక్షణాన్ 87

టీ॥ రోగికి సత్వగుణముతో లక్షణములు గూడియుండుట అనగా శుభలక్షణములు గలుగుట- వైద్యులు, బ్రాహ్మణులు వీరియందు భక్తిగలుగుట- రోగము సాధ్యదశనొందుట- నిర్వేదము లేకయుండుట అనగా రోగి, ఆత్మావమానమును జేసుకొనకుండుట- ఇవి ఆరోగ్యమునకు లక్షణములు॥౮౬॥ ఆరోగ్యమువల్ల; బలము, ఆయుష్యము, గొప్పసుఖము, తనకిష్టములగు యితరభావములు, శుభలక్షణములు, వీటిని పురుషుడు పొందును॥౮౭॥

—అధ్యాయసంగ్రహమును జెప్పుచూ అధ్యాయోపసంహారమును జేయుచున్నాడు.—

మూ॥ ఉక్తం గోమయచూర్ణీయే మరణారోగ్యలక్షణం। దూత
స్స్వప్నాంతరోత్పాతయుక్తిసిద్ధివ్యపాశ్రయం ౮౮
ఇతీదముక్తం పరిక్రృతం యనాతిధా తదన్వవేక్ష్యం సతతం భి
షగ్విదా। తథాహిసిద్ధించ యశశ్చ శాశ్వతం స[illegible]
లభతేధనానిచ

216



ఇత్యగ్నివేశకృతేతంత్రేచరకప్రతి సంస్కృతేఇంద్రియ
స్థానేగోమయచూర్ణీయేంద్రియంనామద్వాదశో
ధ్యాయః ఇంద్రియస్థానసంపూర్ణం

టీ॥ యీగోమయచూర్ణీయాధ్యాయములో; దూతలు- స్వప్నములు- అంతరోత్పాతములు- యుక్తి- సిద్ధి- వీటినాశ్రయించి, మరణారోగ్యములు వాటిలక్షణములు జెప్పబడినవి. యుక్త్యాశ్రయమరణలక్షణమునకు ఉ॥ "యముద్దిశ్యాతురం వైద్యస్సంపాదయితు మౌషధం" ఇత్యాదిగ్రంథము, సిద్ధ్యాశ్రయ మరణలక్షణమునకు ఉ "విజ్ఞాతం" ఇత్యాదిగ్రంథము, యుక్తిసిద్ధులనాశ్రయించిన ఆరోగ్యలక్షణమునకు ఉ "ఇష్టాలంభస్సుఖే నచ" ఇత్యాదిగ్రంథము. ౮౮. యీఇంద్రియస్థానము ప్రకృతోపయుక్తముగాజెప్పబడినది దానినియెల్లప్పుడున్నూ బుద్ధిమంతుడగువైద్యుడుగమనించవలెను, ఇట్లుచేసినచో వైద్యుడు సిద్ధకర్ముడై అనగా ఫలించిన చికిత్సగలవాడై ఇష్టసిద్ధినిన్నీ శాశ్వతమగుయశస్సునున్నూ ధనములనున్నూ బొందుచున్నాడు.

ఇట్లు "వైద్యవల్లభ" రాణీ వెంకటాచలపతి ప్రసాద
శాస్త్రికృతమగు సుషమయనెడిచరకీయేంద్రియ
స్థానద్వాదశాధ్యాయాంధ్రటీకముగిసెను.

సంపూర్ణం